Published by Telangana
TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

సంపుటి : 01 సంచిక : 12 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, బుధవారం 08-01-2025 పేజీలు : 12 వెల : 2/-

## నేపాల్ -టిబెట్ సరిహద్దులలో

# పెను భూకంపం

- భారీగా ప్రాణ, ఆస్తి నష్టం
- ఇప్పటికే 51 మంది దుర్మరణం..
- 100 వందికి పైగా గాయాలు
- భారీగా ఆస్తి నష్టం.. కుప్పకూలిన ఇళ్లు
- రిక్టర్ స్కేలుపై 7.1 పాయింట్లుగా నమోదు
- ఢిల్లీ, బిహార్, అసోం, పశ్చిమ బెంగాల్ లలోనూ కంపించిన భూమి
- 2015 నాటి భూకంపంలో నేపాల్లో 9 వేల మందికి పైగా మృతి



టిబెట్లో పెను భూకంపం సంభవించింది. మంగళవారం ఉదయం 6:30 గంటల ప్రాంతంలో నేపాల్ - టిబెట్ సరిహద్దుల్లో భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 7.1 పాయింట్లుగా నమోదైంది. పలు భవనాలు, భారీ వృక్షాలు నేలమట్టం అయ్యాయి. భూకంపం కారణంగా ఇప్పటి వరకు 51మంది మరణించారని టిబెట్ అధికారవర్గాలు తెలిపాయి. వంద మందికి పైగా గాయపడినట్లు చైనా అధికారిక మీడియా సంస్థ జిన్హువా వార్త కథనాలు ప్రసారం చేసింది. ఉదయం వెంటవెంటనే మూడుసార్లు భూమి కంపించిందని, మొదటి భూకంపం తీవ్రత 7.1 పాయింట్లు కాగా ఉదయం 7:02 గంటలకు 4.7 తీవ్రతతో మరోసారి భూమి కంపించిందని, తర్వాత 5 నిమిషాలకు 4.9 తీవ్రతతో మరో భూకంపం సంభవించిందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ ట్వీట్ చేసింది.

భూకంప ప్రభావిత ప్రాంతాలలో చైనా సహాయ కార్యక్రమాలు చేపట్టింది.. క్షతగాత్రులను హస్పిటల్స్ కు తరలిస్తున్నది. ఇండ్ల శిధిలాలలో చిక్కుకున్న వారిని బయటకు తీసే కార్యక్రమాలను ముమ్మరం చేసింది.. ఇది ఇలా ఉంటే మృతుల సంఖ్య మరింత పేరిగే అవకాశం ఉందని అధికారులు భయపడుతున్నారు. భూ ప్రకంపనలు అటు నేపాల్లో, ఇటు ఇండియాలోని పలు రాష్ట్రాల్లోనూ నమోదయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఎన్సీఆర్ పరిధిలో, బిహార్, అసోం, పశ్చిమ బెంగాల్ లోనూ భూమి కంపించింది. కాగా, భౌగోళిక పరిస్థితులు, భూగర్భంలోని టెక్టానిక్ ప్లేట్స్ కదలికల కారణంగా హిమాలయాల పక్కనే ఉన్న నేపాల్ లో తరచూ భూకంపాలు సంభవిస్తుంటాయి. 2015లో సంభవించిన పెను భూకంపంలో దాదాపు 9 వేల మంది చనిపోగా, 25 వేల మందికి పైగా గాయపడ్డారు. దాదాపు 5 లక్షలకు పైగా ఇళ్లు నేలమట్టమయ్యాయి. టిబెట్-నేపాల్ సరిహద్దులో భారీ భూకంపం సంభవించింది. భూ ప్రకంపనలతో దాదాపు 53 మంది చనిపోయినట్లు

మిగతా 2లో





## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు

# మోగిన నగరా..

- షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం
- మొత్తం 70స్థానాలకు ఏకకాలంలో పోలింగ్
- 10న ఎన్నికల నోటిఫికేషన్.. ఫిబ్రవరి 5న పోలింగ్
- ఫిబ్రవరి 8న ఎన్నికల ఫలితాలు
- ఓటు హక్కు వినియోగించుకోనున్న ఒక కోటి 55లక్షల ఓటర్లు

**ఢిల్లీ :** దేశ రాజధాని డిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. ఫిబ్రవరి 5న ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి. జనవరి 10న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. జనవరి 17న నామినేషన్లకు చివరి తేదీ. 13000 పోలింగ్ స్టేషన్లు ఉన్నట్లు పేర్కొంది. ఢిల్లీ అసెంబ్లీలో మొత్తం 70స్థానాలు ఉండగా, అందులో 58జనరల్ స్థానాలు ఉన్నాయి. మరో 12 ఎస్సీ స్థానాలు ఉన్నట్లు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. మొత్తం 1.55 కోట్ల ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 83.49 లక్షలు, మహిళలు 71. 74 లక్షలు ఉండగా.. యువ ఓటర్లు 25.89వేల మంది ఉండగా.. తొలిసారి ఓటు హక్కు వినియోగించుకునే

మిగతా 2లో



## ఎదురు దెబ్బల నుంచి

# బలంగా తిరిగొస్తా

- హైకోర్టు తీర్పుపై స్పందించిన కెటిఆర్
- న్యాయ స్థానం ఇచ్చిన తీర్పును గౌరవిస్తా
- సత్యమే ఎప్పటికీ గెలుస్తుంది
- సత్యం కాలంతో పాటు ప్రకాశిస్తుంది
- నిరతరం సత్యం నా పోరాటం కొనసాగుతుంది..

**హైదరాబాద్ :** ఎదురుదెబ్బల నుంచి మరింత బలంగా తిరిగివస్తానని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చెప్పారు.. ఆలస్యంగానైనా సత్యమే ఎప్పుడు గెలుస్తుందని అన్నారు.. హైకోర్టు ఆయన పిటిషన్ కొట్టివేసిన అనంతరం ఎక్స్ వేదికగా ట్విట్ చేశారు. న్యాయస్థానం తీర్పును గౌరవిస్తానని తెలిపారు..

**ఆయన ట్విట్లో..**నా మాటలను గుర్తించండి, మా పునరాగమనం ఈ ఎదురుదెబ్బ కంటే బలంగా ఉంటుంది . మీ అబద్ధాలు నన్ను విచ్ఛిన్నం చేయవు .. నీ మాటలు నన్ను తగ్గించవు.. మీ చర్యలు నా దృష్టిని మరుగుపరచవు . ఈ కోపోద్రిక్తత నన్ను నిశ్శబ్దం చేయదు!

నేటి అడ్డంకులు రేపటి విజయానికి దారి తీస్తాయి. సత్యం కాలంతో పాటు ప్రకాశిస్తుంది! నేను మన న్యాయవ్యవస్థను గౌరవిస్తాను . న్యాయం గెలుస్తుందని నా అచంచలమైన నమ్మకం .సత్యం కోసం నా పోరాటం కొనసాగుతుంది, త్వరలో ప్రపంచం కూడా దానికి సాక్ష్యమివ్వనుంది అంటూ ముగించారు కెటిఆర్..

# నేడు ప్రధాని మోదీ విశాఖకు రాక

- కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మోదీ తొలి పర్యటన
- భారీగా ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- విశాఖ ఆంధ్ర వర్సిటీ గ్రౌండ్ లో బహిరంగ సభ
- హాజరుకానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్





**విశాఖపట్నం :** ఎపిలో బిజెపి, తెలుగు దేశం, జనసేన కూటమి ప్రభుత్వం ఏర్పాడిన తర్వాత తొలిసారి ప్రధాని మోడీ ఎపిలో పర్యటించనున్నారు.. విశాఖ వేదికగా రేపు జరిగే కార్యక్రమాలలో ఆయన ప్రధాని హెూదాలో పాల్గొనన ున్నారు. ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రి నారా లోకేష్ గత రెండు రోజుల నుంచి విశాఖలోనే మకాం వేశారు.. ఇక విశాఖలో ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్ లో రేపు జరగబోయే ప్రధాని మోడీ సభా ప్రాంగణాన్నిఎస్పీజీ ఇప్పటికే ఆధీనంలోకి తీసుకుంది.. ఇక ఇంజనీరింగ్ గ్రౌండ్ కు 2 కిలోమీటర్ల పరిధిలో స్థానిక ప్రజలకు ఆధార్ వెరిఫికేషన్ పూర్తి చేశారు.. బయట నుండి వచ్చే వ్యక్తులపై నిఘా ఉంచనున్నారు పోలీసులు.. ఇక, నేడు, రేపు

మిగతా 2లో



2లో

## కేటీఆర్ ఈ కేసును

# ఎదుర్కోవాల్సిందే!

- మంత్రి జూపల్లి

## దక్షిణాది నుంచి బీజేపీలో కీలక నేతగా కిషన్ రెడ్డి



దక్షిణాదిలో సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసేందుకు బీజేపీ అధిష్టానం ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళుతోంది. ఈ వ్యూహంలో తెలంగాణ బీజేపీ రాష్ట్రాధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి కీలకంగా మారారు. ప్రధాని మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకు ఆయనపై అత్యంత నమ్మకమే దీనికి కారణం. వారి నమ్మకాన్ని వమ్ము చేయని రీతిలో కిషన్ రెడ్డి తన బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఉత్తరాది ఊపుతో దక్షిణాన పాగా వేయాలని కేంద్రంలోని అధికార బీజేపీ పావులు కదుపుతోంది. దీనికి సంబంధించి చాలా ఏళ్లుగా పక్కా వ్యూహాలు రచిస్తోంది. దక్షిణాన పార్టీ బలోపేతంపై ఫోకస్లో భాగంగా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ కార్యచరణను

మిగతా 2లో

## కిమ్స్ ఆసుపత్రిలో శ్రీతేజ్‌ను పరామర్శించిన అల్లు అర్జున్

- 20 నిమిషాల పాటు ఆసుపత్రిలో ఉన్న బన్నీ
- కేసు కోర్టులో ఉన్నందున రేవతి భర్తను కలిసేందుకు అనుమతించని పోలీసులు



2

## కెటిఆరే కాదు.. ఇంకా చాలామంది నేతలపై కేసులు పెడతారు: హరీశ్ రావు



**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర విమర్శలు చేవారు. కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని ఆయన మండిపడ్డారు. ఫార్ములా ఈ కేసులో నమోదైన కేసును కొట్టివేయాలని కెటిఆర్ దాఖలు చేసిన పిటిషన్ ను మంగళవారం హైకోర్టు కొట్టివేసింది. దీంతో నందినగర్ లోని కెటిఆర్ నివాసానికి మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు వెళ్లి కలిశారు. ఈ కేసులో ఎలా ముందుకు వెళ్లాలని కెటిఆర్, హరీశ్ రావు లీగల్ టీమ్ చర్చించారు. అనంతరం హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. "కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి ప్రజల దృష్టిని మళ్లించాలని చూస్తోంది. ఇంకా చాలామంది నేతలపై రేవంత్‌రెడ్డి కేసులు

మిగతా 2లో

# దక్షిణాది నుంచి బీజేపీలో కీలక నేతగా కిషన్ రెడ్డి

అమలు చేసే విషయంలో ఆ పార్టీ అధిష్టానం ఇప్పుడు ఓ నేత వైపు చూస్తోంది. ఈ ప్రయత్నాల్లో భాగంగా ఇప్పటికే ఆ నేతకు ఇటు పార్టీ వ్యవహారాలు, అటు కేంద్ర ప్రభుత్వంలో కీలక బాధ్యతలు ఇచ్చారు. ఆయనెవరో కాదు కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి.తెలంగాణకు చెందిన కిషన్ రెడ్డికి అధిష్టానం వద్ద ప్రాధాన్యత రోజురోజుకు పెరిగిపోతుంది. మోడీ, అమిత్ షాలకు కిషన్ రెడ్డి పనితీరుపై అమితమైన నమ్మకముంది. దీంతో ఇటు పార్టీ.. అటు ప్రభుత్వ పరంగా ఆయనకు కీలక పదవులు, బాధ్యతలు అప్పగించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆయనకు మరోసారి బాధ్యతలు అప్పగించిన హైకమాండ్.. రెండోసారి కేంద్రమంత్రిగా అవకాశం కల్పించింది. అలాగే సార్వత్రిక ఎన్నికలకు తమిళనాడు ఎన్నికల ఇన్ చార్జ్ గా కిషన్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఇటీవల జరిగిన జమ్ము కాశ్మీర్ ఎన్నికల ఇన్ చార్జ్ గా కూడా కిషన్ రెడ్డి వ్యవహరించారు. పార్టీ తనపైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయని కిషన్ రెడ్డి.. తొలిసారి జమ్ముకాశ్మీర్‌లో బీజేపీకి అత్యధిక సీట్లు సాధించేలా రాజకీయ చతురతను ప్రదర్శించారు. తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి.. ఇక్కడ అధికార పగ్గాలు కైవసం చేసుకోవాలని బీజేపీ అధిష్ఠానం టార్గెట్ పెట్టుకుంది. అందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు రచిస్తోంది. కిషన్ రెడ్డికి కేంద్రంలో మంత్రిగా బిజీగా ఉన్నారు. అయినా దక్షిణాది రాష్ట్రాలు.. ముఖ్యంగా తెలంగాణ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయానికి కీలక వ్యక్తిగా కిషన్ రెడ్డే వ్యవహరిస్తున్నారు.
తాజాగా కిషన్ రెడ్డికి సంస్థాగతంగా మరో కీలక బాధ్యతను అప్పగించారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా సాగుతున్న సంస్థాగత ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర అధ్యక్షుల ఎంపికకు ఆయా రాష్ట్రాలకు ఇన్ చార్జులను అధిష్ఠానం ఎంపిక చేసింది. తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎంపికకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని ఇన్ చార్జిగా నియమించారు. దీంతో సౌత్ పై ఫోకస్‌లో భాగంగా తెలంగాణతో పాటు తమిళనాడులో పార్టీ బలోపేతంలో భాగంగా అన్ని తెలిసిన కిషన్ రెడ్డే సరైన వ్యక్తిగా మోడీ, అమిత్ షా భావిస్తున్నారు. కేంద్రమంత్రిగా ఉన్నా పార్టీ వ్యవహారాల్లోనూ కిషన్ రెడ్డికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారని కేడర్ చర్చించుకుంటోంది. మరోవైపు బీజేపీ జాతీయ అధ్యక్ష ఎంపికలో భాగంగా ఈ సారి దక్షిణ భారతం నుంచి ఎంపిక చేస్తారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అందులో కిషన్ రెడ్డి పేరును కూడా బీజేపీ జాతీయాధ్యక్షుడిగి అధిష్ఠానం పరిశీలించిందన్న టాక్ వినిపిస్తోంది. అయితే కిషన్ రెడ్డి సున్నితంగా ఈ ప్రతిపాదనను తిరస్కరించినట్లు ప్రచారం జరుగుతోంది. మొత్తంగా దక్షిణాదిన బీజేపీకి బలమైన నేతగా.. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నిలుస్తున్నారు. సౌత్ అనగానే బీజేపీ అగ్రనేతలంతా కిషన్ రెడ్డి వైపే చూస్తున్నారంటే ఎంత ప్రాధాన్యత ఉందో అర్థం చేసుకోవచ్చు.

# నేడు ప్రధాని మోదీ విశాఖకు రాక

సభా పరిసర ప్రాంతాల్ల్ నో ప్రయివేట్ డ్రోన్ ఫ్లై విధించారు.. ఈ నేపథ్యంలో సభా ప్రాంగణంలో అయిదు వేల మంది పోలీసులు చేరుకున్నారు%ా% 35 మంది ఐపీఎస్ అధికారులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షణ చేస్తున్నారు..
సిరిపురం దత్ ఐ ల్యాండ్ నుండి సభా ప్రాంగణం వరకు సుమారు 1.5 కిలో మీటర్ల రోడ్ షో జరగనుంది.. ఈ రోడ్ షో 45 నిముషాల పాటు కొనసాగనుంది. సభా ప్రాంగణం దగ్గరే కావడంతో ప్రజలకు అభివాదం చేస్తూ రోడ్ షో నెమ్మదిగా సాగనుంది.. రోడ్ షో లో మోడీతో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలిసి పాల్గొనున్నారు.. ఉత్తరాంధ జిల్లాల నుండి సుమారు 3 లక్షల మంది ప్రజలు హాజరు అవుతారని అంచనా వేస్తున్నారు..

**రోడ్ షోకు భారీ ఏర్పాట్లు...**

%విశాఖలో రేపు ప్రధాని నరేంద్ర మోడీ సభకు, రోడ్ షో కు చక చకా ఏర్పాట్లు జరుగుతున్నాయి.. అన్ని కార్యక్రమాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లు పాల్గొననున్నారు. దీంతో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు లో నిమగ్నమయ్యారు అధికారులు.. మరో వైపు కూటమి నాయకులు వరుస సమీక్షలు నిర్వహిస్తు బిజీ బిజీగా కనిపిస్తున్నారు. రేపు సుమారు మూడు లక్షల మందిని సమీకరించాలని లక్ష్యంగా ప్లానింగ్ చేస్తున్నారు.. ఉత్తరాంధ్ర జిల్లాలు శ్రీకాకుళం, విజయనగరం, ఉమ్మడి విశాఖ జిల్లాల నుంచి ప్రజల తరలింపుకు సుమారు 7000 వాహనాల కేటాయించారు..
సభకు హాజరయ్యే ప్రజల కోసం సుమారు 3 లక్షల ఆహార పొట్లాలు సిద్ధం చేయనున్నారు.. ప్రధాని టూర్ దృష్ట్యా రేపు ఉమ్మడి విశాఖలో పలు విద్యా సంస్థలకు సెలవు ప్రకటించే అవకాశం కనిపిస్తుంది.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నారు..
రూట్, రోప్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్స్, డామినేషన్ టీమ్స్, క్విక్ రియాక్షన్ టీమ్స్ ఏర్పాట్లు ట్రైల్ రన్స్ జరుగుతున్నాయి..

**గ్రౌండ్ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి అనిత...**

ఇక, ఏయూ గ్రౌండ్ లో ప్రధాని మోడీ సభ ఏర్పాట్లను మంత్రి నారా లోకేష్ తో కలసి పరిశీలించారు హోం మంత్రి వంగలపూడి అనిత. పోలీస్ ఉన్నతాధికారులకు పలు సూచనలు చేశారు.. ఈ సందర్బంగా అనిత మాట్లాడుతూ, ప్రధాని మోడీ రాక కోసం ఆంధ్రప్రదేశ్ ఎదురుచూస్తుందని అన్నారు..
ఈ సందర్భంగా ప్రధాని వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. తన నియోజకవర్గం పాయకరావుపేట బల్క్ డ్రగ్ పార్క్ శంకస్థాపన చేస్తారని అంటూ దీనికి అనుమతి ఇచ్చిన ప్రధాని మోడీ ప్రత్యేకమైన ధన్యవాలు తెలిపారు అనిత.అలాగే ప్రజలు ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. 2019 నుండి 2024 వరకు పాయకరావుపేటలో ఒక్క కంపెనీ కూడా రాలేదని . ఇప్పుడు బల్క్ డ్రగ్ పార్క్, స్టీల్ ప్లాంట్ రాబోతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. వాటివలంల పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు రానున్నాయని వివరించారు వంగలపూడి అనిత..

# నేపాల్ - టిబెట్ సరిహద్దులలో పెను భూకంపం

అధికారులు వెల్లడించారు. మరో 38 మంది గాయపడినట్లు తెలిపారు.మంగళవారం ఉదయం చైనాలోని టిబెట్ ప్రాంతంలో రిక్టర్ స్కేలుపై 7.1 తీవ్రతతో భూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. దీంతో పలు ప్రాంతాల్లో ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఈ క్రమంలో చాలా మంది శిథిలాల క్రింద చిక్కుకుపోయారు. ఈ ఘటనలో కొంతమంది ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది వెంటనే సంఘటనాస్థలాలకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టి.. శిథిలాల క్రింద చిక్కుకుపోయిన వారిని రక్షించి.. చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. మంగళవారం ఉదయం 6.35 గంటల సమయంలో టిబెట్ రాజధాని లాసా నుండి 380 కిలోమీటర్లు దూరంలో 10 కిలోమీటర్ల (6 మైళు ) లోతులో భూకంపం కేంద్రం ఏర్పడిందని యుఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. చైనాలో దీని తీవ్రత 6.8గా నమోదైందని పేర్కొంది.ఇక, బీహార్ రాజధాని పాట్నా సహా బీహార్‌లోని పలు జిల్లాల్లో మంగళవారం ఉదయం భూకంపం ప్రభావం పడింది. ఉదయం 6.38 గంటలకు భూమి కంపించడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. పాట్నాతో పాటు సహార్సా, సీతామర్హి, మధుబని, అర్రాతో సహా పలు జిల్లాల్లో భూప్రకంపనలు సంభవించాయి.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు మోగిన నగరా..

వారు 2.08 లక్షలు, వికలాంగులు 79, 436 మంది, వయోవృద్ధులు 830, ట్రాన్స్ జెండర్స్ 1261 మంది ఉన్నారని ఎలక్షన్ కమిషన్ తెలిపింది.

**ఈవీఎంల ట్యాంపరింగ్ ఆరోపణలపై ఈసీ స్పష్టత..** ఈ సందర్భంగా ఈవీఎం ట్యాంపరింగ్, ఓటర్ల జాబితాలో అవకతవకలు అంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై సీఈసీ స్పష్టతనిచ్చారు. "ఓటింగ్లో మనం కొత్త రికార్డులు సృష్టిస్తున్నాం. మహిళల భాగస్వామ్యం పెరుగుతోంది. త్వరలోనే దేశంలో ఓటర్ల సంఖ్య 100కోట్లను దాటనుంది. అయితే, ఎన్నికల ప్రక్రియపై కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారు. ఓటరు జాబితాను సిద్ధం చేసే ప్రతి దశలో రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నాం. ఇది పూర్తిగా పారదర్శకమైన ప్రక్రియ. ఓటరు జాబితాలో పేర్ల చేరిక, తొలగింపులకు సంబంధించి విధివిధానాలను పాటిస్తున్నాం. ఇందులో అవకతవకలకు ఆస్కారం లేదు" అని రాజీవ్ కుమార్ వెల్లడించారు.ఈవీఎంలను హ్యాక్ చేసే అవకాశం లేదని కోర్టులు ఇప్పటికే 42సార్లు తీర్పులు చెప్పాయని సీఈసీ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ట్యాంపరింగ్ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని అన్నారు. సాయంత్రం 5 గంటల తర్వాత పోలింగ్ శాతంలో భారీ మార్పులు ఉంటున్నాయంటూ చేస్తున్న ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. పోలింగ్ శాతాన్ని ఎవరూ మార్చలేరన్నారు.

# కిమ్స్ ఆసుపత్రిలో శ్రీతేజ్‌ను పరామర్శించిన అల్లు అర్జున్

సంధ్యా థియేటర్ తొక్కిసలాటలో గాయపడ్డ చిన్నారి శ్రీతేజ్ ని సినీ నటుడు అల్లు అర్జున్ పరామర్శించారు. సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రికి వెళ్లిన ఆయన... చికిత్స పొందుతున్న శ్రీతేజ్ ని పరామర్శించారు. కిమ్స్ ఆసుపత్రిలోని 14వ ఫ్లోర్ లోని ఐసీయూలో శ్రీతేజ్ కు చికిత్స అందిస్తున్నారు. శ్రీతేజ్ వద్దకు అల్లు అర్జున్ ని పోలీసులు తీసుకెళ్లారు. చికిత్స అందిస్తున్న వైద్యులతో శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి గురించి బన్నీ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అల్లు అర్జున్ దాదాపు 20 నిమిషాల పాటు ఉన్నారు. ఆ తర్వాత పోలీసులు అల్లు అర్జున్ ను ఆసుపత్రి నుంచి బయటకు తీసుకొచ్చారు. మరోవైపు శ్రీతేజ్ తండ్రి, మృతురాలు రేవతి భర్త భాస్కర్ ని కలిసేందుకు బన్నీని పోలీసులు అనుమతించలేదు. కేసు కోర్టులో ఉన్న కారణంగా రేవతి భర్తను, ఆయన కుటుంబ సభ్యులను కలిసేందుకు అనుమతించలేదు.సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్ ను హీరో అల్లుఅర్జున్ పరామర్శించారు. మంగళవారం పోలీసుల అనుమతితో హాస్పటల్ కు వెళ్లారు బన్నీ. ప్రద్యూసర్ దిల్ రాజుతో కలిసి ఆస్పత్రికి వెళ్లిన అల్లుఅర్జున్.. శ్రీతేజ్ తోపాటు అతని తండ్రి భాస్కర్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీతేజ్ ఆరోగ్య వివరాలను డాక్టర్ అడిగి తెలుసుకున్నారు. దాదాపు 20 నిమిషాలు ఆస్పత్రిలో ఉన్న అనంతరం అల్లుఅర్జున్ తిరిగి వెళ్లిపోయారు.

# కెటిఆరే కాదు.. ఇంకా చాలా మంది నేతలపై కేసులు పెడతారు: హరీశ్ రావు

పెడతారు. తదుపరి కార్యాచరణపై న్యాయవాదులతో చర్చించాం. కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోంది. రైతు భరోసాను రూ.15 వేల నుంచి రూ.12 వేలకు తగ్గించారు. రైతు భరోసా తగ్గింపుపై నుంచి ప్రజల దృష్టి మళ్లించాలని చూస్తున్నారు. రేవంత్‌రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలు, అక్రమ కేసులకు భయపడేది లేదు. ఈ కేసులో తప్పు జరిగిందని చెప్పి కోర్టు శిక్ష ఏమీ వేయలేదు. విచారణ జరుపుకోవచ్చని మాత్రమే హైకోర్టు చెప్పింది" అని హరీశ్‌రావు అన్నారు.

# కేటీఆర్ ఈ కేసును ఎదుర్కోవాల్సిందే!: మంత్రి జూపల్లి

**- ఫార్ములా ఈ-కార్ కేసును కేటీఆర్ ఎదుర్కోవాల్సిందేనన్న జూపల్లి**

**- బీఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అయిందని వ్యాఖ్య**

**- కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం కలిగిందన్న జూపల్లి**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఫార్ములా ఈ-కార్ రేసు వ్యవహారంలో తప్పు చేయనప్పుడు కోర్టుకు కేటీఆర్ ఎందుకు వెళ్లారని ఆయన ప్రశ్నించారు. కేసును కేటీఆర్ ఎదుర్కోవాల్సిందేనని అన్నారు.
కేటీఆర్ క్వాష్ పిటిషన్ ను తెలంగాణ హైకోర్టు కొట్టి వేసిందని... కేసు విచారణకు కేటీఆర్ హాజరు కావాలని చెప్పారు. బాన్సువాడలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే భూస్థాపితం అయిందని జూపల్లి అన్నారు. భవిష్యత్తులో కూడా ఆ పార్టీ కోలుకునే పరిస్థితి లేదని చెప్పారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం కలగానే మిగిలిపోతుందని వ్యాఖ్యానించారు. రైతు భరోసా కింద రైతులకు రూ. 21 వేల కోట్లను చెల్లించామని జూపల్లి తెలిపారు. కేసీఆర్ చేసిన అప్పులకు తమ ప్రభుత్వం ప్రతి నెల రూ. 6,500 కోట్ల వడ్డీ కట్టాల్సి వస్తోందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం కలిగిందని అన్నారు. తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ శ్రీరామ రక్ష అని అన్నారు.

# భూభారతి -2025 చట్టాన్ని ప్రతిపక్షాలు విమర్శించడం విచారకరం

రైతులకు మేలు చేసేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన భూభారతి -2025 చట్టాన్ని ప్రతిఒక్కరూ అభినందిస్తున్నారని, కానీ, ప్రతిపక్షాలు విమర్శించడం విచారకరమన్నారు. తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా)ఆధ్వర్యంలో రూపొందించన రెవెన్యూ డైరీ -2025, క్యాలండర్‌ను రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని ఆయన తెలిపారు. సంక్రాంతిలోపు తహసీల్దార్ల బదిలీలను (గతంలో ఎన్నికలకు ముందు బదిలీ అయిన) ప్రక్రియ పూర్తి చేస్తామని, సంబధిత దస్త్రాన్ని పంపించాలని రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశామని ఆయన ప్రకటించారు.ముఖ్యమంత్రి ఆమోదించినప్పటికి సమయ భావం వల్ల గత కేబినెట్‌లో నూతన గ్రామ రెవెన్యూ వ్యవస్థకు, 33 మంది సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులకు ఆమోదం పొందలేకపోయిందని, వచ్చే కేబినెట్‌లో దానిని తప్పనిసరిగా ఆమోదింపచేస్తామని ఆయన ప్రకటించారు. ఉద్యోగులంతా నిజాయితీగా పనిచేసి ఈ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. రెవెన్యూ శాఖను పటిష్టపరిచి రైతులకు న్యాయం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు వంగ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ 317 జీఓతో ఇబ్బంది పడుతున్న ఉద్యోగుల విషయంలో ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని, అలాగే సాధారణ బదిలీల్లో డిప్యూటీ తహసీల్దార్లను, సీనియర్ అసిస్టెంట్‌లను, సుదూర ప్రాంతాలకు బదిలీ చేశారని వారిని సొంత జిల్లాలకు



కేటాయించాలని ఆయన మంత్రిని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రెసా ప్రధాన కార్యదర్శి కె. గౌతమ్‌కుమార్ ట్రెసా అసోసియేట్ అధ్యక్షుడు, పడిగెల రాజ్‌కుమార్, ఎండి రియాజుద్దీన్, కోశాధికారి బి.వెంకటేశ్వర్ రావు, ఉపాధ్యక్షుడు కె.నిరంజన్ రావు, నాగమణి, కోఆర్డినేటర్ నారాయణ రెడ్డి, కార్యదర్శులు మనోహర్ చక్రవర్తి, టి.వాణి రెడ్డి, సంయుక్త కార్యదర్శులు జగన్‌మోహన్ రెడ్డి, శ్రవణ్, వాణి, సునీల్ రెడ్డి, రమన్ రెడ్డి, రాజకుమార్, కృష్ణయ్య, సుధాకర్‌లు పాల్గొన్నారు.

# ఒక్క ఏడాదిలో 900 మందికి మరణశిక్ష




ఒక్క ఏడాది కాలం లోనే (2024) 901 మందికి ఇరాన్ మరణశిక్ష విధించింది. డిసెంబరులో ఒక్క వారంలో 40 మందికి ఈ శిక్ష విధించిందని ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. ఈ మృతుల్లో 31 మంది మహిళలు కూడా ఉన్నారని చెప్పింది. ఈ కఠిన శిక్షకు గురయ్యేవారి సంఖ్య పెరుగుతుండటం కలవరపరుస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. ఏటికేటికీ ఈ సంఖ్యలో మరోసారి పెరుగుదల కనిపిస్తోందని తెలియజేసింది. హత్య, మాదకద్రవ్యాల అక్రమ రవాణా , అత్యాచారం, లైంగిక దాడి వంటి నేరాలకు ఇరాన్‌లో మరణ దండన విధిస్తుంటారు. చైనా మినహా ఒక ఏడాది కాలంలో ఈ తరహా శిక్ష ఎక్కువగా అమలు చేసే దేశం ఇరానే.
మాదక ద్రవ్యాలకు సంబంధించిన కేసుల్లోనే గత ఏడాది ఈ శిక్ష ఎక్కువగా అమలైనప్పటికీ, 2022 నిరసనలతో సంబంధం ఉన్నవారిని కూడా ఉరితీసినట్టు ఐరాస పేర్కొంది. 2022 లో ఇరాన్‌లో హిజాబ్‌ను సరిగ్గా ధరించలేదన్న ఆరోపణలతో మాసా అమిని అనే యువతిని పోలీసులు కస్టడీ లోకి తీసుకున్నారు. అక్కడే ఆమె అనారోగ్యంతో ప్రాణాలు కోల్పోవడం ఆందోళనలకు దారి తీసింది. ప్రజల్లో భయం కలిగించడానికి ఇరాన్ ప్రభుత్వం మరణశిక్షను ఆయుధంగా వాడుతోందని పలువురు హక్కుల కార్యకర్తలు విమర్శిస్తున్నారు. మరణశిక్షను రద్దు చేయాలని ఐరాస కూడా ఇరాన్‌ను కోరింది.

# ఆశారాంకు బెయిల్ మంజూరు



అత్యాచార కేసులో జీవితఖైదు అనుభవిస్తున్న వివాదాస్పద స్వామీజీ ఆశారాంకు సుప్రీం కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అనారోగ్య కారణాల నేపథ్యంలో న్యాయస్థానం ఆశారాంకు మార్చి 31 వరకు బెయిల్ మంజూరు చేసింది. బెయిలుపై విడుదలైన ఆయన తన అనుచరులను కలవకూడదని కోర్టు ఆదేశించింది. అంతేకాక, ఆశారాం ఆస్పత్రికి వెళ్లేటప్పుడు భద్రత కల్పించాలే తప్ప ఆయన ఎక్కడికి వెళ్లాలో నిర్దేశించవద్దని పోలీసులను కోరింది. గుజరాత్ మోతేరా లోని ఆశారాం ఆశ్రమంలో పనిచేస్తున్న సమయంలో తనపై ఆయన పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడినట్టు సూరత్‌కు చెందిన ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2001 నుంచి 2006 మధ్య తనపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డారని ఆమె ఆరోపించింది.న దీనిపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆశారాంతోపాటు మరో ఏడుగురిపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో గాంధీనగర్ సెషన్స్ కోర్టు ఆయనను దోషిగా తేల్చింది. మిగిలిన వారికి సంబంధించి ఎలాంటి సాక్షాధారాలు లేకపోవడంతో వారిని విడుదల చేశారు. అనంతరం ఆశారాం కు జీవిత ఖైదు విధిస్తూ తీర్పునిచ్చింది. జోథ్‌పూర్ లోని ఆశ్రమంలో ఓ 16 ఏళ్ల బాలికపై అత్యాచారం కేసులోనూ ఆయన దోషిగా తేలారు. ఈ కేసులోనూ ఆయనకు జీవితఖైదు పడింది.

# ప్రణబ్ ముఖర్జీ సమాధి స్థలానికి కేంద్రం ఆమోదం



దివంగత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ సమాధి ఏర్పాటుకు అవసరమైన స్థలం కేటాయింపునకు కేంద్రం మంగళవారం ఆమోదం తెలిపింది. దీనికోసం రాజ్‌ఘాట్ ఆవరణ లోని రాష్ట్రీయ స్మృతి కాంప్లెక్స్‌లో ఒక స్థలాన్ని కేటాయించింది. కేంద్రం తీసుకున్న నిర్ణయంపై ప్రణబ్ ముఖర్జీ కుమార్తె షర్మిష్ట ముఖర్జీ సంతోషం వ్యక్తం చేశారు. ప్రణబ్‌పై ప్రధాని మోడీ తమ గౌరవాన్ని చాటుకున్నారని ప్రశంసించారు.

## చక చక కొనసాగుతున్న లింక్ రోడ్ల నిర్మాణం పనులు

### పనులను పర్యవేక్షించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్



నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని మంగల్ పేట వెంకటేశ్వర గుడి నుండి ఆర్టిసి డిపో డీఎస్పీ కార్యాలయం సమీపంలో వరకు, చాంద్ ఖాన్ పల్లి నుండి కంగ్టి రోడ్డు వరకు ఈ లింకు రోడ్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ నిర్మాణం పనులకు ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి శంకుస్థాపన పనులు చేపట్టారు. ఈ లింకు రోడ్ల నిర్మాణ పనులు చకచకా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా లింకురోడ్ల నిర్మాణ పనులను జిల్లా కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ లు మంగళవారం పర్యవేక్షించారు. జెసిబి తో పనులు జరుగుతున్న తీరును వారు పరిశీలించారు. వారి వెంట కౌన్సిలర్ నర్సింలు, రామకృష్ణ, మాజీ ఎంపిటిసి పందరి రెడ్డి, నాయకులు నగేష్ , జ్ఞానేశ్వర్, రైతులు తదితరులు ఉన్నారు.

## సార్ ప్లీజ్..ఒక్క సెల్ఫీ ఫోటో ఎమ్మెల్యే గారి పై ఎనలేని అభిమానం చాటుకున్న ఓ యువతి



**సత్యమేవ జయతే- చెన్నూర్** నేడు పలు అభివృద్ధి పర్యటన ల కు శంకుస్థాపనలు చేయడానికి చెన్నూరు వెళ్తున్న వివేక్ సార్ పై అభిమానం తో ఓ యువతి సెల్ఫీ కావాలని కోరగా వెంటనే భీమారం శివారులో రన్నింగ్ లో ఉన్న కారు ఆపి ఫోటో దిగిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అడగ్గానే సమయం కేటాయించి సెల్ఫీ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు

## ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### బి: జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జ్యోతి



**సత్యమేవ జయతే న్యూస్ పుల్కల్**ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జ్యోతి అన్నారు మంగళవారం నాడు పుల్కల్ ఉమ్మడి మండలంలో నీ పలు గ్రామాలైన గొంగులూరు. చోటాకూర్. పెద్ద రెడ్డి పేట గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి ఒక్క రైతు తమ మూగజీవాలైన బర్రెల షెడ్లను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం రాయితీ ద్వారా డబ్బులను అందిస్తుందని అట్టి డబ్బులతో బర్రెలకు షెడ్లు నిర్మాణం చేసుకోవాలని ఆమె అన్నారు అంతేకాకుండా ప్రతి ఒక్కరూ తమ గ్రామాలలో ఫామ్ ఫాండ్ నిర్మాణాలను చేపట్టాలని దాని ద్వారా భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉందన్నారు కావున రైతులు తమ బర్రెల షెడ్లతోపాటు ఫామ్ ఫాండ్ నిర్మాణాలు చేసుకోవాలని ఆమె సూచించారు అనంతరం సింగూరు రెసిడెన్షియల్ పాఠశాల కళాశాలను తనిఖీ చేశారు అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు పాఠశాల బాగోగులు ఎలా ఉన్నాయని విద్యా బోధన పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తున్నారా అని అంతేకాకుండా మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు దీంతో విద్యార్థులు తమకు నాన్యమైన విద్యతోపాటు భోజనం కూడా అందిస్తున్నారని విద్యార్థులు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బాలరాజు. అసిస్టెంట్ పీడీ రాజు ఏపీవో. సంతోష్ కుమార్. ఈసీ మహేశ్వర్ రెడ్డి టెక్నికల్ అసిస్టెంట్ రాజశేఖర్. త్రీ లోక్ మరియు ఆయా గ్రామాల కార్యదర్శిలు సందీప్ సుమన్. మంజ రేకర్. మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు అనురాధ మల్లేశం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

## సాఫ్ట్‌వేర్ దంపతుల ఆత్మహత్య



**సత్యమేవ జయతే - సంగారెడ్డి** సంగారెడ్డి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. సాఫ్ట్‌వేర్ దంపతులు ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. సందీప్, కీర్తి అనే దంపతులు కుటుంబ కలహాలతో విరక్తి చెంది బలవన్మరణానికి పాల్పడ్డారు.
సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వీరికి ఒక పాప, ఒక బాబు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికలకు బిఆర్ఎస్ శ్రేణులు సంసిద్ధం కావాలి.....

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి

**సత్యమేవ జయతే-గుమ్మడిదల** గుమ్మడిదల మండల గ్రామాల స్థానిక సంస్థల ఎన్నికలకు బిఆర్ఎస్ శ్రేణులు సంసిద్ధం కావాలని మంగళవారం మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా ఎండగడుతూ అన్ని గ్రామాలలో సామాన్య ప్రజలకు తెలియజేయాలని సూచించారు మండలంలో ఉన్నటువంటి సర్పంచులతో పాటు ఎంపీటీసీలు జడ్పిటిసి మున్సిపల్ చైర్మన్ కార్పొరేటర్లతో సహా బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, నక్క వెంకటేష్ గౌడ్, అభిశెట్టి రాజశేఖర్, తుపాకుల రాజు, మల్లేష్ గౌడ్, మొగులయ్య, దాసరి ఆంజనేయులు, సంగం శేఖర్ గౌడ్, మేడిపల్లి మురళి, గడ్డం హనుమంత్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, భూపాల్, శ్రీనివాస్, దోమడుగు శంకర్, ఫయాజ్ షరీఫ్, శ్రీనివాసరెడ్డి, వెంకట్రాంరెడ్డి, టిఆర్ఎస్ శ్రేణులు తదితరులున్నారు.



# మా జోలికి వస్తే ప్రాణాలు కూడా తీయడానికి సిద్ధం..?

**-:ఇంకా ఎన్ని నాళ్ళు బిఆర్ఎస్ నాయకుల అక్రమ దందాలు**

**-:ప్రభుత్వం మారిన మారని బిఆర్ఎస్ నాయకుల అక్రమ దందాలు**

**-:ఉన్న వాస్తవాలను రాస్తే విలేకరులను సైతం బెదిరిస్తున్న మట్టి మాఫియా నాయకులు**

**-:మట్టి మాఫియా నాయకుల తీరు మారేది ఎప్పుడు**

**-:ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు**

**బి: ప్రభుత్వ భూములను అన్యాక్రాంతంచేస్తున్న బి ఆర్ ఎస్ నాయకులు**







సత్యమేవ జయతే న్యూస్ పుల్కల్ జనవరి 7 ఉమ్మడి పుల్కల్ మండల పరిధిలోని తార్ధాన్ పల్లి గొంగులూరు. గంగోజీపేట్ తదితర గ్రామాల నుండి రాత్రి వేళల్లో ప్రభుత్వ భూముల్లో నుంచి తమ స్వార్ధ ప్రయోజనాల కోసం సంగారెడ్డి. ఎమ్మెన్నార్ ఆసుపత్రి పక్కనగల ఇటుక బట్టీలకు పుల్కల్ ఉమ్మడి మండలం నుండి కొందరు దళారులు స్వార్ధ ప్రయోజనాల కోసం విలువైన ప్రభుత్వ భూముల్లో నుంచి భారీ ఎత్తున రాత్రి వేళల్లో సుమారు 50 నుండి 90 దంపర్ల ద్వారా అట్టి ఇటుక బట్టీలకు మట్టిని సరఫరా చేస్తున్నారు ఒక్కొక్క డంపర్ కు సుమారు 8 వేల నుండి పదివేల వరకు విక్రయించి ఇక్కడి దళారులు అనునిత్యం లక్షల రూపాయలను సంపాదిస్తున్నారు ఇదేంటని ఎవరైనా విలేకరి ప్రశ్నిస్తే నీవు ఎవరవు మా బండ్లను ఆపే అర్హత లేదు మీరు ఎక్కువ మాట్లాడితే అదే డంపర్లా టైర్ల కింద వేసి తొక్కిస్తాం అధికారులకు మమ్ముళ్ళు ఇస్తున్నాం వల్లే అపరు అంటూ విలేకరులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు ఇట్టి అక్రమ మట్టి వ్యాపారాన్ని నిలిపేందుకు పాత్రికేయులు ఉన్న నిజాలను నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఏ ఒక్క అధికారి స్పందించకపోవడం ఎంతవరకు సమంజసం అని పలువురు ఆరోపిస్తున్నారు అంతేకాకుండా నిజాలను నిర్భయంగా రాసే విలేకరులను బెదిరించడం సరికాదన్నారు అంతేకాకుండా ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి స్పందించి పాత్రికేయులను బెదిరిస్తున్న అక్రమ మట్టి దారులపై కఠిన చర్యలు తీసుకొని వారిపై కేసులు నమోదు చేయాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు లేనియెడల పాత్రికేయులపై ఎలాంటి ఘటనలు జరిగినా ఈ మట్టి మాఫియా నాయకులే పూర్తి బాధ్యత వహించాలని వారన్నారు కావున సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి ఈ అక్రమా మట్టి రవణాను అరికట్టాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో వందలాది మంది బోరు బావులు ఉన్న తమ రైతులు తమ బోర్లు నీరు పోయాక తమ కుటుంబ పోషణ ఎలా కొనసాగించాలని పలు గ్రామాల రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కావున అధికారులు వెంటనే అప్రమత్తమై అక్రమ మట్టి వ్యాపారాన్ని నిలిపివేయాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు లేనియెడల అన్ని గ్రామాల రైతులము ఏకమై జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయా గ్రామాల రైతులు గ్రామస్తులు అన్నారు కావున జిల్లా కలెక్టర్ ఇట్టి అక్రమ మట్టి వ్యాపారం పై ఉక్కు పాదం మోపాలని రైతులు కోరుతున్నారు లేనియెడల తమకు మరణమే శరణ్యమని పలు గ్రామాల రైతులు కన్నీరు పెట్టుకున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి ఈ అక్రమ మట్టి వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా వారిపై కేసులు నమోదు చేసి వారికి కర్మగారాలకు పంపించాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు

# పోచారం శ్రీ మల్లన్న జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పృథ్వీరాజ్



**సత్యమేవ జయతే : పఠాన్ చెరువు :**సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని పోచారం గ్రామంలో ప్రతి ఏడాది వైభవంగా నిర్వహించే శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం ప్రత్యేక గుర్తింపును కలిగి ఉంటుంది. ఈ జాతర ఉత్సవానికి పృథ్వీరాజ్ గారు పాల్గొన్నారు. పృథ్వీరాజ్ గారు మాట్లాడుతూ ఈ ఉత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందుతారు అని, ఆలయ పరిసరాలలో భక్తి గీతాలు, సేవా కార్యక్రమాలు, మరియు వివిధ సంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి. ఆలయ కమిటీ ప్రతినిధులు కృష్ణ యాదవ్ గారు, అతిథిని సన్మానించి ఆయనకు గుర్తుగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం గ్రామస్థులు, భక్తుల సమక్షంలో జాతర ఉత్సవానికి మరింత శోభాన్నిచ్చింది అని పృథ్వీరాజ్ గారు అన్నారు.

సత్యమేవ జయతే



# అధిక ఫీజులు వసూలు చేస్తున్న శారద హాస్పిటల్ ని గుర్తింపు రద్దు చేయాలి

### ప్రైవేటు హాస్పిటల్ మీదున్న ప్రేమ ప్రభుత్వ ఆస్పిటల్ మీద ఉండదా

### సిపిఎం పార్టీ డిమాండ్



**సత్యమేవ జయతే -సంగారెడ్డి** ప్రజల నుండి లక్షల అధిక ఫీజులు వసూలు చేస్తున్న శారద హాస్పిటల్ గుర్తింపుని రద్దు చేయాలని పేరుకు ప్రభుత్వ హాస్పిటల్ లో డాక్టర్లు కానీ ప్రభుత్వ హాస్పిటల్లో పని చేయకుండా తన సొంత హాస్పిటల్ లో పనిచేస్తున్న డాక్టర్స్ విజయభాస్కర్ రావు ఉద్యోగం నుంచి తొలగించాలని ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డి ఎం డి హెచ్ ఓ కార్యాలయంలో సూపర్డెంట్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో ఉన్న శారద మల్టీ స్పెషల్ హాస్పిటల్ లో అధిక ఫీజులు వసూలు చేస్తున్న శారద శారద హాస్పిటల్ పైన చర్య తీసుకోవాలని అన్నారు ప్రభుత్వ హాస్పిటల్ లో చేయాల్సిన డ్యూటీ చేయకుండా తన సొంత హాస్పిటల్ పెట్టుకొని ప్రజల నుండి ఇష్టానుసారంగా దోచుకుంటున్న డాక్టర్, విజయభాస్కరరావు ను ఉద్యోగం నుంచి తొలగించాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు డాక్టర్ గారు ప్రభుత్వ ఉద్యోగి ప్రభుత్వం వీరికి జీతం ఇస్తుంది కానీ ఇక్కడ డ్యూటీ చేయకుండా ప్రైవేట్ హాస్పిటల్ లో చేస్తున్నారు ప్రజల నుండి ఇష్టానుసారంగా అక్రమంగా డబ్బులు దోసుకుంటున్నారు పేద ప్రజలకు సేవలు చేయాల్సిన డాక్టర్లు డ్యూటీ కి సమయానికి పోక ఇక్కడ ప్రైవేట్ హాస్పిటల్ లో ఎక్కువగా సమయం గడుపుతున్నారు వీరికి డబ్బుల మీద ఉన్న ప్రేమ పేద ప్రజల మీద లేదు ఎందుకంటే వీరికి ప్రైవేట్ హాస్పిటల్ తప్ప ప్రభుత్వ హాస్పిటల్ కాదని అన్నారు చిన్న పిల్లలకు చిన్న జలుబు వస్తే వేలు రూపాయలు దోసుకుంటున్నారు అలాగే డెలివరీ కోసం మా హాస్పిటల్ కు రండి అని రెఫర్ చేసుకుంటున్నాడని అన్నారు హాస్పిటల్లో లక్షల రూపాయలు తీసుకుంటున్నారు అయినా వీరికి సరిపోవడం లేదు ఫీజులు ఫుల్ సౌకర్యాలు నిల్ గా ఉంది శారద హాస్పిటల్ లో మూత్రశాలలు, మరుగుదొడ్లు సరిగా లేక రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు టెస్టుల పేరు మీద అనేక డబ్బులు దోచుకుంటున్నారు నాంస్కు వ్యతిరేకంగా ఇక్కడ టెస్టుల పేరు మీద డబ్బులు విపరీతంగా ప్రజల నుండి దోసుకుంటున్నారు ఇలాంటి హాస్పిటల్ ఉన్న ఒకటే లేకున్నా ఒకటేగా ప్రజలకు ఆదుకోవాల్సిన హాస్పిటల్ ప్రజల నుండి డిమాండ్ గా డబ్బులు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా దారుణం అని అన్నారు సమయపాలన పాటించకుండా ప్రభుత్వ ఆస్పటల్ కి వెళ్లకుండా తన సొంత హాస్పిటల్ కి ఎక్కువగా టైము ఇస్తున్నారు డాక్టర్ల పైన చర్య తీసుకోవాలి ఆయన డిమాండ్ చేశారు ఏమన్నా ఆరోగ్యం బాగా లేకపోతే మీరు మా ప్రైవేట్ హాస్పిటల్ కు రమ్మని రెఫర్ చేసుకుంటున్నారు ఇలాంటి డాక్టర్లపైన కఠినమైన చర్య తీసుకొని శారద హాస్పిటల్ గుర్తింపుని రద్దు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు లేనిపక్షంలో పోరాటం నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు విట్టల్ రాజేష్ రాజు తదితరులు పాల్గొన్నారు

# హైకోర్టులో ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల




**సత్యమేవ జయతే - హైదరాబాద్** తెలంగాణలో జిల్లా కోర్టుల్లో భారీగా ఉద్యోగాలను భర్తీ చేస్తున్నారు. తాజాగానే హైకోర్టు నోటిఫికేషన్లు విడుదల చేసింది.అయితే ఇందులో 7వ తరగతి నుంచి 10 తరగతి అర్హతతోనే భర్తీ చేసే ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగాలు ఎక్కువగా ఉన్నాయి. మొత్తం 479 ఖాళీలను భర్తీ చేయనున్నట్లు నోటిఫికేషన్ లో పేర్కొన్నారు. జిల్లాల వారీగా ఖాళీల వివరాలను కూడా వెల్లడించారు.ఈనెల 8 నుంచి అప్లికేషన్లు%ౌ..

%అర్హత కలిగిన అభ్యర్థులు జనవరి 8వ తేదీ నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకు జనవరి 31వ తేదీని తుది గడువుగా నిర్ణయించారు.18 నుంచి 34 సంవత్సరాల లోపు ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. పోస్టును అనుసరించి రూ.19,000 నుంచి రూ.58,850 వరకు జీతం ఉంటుంది.రాత పరీక్ష, ఇంటర్వ్యూ, ధ్రువపత్రాల పరిశీలన ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. మొత్తం 50 మార్కులకు పరీక్ష ఉంటుంది. ఇందులో 45 మార్కులకు రాత పరీక్ష ఉంటే.. మరో 5 మార్కులు ఇంటర్వ్యూకు కేటాయిస్తారు.

ఇందులో వచ్చే మార్కుల ఆధారంగా తుది జాబితాను ప్రకటిస్తారు. 45 మార్కుల్లో 30 క్వశ్చన్స్ జనరల్ నాలెడ్జ్ నుంచి వస్తాయి. మరో 15 మార్కులు జనరల్ ఇంగ్లీష్ నుంచి అడుగుతారని నోటిఫికేషన్ లో పేర్కొన్నారు.

ముఖ్య వివరాలు:

ఉద్యోగ నోటిఫికేషన్ %-% హైకోర్టు, తెలంగాణ రాష్ట్రం,

ఉద్యోగాలు %-% ఆఫీస్ సబార్డినేట్

ఖాళీలు %-% 479 పోస్టులు

అర్హతలు %-% 7వ తరగతి నుంచి 10వ తరగతి లోపు విద్యార్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

జీతం %-% రూ.19,000 నుంచి రూ.58,850 వరకు జీతం ఉంటుంది.దరఖాస్తు విధానం %-% ఆన్ లైన్ చేసుకోవాలి.

దరఖాస్తులు ప్రారంభం %-% 8, జనవరి 2025

ఓసి, బీసీ అభ్యర్థులు రూ.600 చెల్లించాలి. ఇక ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు రూ.400 ఫీజు చెల్లించాలి.దరఖాస్తులకు చివరి తేదీ -31 జనవరి 2025రాత పరీక్షలు %-% ఏప్రిల్ 2025లో నిర్వహిస్తారు.రాత పరీక్షలో మెరిట్ వచ్చిన అభ్యర్థులను 1:3 నిష్పత్తిలో ఇంటర్వ్యూకు ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూ ఐదు మార్కులకు నిర్వహించడం జరుగుతుంది. రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూలో వచ్చిన మార్కుల మెరిట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.అధికారిక లింక్ %- https://tshc.gov.in/ showChildDocTypes?idR95%ఈ కొత్త ఏడాదిలో రాష్ట్రంలో ఉన్న పలు కోర్టుల్లో భారీగా ఉద్యోగాలను భర్తీ చేయాలని హైకోర్టు నిర్ణయించింది.ఇటీవలనే ప్రకటన విడుదల చేసింది. మొత్తం1,673 ఖాళీలను భర్తీ చేయనున్నట్లు ప్రకటించింది.ఈ పోస్టుల్లో భాగంగానే%ౌ% ఆఫీస్ సబార్డినెట్ ఖాళీలను కూడా భరీ చేయనున్నారు.మొత్తం ఖాళీలు 1673 ఉండగా%ౌ% టెక్నికల్ - 1277, నాన్ టెక్నికల్ %-% 184, తెలంగాణ జ్యుడీషియల్ మినిస్టీరియల్, సబార్డినేట్ సర్వీసెస్-212 ఖాళీలు ఉన్నాయి.

పోస్టులను అనుసరించి అర్హతలు ఉంటాయి. కొన్ని పోస్టులకు టెన్త్ అర్హతతోనే దరఖాస్తు చేసుకోవచ్చు. కోర్టు మాస్టర్ అండ్ పర్సనల్ సెక్రటేరియస్ వంటి పోస్టులకు లా డిగ్రీతో పాటు పని అనుభవం కూడా ఉండాలి.

# పారదర్శక రెవెన్యూ పాలనే లక్ష్యం






### జిల్లాను ప్రథమ స్థానం నిలిపేలా అధికారులు పనిచేయాలి

### ధరణి పెండింగ్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి


### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**సత్యమేవ జయతే:మెదక్** పారదర్శక రెవెన్యూ పాలనే లక్ష్యంగా జిల్లాను ప్రథమ స్థానం లో నిలపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తాసిల్దార్లనుఆదేశించారు.మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో రెవెన్యూ పారదర్శక పాలన పై ధరణి,ల్యాండ్ కే సులు, కోర్టు కేసులు, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు, ఫారెస్ట్ భూ సమస్యలు, సంబంధిత అంశాలపై తాసిల్దారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తుల్లో భాగంగా ఆర్డీవోలు, తహసీల్దార్ స్థాయిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల్లోని మ్యుటేషన్, పీఓబీ, సక్సెషన్, కోర్టు కేసులు, టీఎం 33 మాడ్యూల్స్ ల పరిష్కారంలో వేగం పెంచి సత్వరమే పూర్తిచేయాలని సూచించారు. అలాగే వాటికి సంబంధించిన రికార్డులను సరైన విధంగా పరిశీలించి, ఆ ఫైల్ లను తిరిగి పంపించాలని ఆదేశించారు. అదే విధంగా ఆయా భూములకు చెందిన సంబంధిత పత్రాలతో పాటు ఫీల్డ్ పొజిషన్ నివేదిక తప్పనిసరిగా సమర్పించాలని ఆదేశించారు. ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జై చంద్ర రెడ్డి, సంబంధిత తాసిల్దార్లు పాల్గొన్నారు

## నర్సాపూర్ నియోజకవర్గంలో దళితులను వీడని దరిద్రం

### దళితులకు రాజకీయపరంగా నియోజకవర్గస్థాయిలో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్

### ఇప్పటికైనా నామినేటెడ్ పదవులు దక్కేనా




**సత్యమేవ జయతే /న్యూస్ నర్సాపూర్** 1957 న ఏర్పడిన నర్సాపూర్ నియోజకవర్గంలో నాటి నుంచి నేటి వరకు రాజకీయాల్లో దళితులకు, అగ్రవర్ణాల నాయకులు అన్యాయం చేస్తూనే ఉన్నారని నియోజకవర్గ దళిత సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. నర్సాపూర్ నియోజకవర్గ జనాభాలో 30% దళితులు ఉన్న రాజకీయ పదవుల్లో మాత్రం నిరాశే మిగులుతుంది. నాటి నుంచి ఎన్నో ప్రభుత్వాలు మారుతున్న, దళితుల రిజర్వేషన్లలో మార్పులు చోటుచేసుకున్న పదవులు దక్కడంలో మాత్రం మొండి చెయ్యి చూపుతున్నారు. ప్రభుత్వాలు ఏవైనా దళిత ఓటర్లను, నాయకులను తమ వెంట తిప్పుకొని జెండాలు భుజానవేసుకొని వెట్టిచాకిరి చేయడం దళితుల వంతు అయింది. పార్టీలు ఏవైనా పార్టీలకు, పార్టీ నాయకులకు నిస్వార్థంతో సేవ చేయడం దళితుల దురదుష్టకర శాపమేమో. ఎంతచేసినా వారికి మాత్రం ఎలాంటి పదవులు వరించకపోవడం బాధాకరం.ప్రభుత్వాలు రిజర్వేషన్ ప్రకారం పదవులు కల్పించిన స్థానిక నాయకత్వం మాత్రం అగ్రవర్ణాలను ప్రోత్సహించి దళిత నాయకులకు అన్యాయం చేస్తున్నారు. గతంలో కౌడిపల్లి మండలంలో దళితులకు అధ్యక్ష పదవి రిజర్వేషన్ వచ్చిన స్థానిక నాయకత్వం చొరవతో అగ్రవర్ణాలకు ఇవ్వడం జరిగింది. నర్సాపూర్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు దళిత నాయకులకు ఒక మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు, ఆత్మ కమిటీ అధ్యక్షులు,జడ్పిటిసిలు,ఎంపీపీలు ఇలాంటి పదవులు కల్పించినట్టు చరిత్ర లేదు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గంలో ఉన్న ఏడు మండలాల మండల అధ్యక్షులు అగ్రవర్ణాలకు చెందినవారే. పార్టీ పరంగా ప్రభుత్వం పరంగా దళితులకు ఎలాంటి పదవులు కట్టబెట్టడ లేదు. అటు బిజెపి కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు ఏవైనా దళితులను పార్టీ జెండాలు మోయడానికి, నాయకులను వారి అవసరాలకు తిప్పుకుంటూ దళితులు ఆత్మగౌరాన్ని దెబ్బతీస్తున్నారు.ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల కోసం ఇకనైనా పారదర్శకంగా ఆలోచిస్తుందని దళితసంఘాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. స్థానిక నాయకత్వం దళిత నాయకులకు రాజకీయ పదవులలో సముచిత స్థానం కల్పించాలని గ్రామీణ ప్రాంత దళిత సంఘాల నాయకులు చర్చించుకోవడమే కాకుండా జిల్లాస్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో నామినేటెడ్ పదవులను కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాయి. దళితులకు అన్యాయం చేసిన, తమ పట్ల చిన్నచూపు చూసిన స్థానిక ఎన్నికల్లో తమ సత్తాచాటుతామని సంఘాల నాయకులు దీమా వ్యక్తం చేస్తున్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణి చేసిన దుబ్బాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంగరి రవి




**సత్యమేవ జయతే-దుబ్బాక** నియోజకవర్గం నియోజకవర్గం సి ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక మండలం గంభీర్పూర్ గ్రామానికి చెందిన %ఖ% బాలయ్య కు 20,000/- రూపాయల చెక్కును మరియు దుంపలపల్లి వార్డుకు చెందిన ధర్మారెడ్డి హైమావతి గారికి 50.000/- రూపాయల చెక్కులను లబ్దిదారులకు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిలి గారి ఆదేశాల మేరకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ శ్రీ రామ్ నరేందర్, 20 వార్డు ఇన్చార్జి ఐరన్ సాయి తేజ గౌడ్, భూపతి, రాజేష్ , జోగురాజు తదితరులు పాల్గొన్నారు...



మన రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా 12 వెయిల రూపాయల ప్రకటించి జనవరి 26 నుండి రైతు ఖాతా లో వేస్తున్న సందర్భంగా రేపు ఉదయం 10 గంటలకు సంగారెడ్డి పట్టణంలో రైతు సంబరాలు కార్యక్రమం కలదు.సత్యమేవ జయతే-సంగారెడ్డి మన రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా 12 వెయిల రూపాయల ప్రకటించి జనవరి 26 నుండి రైతు ఖాతా లో వేస్తున్న సందర్భంగా రేపు ఉదయం 10 గంటలకు సంగారెడ్డి పట్టణంలో రైతు సంబరాలు కార్యక్రమం కలదు.కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు కిసాన్ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ మహిళ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు ఉదయం 10 గంటలవరకు సంగారెడ్డి ఐబి వద్దకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున రాగలరని టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి కోరారు.

## ఆన్‌లైన్ బెట్టింగులపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ట్వీట్..

ఆశ ఉండొచ్చు తప్పు లేదు.. అత్యాశ, దురాశ ఉంటే బాధ, దుఃఖమే మిగులుతాయని హితవు

రూ.వెయ్యి పెట్టుబడికి చిటికెలో రూ.లక్ష రాబడి.. నమ్మశక్యంగా ఉందా? అంటూ పోస్ట్

నోట్ల కట్టలు చూపించగానే నిజమే అనుకుని అత్యాశకు పోవద్దని హెచ్చరిస్తూ 'ఎక్స్' వేదికగా ఓ వీడియో షేర్ చేసిన సజ్జనార్

చేతులు కాలాక ఆకులు పట్టుకునే కన్నా.. ముందే అప్రమత్తంగా ఉండటం ఉత్తమమని సూచన

ఆన్‌లైన్ బెట్టింగులు చేసేవాళ్ల గురించి సమాచారం ఉంటే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ట్వీట్.

## జోగులాంబ గద్వాల జిల్లా డిపిఓ గారికి మల్దకల్ గ్రామ సమస్యలపై వినతి పత్రం



**సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల్** మల్దకల్ మండలంలోని వాయలకుంట దగ్గర చికెన్ షాప్ వాళ్ళ కోడి వేస్ట్ పదార్థాలు అక్కడ వేయడం వలన కుక్కలు వాటిని తినడానికి వచ్చి రోడ్డుకు అడ్డంగా తిరగడం వలన చాలా ప్రమాదాలు కూడా జరిగి మనుషులు చనిపోవడం జరిగింది.కాబట్టి డిపిఓ గారికి వినతి పత్రం అందజేశారు అదేవిందగా గ్రామ పంచాయతీ కార్యదర్శి కి ఎన్నోసార్లు చేప్పిన పట్టించుకోవడం లేదు అని చెప్పటం జరిగింది.కాబట్టీ వెంటనే కోడి వేస్ట్ పదార్థాలు అన్నిటినీ అక్కడ వేయకుండా డంపింగ్ యార్డు లో వేయించాలని కోరారు ప్రజలు ఆ డస్ట్ వేస్ట్ వేయడం వల్ల వాహన దారులు వాసన కి తట్టుకోలేక పోతున్నారు కాబట్టీ వెంఠనే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వినతి పత్రం అందజేశిన వారు నదిగడ్డ హక్కులు పోరాట సమితి నాయకులు ప్రేమ్ రాజ్ మరియు జోగులాంబ గద్వాల్ జిల్లా ఆర్ఎస్పీ టీమ్ జిల్లా అధ్యక్షులు బండారి సునంద్ పాల్గోన్నారు.

## తెలంగాణలో షేక్ హ్యాండ్స్ వద్దు: రేవంత్ సర్కార్ హైఅలర్ట్: మార్గదర్శకాలు

**సత్యమేవ జయతే -** చైనాలో మెటాన్యుమోవైరస్ శరవేగంగా విస్తోరిస్తోన్న ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందస్తు చర్యలు చేపట్టింది. కేంద్ర వైద్య ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా శరవేగంగా నిర్ణయాలను తీసుకుంది.

ఈ మేరకు తెలంగాణ ప్రజారోగ్యం- కటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ డాక్టర్ బీ రవీందర్ నాయక్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్క హెచ్ఎంపీవీ కేసు నమోదు కాలేదని స్పష్టం చేశారు. దీని బారిన పడకుండా ఉండటానికి పలు సూచనలు ఇచ్చారు.

హెచ్ఎంపీవీ మరో రెస్పిరేటరీ వైరస్ అని, చలికాలంలో జలుబు, ఫ్లూ తరహా లక్షణాలు కనిపిస్తాయని వివరించారు. ప్రత్యేకించి- చిన్నపిల్లలు, వయోధిక వృద్ధులు దీని బారిన పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు కొన్ని సూచనలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని కోరారు. చేయాల్సినవి- చేయకూడని వివరాలను ఈ ప్రకటనలో పొందుపరిచారు.

చేయాల్సినవి..

1. దగ్గు, తుమ్ముతున్నప్పుడు నోటికి లేదా ముక్కుకు హ్యాండ్ కర్చీఫ్ లేదా టిష్యూ పేపర్ను అడ్డు పెట్టుకోవాలి.
2. సబ్బు లేదా అల్కహాల్తో కూడిన శానిటైజర్తో తరచూ చేతులను శుభ్రపర్చుకోవాలి.
3. గుంపుగా ఉండే ప్రదేశాలకు వెళ్లకూడదు. అలాంటి ప్రదేశాలకు వెళ్లాల్సి వస్తే జాగ్రత్తలు తీసుకోవాలి. ఫ్లూతో బాధపడుతున్న వారికి దూరంగా ఉండాలి.
4. జ్వరం, దగ్గు, జలుబుతో బాధపడుతున్నప్పుడు బహిరంగ ప్రదేశాలకు వెళ్లకూడదు. గుంపులో తిరగకూడదు.
5. చాలినంత మంచినీళ్లు తీసుకోవాలి. పౌష్టికాహారాన్ని స్వీకరించాలి.
6. అనారోగ్యం బారిన పడినప్పుడు ఇతరులను కలుసుకోవడాన్ని తగ్గించాలి. ఇంట్లోనే ఉండాలి.
7. గాలి ధారాళంగా వచ్చేలా చేసుకోవాలి.
8. కంటి నిండా నిద్రపోవాలి.

చేయకూడనివి..

1. ఇతరులకు షేక్ హ్యాండ్స్ ఇవ్వకూడదు.
2. ఒకసారి వినియోగించిన టిష్యూ పేపర్లు, హ్యాండ్ కర్చీఫ్ను మళ్లీ వాడకూడదు.
3. అనారోగ్యంతో బాధపడుతున్న వారితో దూరంగా ఉండాలి.
4. తరచూ కంటిని నలుపుకోవడం, ముక్కు, నోటిని చేత్తో తుడుచుకోవడాన్ని మానుకోవాలి.
5. బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మివేయకూడదు.
6. డాక్టర్ను సంప్రదించకుండా సొంతంగా ఎలాంటి మెడిసిన్నూ వాడకూడదు.

## హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర య స్సీ, యస్ టీ కమిషనర్ ను కలిసిన మాల మహానాడు మెదక్ జిల్లా అధ్యక్షుడు కల్లూరి సంజీవ.



**సత్యమేవ జయతే /న్యూస్ నర్సాపూర్** మాలమహానాడు మెదక్ జిల్లా అధ్యక్షులు కల్లూరి సంజీవ్,మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఊరట్ల శివ, నర్సాపూర్ మండల అధ్యక్షులు గోవు యాదగిరి, కౌడిపల్లి మండల అధ్యక్షులు నీరుడి కుమార్, కుతుభోద్దీన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## సిర్గాపూర్ మండలానికి 108 అంబులెన్స్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసిన బీజేపీ సీనియర్ నాయకులు అరుణ్‌రాజ్ శేరికార్



**సత్యమేవ జయతే- నారాయణఖేడ్** నియోజకవర్గంలో సిర్గాపూర్ మండలం మొదటగా కొత్తది ఏర్పాటు చేసిన ఇప్పటి వరకు 108 అంబులెన్స్ నోచుకోలేదు. సిర్గాపూర్ మండల ప్రజల ఆరోగ్య దృష్ట్యా బిజెపి సీనియర్ నాయకులు అరుణ్‌రాజ్ శేరికార్ గారు అంబులెన్స్ కోసం సంగారెడ్డి జిల్లా డిఎంహెచ్ఓ గాయత్రి గారికి వినతి పత్రం అందజేసారు మరియు సిర్గాపూర్ మండల ఆసుపత్రి ముందు సిర్గాపూర్ నాయకులతో ధర్నా కూడా చేసారు. దానికి స్పందించి మన ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహనారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి గారు, జెడ్పిటి ఎంపీ సురేష్ షెట్కార్, ఎక్స్-ఎంపీ బి బి పాటిల్ గారికి,జిల్లా డిఎంహెచ్ఓ గాయత్రి 108 అంబులెన్స్ ని మంజూరు చేసారు .వారికి సిర్గాపూర్ మండల ప్రజల తరపు ధాన్యవాదాలు తెలియజేసారు . నియోజక వర్గ అభివృద్ధికి మేము కూడా ముందు ఉండి సహకరిస్తమని అరుణ్ రాజ్ శేరికార్ తెలియజేసారు.

## బీజేపీ దిగజారుడు రాజకీయాలు చేస్తుంది.

**విలువలతో కూడిన రాజకీయం కేంద్ర బీజేపీ చేయకపోవడం దురదృష్టకరం ,భారత్ మాతా కీ జై అని నినాదాలు చేసే బీజేపీ నేతలు... ప్రియాంక గాంధీ నీ కించపరిచే విధంగా మాట్లాడిన మీ మాజీ ఎంపీ బిదురి మాట్లాడారు .-భారత్ మాతా కి జై అనే బీజేపీ నేతలు... మా నాయకురాలు ప్రియాంక గాంధీ నీ అవమానిస్తే ఊరుకోం.**

**-విలువలతో అహింసా మార్గం లో రాజకీయాలు చేసే ప్రియాంక గాంధీ కుటుంబం పై**

**-మీ మాజీ ఎంపీ వ్యాఖ్యలు తప్పు పట్టాల్సింది పోయి..సమర్ధించుకుంటున్నారు.**




**సత్యమేవ జయతే- హైదరాబాద్** ప్రియాంక గాంధీ మీద మీ నాయకుడి వ్యాఖ్యలు చూసి టెంప్ట్ అయ్యి యూత్ కాంగ్రెస్ నేతలు దాడి చేశారు.మేము దాన్ని సమర్ధించము... పార్టీ కూడా దాన్ని ఖండించింది. మా పిసిసి యూత్ కాంగ్రెస్ దాడి ఖండించారు కానీ బండి సంజయ్..కిషన్ రెడ్డి లు బీజేపీ కార్యకర్తల్ని రెచ్చగొట్టి దాడులు చేయించారుదాడులు చేస్తాం అంటున్నారు... రెచ్చగొడితే మా వాళ్ళు రెచ్చిపోతే....అసలు తప్పు ఎవరిది... చెప్పండిడిల్లీలో మీ పార్టీ నేత ప్రియాంక గాంధీ పై అనుచితంగా మాట్లాడక పోయి ఉంటే... మీ పార్టీ కార్యాలయం కి మా వాళ్ళు వచ్చే వాళ్ళు కాదు కదామాటలు అనేది మీరే... రెచ్చగొట్టి మీదే.

## ఆయిల్ పామ్ నర్సరీ ల మెయింటనెన్స్ పై తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి సమీక్షా సమావేశం



**సత్యమేవ జయతే-హైదరాబాద్** 'బసీర్భాగ్ పరిశ్రమల భవన్ :తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ కార్యాలయం లో మంగళవారం ఆయిల్ ఫెడ్ జిల్లా కో ఆర్డినేటర్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.సిద్దిపేట, ఖమ్మం, కొత్తగూడెం, భద్రాద్రి, భువనగిరి యాదాద్రి, జనగామ, నారాయణ పేట, మహబూబాబాద్ జిల్లాల ఆయిల్ ఫెడ్ ఇన్ చార్జలతో జరిగిన సమావేశం లో పలు అంశాలపై చర్చించారు.చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, యాస్మిన్ భాషా సమీక్షా సమావేశం నిర్వహించారు.నర్సరీ మెయింటనేన్స్, గ్రోత్, ప్రూనింగ్.. నీళ్లు పెట్టడం వంటివి జిల్లా ఇన్ చార్జీ లు పర్యవేక్షణ చేయాలని సూచించారు.మొక్కల బాధ్యత జిల్లా ఇన్ చార్జీ లు వహించాలని, మొక్కల పర్యవేక్షణ, పంపిణి లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని చైర్మన్ రాఘవ రెడ్డి హెచ్చరించారు.ఇక నుంచి నిరంతరం స్టేట్ ఆఫీస్ నుంచి నర్సరీ లను విజిట్ చేస్తామని అప్రమత్తం గా లేకపోతే చర్యలు తప్పవని చైర్మన్ రాఘవ రెడ్డి హెచ్చరించారు.సమీక్షా సమావేశం లో అధికారులు జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్స్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, ఓపిడి మేనేజర్ స్వప్న, మేనేజర్ ప్రవీణ్, హెచ్, ఆర్ మేనేజర్ సత్యనారాయణ,రాజశేఖర్ రెడ్డి,మార్కెటింగ్ మేనేజర్ తిరుమలేష్ రెడ్డి పాల్గొన్నారు.

# లొట్టపీసు కేసైతే విచారణకు ఎందుకు భయం కేటీఆర్

### మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఫైర్



**సత్యమేవ జయతే:మెదక్** కోర్టులో క్యాష్ పిటిషన్ కొట్టేసేసరికి కేటీఆర్ కి సలి జ్వరం పట్టుకుందని, లొట్ట పీసు కేసైతే విచారణకు ఎందుకు బయపడుతున్నాడనిమెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఫైర్ అయ్యారు.లాయర్లు లేకుండా కేటీఆర్ బయటకు వెళ్లే పరిస్థితి లేదన్నారు.మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద 108 అంబులెన్సును ప్రారంభించి ఆస్పత్రిని పరిశీలించి సిబ్బందితో మాట్లాడి డాక్టర్లను కలిసి ప్రజల ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకున్న అనంతరం మీడియాతో మాట్లాడారు. మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కి పోలీసుల దగ్గర వెళ్లడానికి సలి జ్వరం వస్తుందా అన్నారు. న్యాయవాదులను తీసుకొని దొంగలు ఎక్కడైనా పోలీస్ స్టేషన్కు వెళ్తారా వాళ్ళు రాణిస్తారా.. పదేళ్లు మంత్రిగా చేసిన కేటీఆర్ కి అప్పుడు తెలంగాణలో పోలీసు వ్యవస్థ అద్భుతంగా పనిచేస్తుందన్న నువ్వు ఈ రోజు పోలీసులను ఏరకంగా తప్పుపడుతున్నావ్ అని నిలదీశారు. మొదటగా లొట్ట పీసు కేసుకి ఎవరు భయపడతారని దర్జాగా మాట్లాడిన కేటీఆర్ కు ఇప్పుడు విచారణకు రమ్మంటే న్యాయవాదుల అవసరం వచ్చిందని ఎద్దేవా చేశారు. న్యాయం చట్టం అందరికీ ఒకే విధంగా ఉంటాయని కోర్టులకి పోలీసులకి సహకరించి తప్పు ఒప్పులను న్యాయం నిర్ణయిస్తుందని ప్రతిపక్షమైన అధికారపక్షమైన కోర్టు తీర్పు కట్టుబడి ఉండాలని అన్నారు. అధికారపక్షంలో ఉన్నప్పుడు మీరు హింసించినప్పుడు గుర్తు లేదా ఈ చట్టాలు, పోలీసుల ప్రవర్తన గురించి ప్రపంచ స్థాయిలో సోషల్ మీడియాలో మూడు కోట్లు ఖర్చుపెట్టి కేటీఆర్ కు ఏదో అన్యాయం జరిగింది, ఏదో చేస్తుర్రు అన్న ప్రచారం చేపిస్తున్నావు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు కలకల్ సర్పంచ్ నత్తి మల్లేష్, వెంకటేష్, పురం రవి, అజయ్ కుమార్, నర్సింలు, సత్యనారాయణ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్ని అక్రమ కేసులు పెట్టినా బీఆర్ఎస్ పోరాటం ఆగదు !

### -మాజీ మంత్రి హరీశ్ రావు



**సత్యమేవ జయతే -హైదరాబాద్** కేటీఆర్ పై మంగళ వారం హైకోర్టులో తీర్పు వచ్చిన నేపథ్యంలో ఫర్దర్ కోర్స్ ఆఫ్ యాక్షన్ గురించి న్యాయవాదులతో చర్చిస్తున్నారు.రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు.. రేవంత్ ప్రభుత్వం కేవలం డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా కేటీఆర్ పై ఈ అక్రమ కేసు నమోదు చేసింది.వానాకాలం రైతుబంధు ఎగ్గొట్టి, యాసంగిలో కూడా ఎకరాకు 15 వేలు ఇస్తామని చెప్పి, 6 వేలు మాత్రమే ఇస్తాననడంతో ప్రజల్లో ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్నది. ఏడాది పాలన తర్వాత కూడా ఈ ముఖ్యమంత్రి ఫెయిల్యూర్ సీఎం అని ఈ ప్రభుత్వం ఫెయిల్ అయిందని అన్ని సర్వే రిపోర్టుల్లో తెలియవస్తున్నది. దీంతో అక్రమ కేసు పెట్టి ప్రజల్ని డైవర్ట్ చేసేందుకు సీఎం రేవంత్ ప్రయత్నిస్తున్నాడుసీఎం రేవంత్ మాలాంటి నాయకులపై కూడా ఇలాంటి అక్రమ కేసులెన్నో పెడతాడు.ఎన్ని కేసులు పెట్టినా, బీఆర్ఎస్ పోరాటం ఆగదు, ఆ కేసులను ఎదుర్కోవడానికి మేం సిద్ధంగా ఉన్నాం అని ఆయన అన్నారు.మాకు తెలంగాణ ప్రజలు ముఖ్యం, ఈ రాష్ట్రం ముఖ్యం. అని అన్నారు.ఎన్నో పోరాటాలతో, త్యాగాలతో తెలంగాణ తెచ్చుకున్నాం అన్నారు.

తెలంగాణ అభివృద్ధి చెందడం, ప్రజల సంక్షేమం బీఆర్ఎస్ లక్ష్యం అని అన్నారు.మీరు మా మీద ఎన్ని కేసులు పెట్టినా, మేం ప్రశ్నిస్తూనే ఉంటాం.ఆరు గ్యారెంటీలు అమలు చేసేదాకా నీ ప్రభుత్వాన్ని, నిన్ను ఎట్టి పరిస్థితుల్లో వదిలి పెట్టేది లేదని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

బ్లాక్ మెయిల్ రాజకీయాలతోనో, అక్రమ కేసులతోనో, అరెస్టులతోనే తన ప్రభుత్వ తప్పిదాలను కప్పి పుచ్చుకుంటానని, ప్రతిపక్షాన్ని బలహీన పరుస్తానని అనుకుంటున్నాడు.కానీ, మేం బలంగా పోరాడుతం తప్ప, ఎట్టి పరిస్థితుల్లో నీ అక్రమాలను గానీ, నీ ఆరు గ్యారెంటీల అమలుపై ప్రశ్నించడం ఆపబోంఇవాళ హైకోర్టు తీర్పులో.. కేటీఆర్ పై విచారణ కొనసాగించాలని మాత్రమే చెప్పింది. ్ఇది అక్రమ కేసు, దీన్ని నిలుపుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన మేం కోర్టుకు వెళ్లినంకోర్టు ఈ కేసును నిర్ధారించలేదు, తప్పు జరిగిందని చెప్పలేదు, శిక్ష వేయలేదు. కేవలం విచారణ కొనసాగించడానికి మాత్రమే ఈరోజు కోర్టు అనుమతించింది. ముందు నుంచీ కేటీఆర్ విచారణకు సహకరిస్తానని చెబుతున్నారు. ఎందుకంటే మేం తప్పు చేయలేదు, అసలు అవినీతే జరగలేదు.

రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి ఒక్క రూపాయి కూడా గ్రీన్ కో కంపెనీకి చెల్లించలేదు.రేవంత్ రెడ్డి సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన మూడోరోజే ఆ కంపెనీ ప్రతినిధులు కలిస్తే మాట్లాడారు. ఆ విషయాన్ని మీరు ఎందుకు బయట పెట్టలేదు? దాన్ని మేం బయటపెట్టినం. ఏడాది తర్వాత కేసులు ఎందుకు పెడుతున్నారు? కటీఆర్ ఏడాదిగా మీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాడు, తప్పిదాలను బయటపెడుతున్నాడు. మీ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతున్నడు గనుక, ఏడాది తర్వాత దాన్ని బయటపెట్టినవ్రైతు భరోసా సాగు భూములకే ఇస్తం, ఆరు వేలే ఇస్తం అనడంతో ప్రజల్లో చర్చ జరుగుతున్నది. ఆ చర్చ చూశాక, ప్రభుత్వం మీద వ్యతిరేకత రాకుండా ఇలాంటి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నరు సీఎం రేవంత్.

అయినా మాకు న్యాయస్థానాలపై గౌరవం ఉన్నది. చట్టం మీద గౌరవం ఉంది. తప్పకుండా మేం కేసు విచారణకు సహకరిస్తం. మొన్న కూడా కేటీఆర్ ఏసీబీ ఆఫీసుకు వెళ్లారు.్ఎక్స్ టెన్షన్ అడగలేదు, టైమ్ కూడా అడగలేదు. మేం తప్పు చేయలేదు గనుకనే ధైర్యంగా విచారణను ఎదుర్కొంటం.ఈ ప్రభుత్వం తీరు బాగాలేదు గనుక, న్యాయవాదులతో వెళతా అని మాత్రమే కేటీఆర్ అన్నారు. దాదాపు 45 నిమిషాలు రోడ్డు మీద నిలబెట్టినా కూడా ఓపిగ్గా ఏసీబీ ఆఫీసు ముందు కేటీఆర్ నిలబడ్డారు. అవినీతే జరగలేదు. ప్రభుత్వ ఖజానా నుండి ఒక్క రూపాయి కూడా పోకుండా అవినీతి అని ఎట్లా అంటారు?తెలంగాణ ప్రయోజనలా కోసం, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచడానికి కేటీఆర్ ఈ కార్ రేసింగ్ హైదరాబాద్ తీసుకొచ్చారు. ప్రపంచం మెచ్చుకున్నది, దేశం మెచ్చుకున్నది. మిగతా రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఇది మా రాష్ట్రానికి వస్తే బాగుండు అనుకొని పోటీ పడ్డరు.దీన్ని కేటీఆర్ ఒప్పించి, మెప్పించి మన రాష్ట్రానికి బ్రాండ్ ఇమేజ్ పెంచే ప్రయత్నం చేశారు. అంతే తప్ప ఈ కార్ రేసింగులో ఎక్కడా అవినీతి జరగలేదు. ఇది కక్ష సాధింపు మాత్రమే. సీఎం రేవంత్ ఎన్నిరకాల ప్రయత్నాలు చేసినా మా పోరాటం ఆగదు, మా లక్ష్యం తెలంగాణ ప్రజల సంక్షేమం. మా లక్ష్యం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ పదేళ్లలో చేసిన అభివృద్ధి కొనసాగడమే మా లక్ష్యం.మేం అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా మేం తెలంగాణ ప్రజల పక్షం. తెలంగాణ ప్రజల పక్షాన మేం నిరంతరం పోరాటం చేస్తాం. రాష్ట్ర ప్రయోజనాల కోసమే బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేసింది వంద కేసులు పెట్టినా పార్టీ కలసికట్టుగా వీటిని ఎదుర్కొంటుంది.

రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలు అమలు చేసేదాకా ప్రశ్నిస్తూనే ఉంటాంకేటీఆర్ కూడా సంపూర్ణ విశ్వాసంతోనే ఉన్నారు. ఇది కుట్రపూరితమైన కేసుఈ కేసులో తప్పు జరగలేదు గనుక, కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటికి వస్తారు.మాకు అధికారుల మీద, న్యాయస్థానాల మీద పూర్తి విశ్వాసం ఉన్నది. సీఎం రేవంత్ మీద మాకు విశ్వాసం లేదు. సోషల్ మీడియాలో కాంగ్రెస్ నాయకులు హైకోర్టు తీర్పుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు.గోబెల్స్ ప్రచారం చేస్తున్నవారు మానుకుంటే మంచిది.ఇదొక తుఫైల్ కేసు. ఇందులో ఎలాంటి అవినీతి జరగలేదు,గనుక బయటకు రాదు.9వ తేదీన విచారణకు కేటీఆర్ వెళతారు, విచారణకు సహకరిస్తారు. అక్రమ అరెస్టులకు భయపడం.సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమంలో ఆంధ్రా పాలకుల మీద చిచ్చర పిడుగుల్లా పోరాడిన చరిత్ర బీఆర్ఎస్ నాయకులకున్నది. గతంలోనే మేమంతా అరెస్టయ్యాం. తెలంగాణ పోరాటంలో కేటీఆర్ గారు అరెస్టై వరంగల్ జైల్లో పడ్డారు. ఏం జరిగింది? తెలంగాణ రాష్ట్రం వచ్చింది. ఈ రాష్ట్రానికి మేలు జరిగిందన్నారు

# జిల్లా స్థాయి జీవశాస్త్ర టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతుల ప్రదానం

**సత్యమేవ జయతే:మెదక్** మెదక్ ప్రభుత్వ స్థానిక నూతన ఉన్నత పాఠశాల నందు తెలంగా బయోసైన్స్ ఫోరం మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాస్థాయి ఉర్దూ మీడియం విభాగంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ బయోసైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు దొంతి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞాన శాస్త్రము, జీవశాస్త్రం పట్ల అత్యధిక శ్రద్ధ కనబరచాలని, జీవశాస్త్ర అంశాలను జీవితంలో అన్వ యించుకొని, సుస్థిర అభివృద్ధిలో భాగస్వామ్యులు అయ్యి, ప్రగతి కి తోడ్పాడాలని కోరారు.అప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగగలరని అన్నారు. విద్యార్థులు పాఠశాల స్థా యి నుంచి భవిష్యత్తులో మన జీవితాలను సులభతరం చేసే విధంగా నూతన ఆవిష్కరణల వైపుకు ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు.అప్పుడే ప్రభుత్వ పాఠశాలల నుండి భావిశాస్త్రవేత్తలు తయారవుతారని అన్నారు.అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతల వివరాలను జిల్లా సిఎంఓ, ఏఎస్ఓ విడుదల చేసి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, మెరుగు నరేందర్,జిల్లా సిఎంఓ సతీష్ కుమార్,సమగ్ర శిక్ష ఏఎస్ఓ నవీన్ కుమార్,కోశాధికారి రమణ కుమార్,జిల్లా బాద్యులు నసిరద్దీన్ ,ప్రశాంతి, పాఠశాల ఇన్చార్జ్ హెడ్మాస్టర్ అస్మ షాహిన్ తదితరులు పాల్గొన్నారు.

**విజేతల వివరాలు**



మెదక్ జిల్లాస్థాయి బయో సైన్స్ టాలెంట్ టెస్ట్ ఉర్దూ విభాగంలో లో విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపిక చేయబడ్డ విద్యార్థుల వివరాలు. ఉర్దూ మీడియం విభాగంలో ప్రథమ స్థానం జరీన్ ( జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, నర్సాపూర్ , ద్వితీయ స్థానం జోయా తబస్సుమ్ ( ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, మెదక్ ఎంపిక కావడం జరిగింది

# భావి తరాలకు ఆదర్శం ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్

### విశ్వామిత్ర చౌహాన్ తో కలిసి మొక్కను నాటిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, సీఐ రాయల వెంకటేశ్వర్లు

**సత్యమేవ జయతే-కొత్తగూడెం** గత 2 సంవత్సరాలుగా మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు కృషి చేస్తున్న చిన్నారి మూడు విశ్వామిత్ర చౌహన్ టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, సీఐ రాయల వెంకటేశ్వర్లు లతో కలిసి లక్ష్మిదేవిపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ చిన్న వయసులోనే మొక్కలు నాటడం అభినందనీయమని ప్రస్తుతం మారుతున్న కాలంలో చెట్లను పెంచే ఆవశ్యకత ఎంతైనా ఉందని పరిశ్రమలు బాగా పెరుగుతున్నందున అందులో నుండి వచ్చే పొగ వలన కాలుష్యం జరగకుండా ఓజోన్ పొర దెబ్బతినకుండా ప్రతి ఒక్కరూ చిన్నారి విశ్వామిత్ర చౌహన్ ను ఆదర్శంగా తీసుకొని మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ మన అందరి రక్షణ అని అన్నారు. భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే ఆస్థి ఆరోగ్యవంతమైన సమాజమని అవి చెట్ల పెంపకం వలనే జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ టౌన్ అధ్యక్షులు జయప్రకాశ్, బొబ్బల వెంకట్ యాదవ్, బొల్లం ఉదయ్ కుమార్ యాదవ్, వీరబాబు, సాగర్, బొబ్బల గణేష్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలి



**కాంట్రాక్ట్ ఉద్యోగుల అన్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి**

**రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడాలి**

**కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్**

**సత్యమేవ జయతే - సంగారెడ్డి బ్యూరో :** కాంట్రాక్ట్ ఉద్యోగుల సమ్మె కెవిపిఎస్ సంపూర్ణ మద్దతుసమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడాలని డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా బృందం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో విద్యా శాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులు సమ్మెకు సంఘీభావ మద్దతు తెలిపినారు

ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ విద్యాశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు గత 31 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 వెల మంది సమ్మె చేస్తున్న ప్రభుత్వం మాత్రం పట్టినట్టుగా వివరిస్తుందని అన్నారు కాంట్రాక్టు ఉద్యోగులపట్ల నిర్లక్ష్య వైఖరి విడాలని వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఉద్యోగులు అడుగుతున్న డిమాండ్లు వంతమ్మ కోరికలు కావని గత 20 ఏళ్ల నుండి పనిచేస్తున్నారు. కాబట్టి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు పర్మినెంట్ చేసేవరకు పే స్కేల్ ఇవ్వాలని ప్రమాద బీమా 10 లక్షలు ఆరోగ్య బీమా 10 లక్షలు పదవి విరమణ 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్లు న్యాయమైనవే అన్నారు ఉద్యోగులంతా ఐక్యంగా పోరాడితేనే డిమాండ్లు నెరవేర్తాయని అందుకు సిద్ధపడి పోరాటం చేయాలని అన్నారు ఉద్యోగుల పోరాటానికి కెవిపిఎస్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరు శివకుమార్ జిల్లా సహాయ కార్యదర్శులు ప్రవీణ్, రాజు జిల్లా కమిటీ సభ్యులు నరేష్ సుధాకర్ శ్రీకాంత్ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణం సిఐటియు జిల్లా నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు..

# ఫార్ములా ఈ రేస్ కేసులో పస లేదు

**- తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి అక్రమ కేసులతో డ్రామాలు**

**- ప్రతిపక్షాలను ఇబ్బంది పెట్టడం పక్కనపెట్టి పాలనపై దృష్టి పెట్టాలి**

**కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమ కేసులకు భయపడేది లేదు**

**ప్రజా కోర్టులో కాంగ్రెస్ ప్రభుత్వానికి శిక్ష తప్పదు**

**పార్లమెంటు చట్టం చేసిన ఎన్నికల బాండ్ల సేకరణ తప్పెలా అవుతుంది**

**ఎన్నికల బాండ్లు సేకరించిన కాంగ్రెస్, బిజెపిపై కూడా కేసులు నమోదు చేయాలి**

**- గజ్వేల్ లో విలేకరుల సమావేశంలో ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి**



**సత్యమేవ జయతే : గజ్వేల్ :**ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రశ్నించిన కేటీఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెట్టిన ఫార్ములా ఈ రేసు కేసు లో పసలేదని ఎఫ్డిసి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఫార్ములా ఈ రేస్ తో హైదరాబాద్ పేరును ప్రపంచవ్యాప్తంగా వినిపించేలా చేసిన కేటీఆర్ పై అక్రమ కేసులు పెట్టడం, అరెస్టులతో బెదిరించడం చాలా దురదృష్టకరమని అన్నారు. ఏసీబీ విచారణకు తన న్యాయవాదితో వెళ్లిన బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను అడ్డుకోవడం రాజ్యాంగాన్ని కాలరాయడమేనన్నారు. అక్రమ కేసులతో ప్రతిపక్షాల మనో ధైర్యాన్ని దెబ్బతీసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రయత్నించడం మానుకొని, పాలనపై దృష్టి పెట్టాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడంతోపాటు, సమస్యలను కూడా పరిష్కరించడం లేదని ఆరోపించారు. రైతులు రైతు భరోసా, ప్రజలు సంక్షేమ పథకాలను గుర్తు చేసుకోకుండా డైవర్షన్ రాజకీయాలను చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి సర్కార్ పాలనపై దృష్టి పెట్టి 6 గ్యారంటీలో అమలను చేయాలని ప్రతాపరెడ్డి హితవు పలికారు.కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమ కేసులకు భయపడేది లేదని, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై నమోదు చేసిన అక్రమ కేసులతో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా కోర్టులో శిక్ష తప్పదని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి ఆఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలు కోసం యుద్ధాన్ని ప్రకటించిన కేటీఆర్ పై కక్షతోనే కేసులు బనాయిస్తున్నట్లు విమర్శించారు. ప్రజల పక్షాన గొ%శీ%తెత్తుతున్న ప్రతిపక్ష పార్టీలు లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి కక్ష తీర్చుకుంటున్నట్లు ఉందని అన్నారు. ఫార్ములా ఈ కారు రేసింగ్ ప్రపంచ దేశాల్లో హైదరాబాద్ కు మంచి పేరు తెచ్చిపెట్టగా, కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతూ నిధుల మళ్లింపు, ఎన్నికల బాండ్ల పేరిట కేటీఆర్ పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపించారు. అయితే ఎన్నికల బాండ్ల పేరిట నిధులు సమీకరించుకోవచ్చని పార్లమెంట్ సాక్షిగా చట్టం తేగా, 2022లో జరిగిన ఈ అంశాన్ని ప్రస్తుతం తెరపైకి తెస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా కార్ ఈ రేసింగ్ 2023లో జరగగా, కేవలం కెసిఆర్ కుటుంబం లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి కుట్రలు పన్నుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్, రైతు భరోసా, పంట రుణమాఫీ తదితర అంశాలపై బీఆర్ఎస్ పోరాటం చేస్తుండగా, అక్రమ కేసులతో భయపడకుండా ఆందోళనలు మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల బాండ్లు సేకరించిన కాంగ్రెస్, బిజెపిలపై కూడా కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజల హక్కుల సాధనలో ముందుండి పోరాటం చేస్తామని, ఇందుకోసం ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తామని వివరించారు.

# అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులది: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.

**తహసిల్దార్ లు, ఆర్డీవోలు, ప్రత్యేక అధికారులులతో కలెక్టర్ సమీక్ష.**

**గ్రామాలలో రెవెన్యూ అధికారులు పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరిగేట్లు చూడాలి.**

**ఎఅర్హులైన నిరుపేదలు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు .**

**ఎఫిర్యాదులు రాకకుండా గ్రామ సభల్లో చర్చించి లబ్ధిదారుల ఎంపిక చేయాలి.**




**సత్యమేవ జయతే -సంగారెడ్డి** కొల్లూరు తెల్లాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో బస్తీ దావఖానా, అంగన్వాడి కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాలల ఏర్పాటు చేయాలి.సంగారెడ్డి, జనవరి 07:- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో రెవెన్యూఅధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని వచ్చిన దరఖాస్తులను వ్యక్తిగతవిచారణ జరిపి,గ్రామసభలలో చర్చించిలబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు.మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఆర్డీవోలు తహసిల్దార్లు ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలతో, జిల్లాలో ఎక్కడ కూడా ఇండ్లు ఉన్న లబ్ధిదారులు ఇచ్చారు, లేని వారికి ఇవ్వలేదు, అన్న ఫిర్యాదు రాకుండా అధికారులు

పారదర్శకంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ అధికారుల విచారణ అనంతరం గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు ఇందిర మహిళలకు లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో పెండింగ్ ఉన్న వాటిని, గ్రామాల్లో లేని వారిని గ్రామాలకు పిలిపించి వారి వివరాలు సేకరించి సర్వే పూర్తయి ఎలా అధికారులుచూడాలన్నారు. జిల్లాలోని కొల్లూరు ,తెల్లాపూర్ లలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అంగన్వాడి కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేసేలా జిల్లా వైద్యాధికారి, జిల్లా విద్యాధికారి, డిడబ్ల్యువోలు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు అందజేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణాలు లబ్ధిదారులతో చర్చించి ఇందిరమ్మ ఇండ్ల కింద బదిలీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొల్లూరు తెల్లాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో సొసైటీల ఏర్పాటు కోసం సహకార శాఖ అధికారులతో చర్యలు చేపట్టాలని అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన ఇండ్లు లబ్ధిదారులకు అందజేసేలా అధికారులు అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు . డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్,హౌసింగ్ పీడీ. చలపతి, మండల ప్రత్యేక అధికారులు, తాసిల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, కాంట్రాక్టులు, తదితరులు పాల్గొన్నారు.

**జాబ్ మేళాను విజయవంతం చేసిన రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క గారికి జిల్లా అధికారిక యంత్రాంగానికి నిరుద్యోగ యువతీ యువకులకు కృతజ్ఞతలు తెలుపుతూ**

**-చింత క్రాంతిగోవిందరావుపేట మండల యూత్ అధ్యక్షులు**



**సత్యమేవ జయతే -ములుగు** మంగళవారం ములుగు జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగ యువతీ యువకుల కోసం తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క గారి చొరవతో ఈజీ ఎం ఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాలో వివిధ పట్టణల నుండి వచ్చిన కంపెనీలకు,జిల్లా అధికార యంత్రాంగానికి,అనేక గ్రామాలనుండి తండోప తండాలుగా తరలివచ్చిన నిరుద్యోగ యువతీ యువకులు వారి వారి విద్యార్హతకు సంబంధించిన ఉద్యోగాలలో చేరి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

## దవాఖానలో మందుల కుంభకోణం..

## ఎమ్మెల్యే తనిఖీల్లో బయటపడ్డ వైనం



**సత్యమేవ జయతే - నిజామాబాద్** నిరుపేదలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడానికి ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాలో రోగులు రాకున్నా వచ్చినట్టు వైద్య సేవలతో పాటు మందులు అందజేసినట్టు రికార్డులో నమోదు చేసిన ఘటన నిజామాబాద్ జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. దవాఖానకు రోగులు రాకున్నా ఇతరుల పేర్లు తప్పుగా రికార్డులో నమోదు చేసి మందులు స్వాహా చేస్తున్న తతంగం ఎమ్మెల్యే ఆకస్మికంగా బస్తీ దవాఖాన తనిఖీ చేయడంతో వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ నగరంలోని 34వ డివిజన్ లోని మిర్చి కాంపౌండ్ లోని బస్తీ దవాఖానాను మంగళవారం అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూరనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా బస్తీ దవాఖానలోని రికార్డులో ఓపీ సేవలను ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రతిరోజు సుమారు 80మంది రోగులకు వైద్య సేవలు అందజేయడంతో పాటు మందులు అందజేసినట్టు రికార్డులు నమోదు చేశారు. రికార్డులో నమోదు చేసిన రోగులకు స్వయంగా ఎమ్మెల్యే ఫోన్ చేయగా మే ము నిజామాబాద్ ప్రాంతా నికి చెందిన వారము కాదని చెప్పడంతో ఎమ్మెల్యే కంగుతిన్నారు. ఈ ఘటనపై బస్తీ దవాఖాన వైద్యురాలిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.
రోగులు రాకుండా వచ్చినట్టు తప్పుగా రికార్డు నమోదు చేయడమే కాకుం డా ఆసుపత్రికి వచ్చిన రోగులను పట్టించుకోక పోవ డం ఏమిటి అని ప్రశ్నించారు. బస్తీ దవఖానలో విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్వయంగా ఎమ్మెల్యే డీఎంహెచ్ఓ కు ఫోన్ లో ఆదేశించారు. ఈ ఘటనపై పూర్తి విచారణ చేపట్టి జిల్లా వైద్య ఆరో గ్యశాఖ అధికారి ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాల్సిందే మరి.

**ఓం నారాయణ అక్రమించుకున్న ప్రభుత్వ భూమినీ తక్షణమే సర్వే చేయాలి.........!**

**- లంబాడి హక్కుల పోరాట సంఘం (ఎల్ హెచ్ పీఎస్) రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్.........**

**- మహబూబాద్ రెవెన్యూ డివిజన్ అపిసర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసిన ఎల్ హెచ్ పీఎస్ బృందం...........!**

**స్పందించిన RDO - చర్యల కోసం రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు......**



**సత్యమేవ జయతే : మహబూబాబాద్ : మహబూబాబాద్ 7 జనవరి 2025.......!** - మానుకోట పట్టణంలోని 107 సర్వే నెంబర్లో 1-34 గుంటల ప్రభుత్వ భూమిని దర్జాగా అక్రమించుకొని షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించుకొని నెలకు కోటి రూపాయలు కిరాయి తీసుకుంటూ ప్రభుత్వాదాయానికి గండి కొడుతున్న అతనిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసు నమోదు చేయాలని లంబాడి హక్కుల పోరాట సంఘం ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ %=ఙా% గారికి విన్నవించారు.. అనంతరం %=ఙా% గారికి ఎల్ హెచ్ పీఎస్ జిల్లా బృందం పుష్పగుచ్చం అందజేశారు.. ఈ సందర్భంగా భీమా నాయక్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ప్రభుత్వ భూములను ప్రభుత్వానికి అప్పజెప్పాలని, కబ్జాదారులను జైలుకు పంపాలని అన్నారు.....ప్రభుత్వం తక్షణమే స్పందించి అతనిపై చర్యలు తీసుకొని భూమిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు...... ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పీఎస్ జిల్లా ప్రధాన సలహాదారుడు విష్ణు నాయక్, ఎల్ఎస్ఓ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ నాయక్, డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మంగీలాల్ నాయక్, వికలాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాందాస్ నాయక్, కార్యదర్శి బాలు నాయక్, కురవి మండల అధ్యక్షులు శ్రీను నాయక్,బయ్యారం మండల అధ్యక్షులు చంద్రశేఖర్ నాయక్,గార్ల మండల ఇన్చార్జి రమేష్ నాయక్ లు పాల్గొన్నారు.....

## ఎడిటోరియల్

# 'మాగా' × వీసాల

# అడకత్తెరలో ట్రంప్




అమెరికాలో 1958లో కేవలం 12,000 మంది మాత్రమే ప్రవాస భారతీయులు ఉండేవారు. రానురాను వారి ప్రాముఖ్యత పెరిగి ఇప్పుడు అమెరికా మొత్తం జనాభాలో 1.5% వరకు ప్రవాస భారతీయులు ఉనికిని పొందడం విశేషం. సిఇఒలుగా, సైంటిస్టులుగా, ఆస్ట్రోనాట్లుగా, విధానపర నిర్ణేతలుగా, చట్టసభ సభ్యులుగా ఇలా అనేక రంగాల్లో ప్రవాస భారతీయులు విస్తరిస్తుండటంతో అమెరికాలో పుట్టి పెరిగిన అసలైన అమెరికన్లకు దక్కవలసిన ఉద్యోగాలు, పదవులు ప్రవాసీయులకే దక్కుతున్నాయన్న అపోహలు మొదలవుతున్నాయి. ఇది చివరకు హెచ్1బి వీసాలపై ప్రభావం చూపిస్తోంది. మేక్ ఎగైన్ గ్రేట్ అమెరికా (అమెరికాను గొప్పగా తీర్చిదిద్దు) 'మాగా' నినాదంతో రెండోసారి విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్‌కు హెచ్1బి వీసాల వివాదం అగ్నిపరీక్షగా మారింది.

ప్రవాసీయుడైన ఎలాన్ మస్క్‌కు పెద్ద పీట వేయడం వివాదాస్పదమవుతోంది.ఇది మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ (మాగా) అన్న ట్రంప్ ప్రధాన నినాదానికి తూట్లు పొడుస్తోంది. న్యూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీసియెన్సీ(డిఒజిఇ) అధినేతగా ఎలాన్‌మస్క్, ఎఫ్‌బిఐ డైరెక్టర్‌గా కాష్ పటేల్, పౌరహక్కుల సహాయ అటార్నీ జనరల్‌గా హర్మీత్ కె థిల్లాన్, జాతీయ ఆరోగ్య సంస్థ డైరెక్టర్‌గా డాక్టర్ జయభట్టాచార్య, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సీనియర్ పాలసీ అడ్వైజర్ శ్రీరామ్ క్రిష్ణన్‌తో పాటు వివేక్ రామస్వామి వంటి భారతీయ మూలాలున్న ఆరుగురిని ట్రంప్ తన యంత్రాంగంలో కీలక స్థానాల్లో నియమించారు. ఇది 'మాగా' నినాదానికి విరుద్ధమని వలసవాద, ఇస్లామిక్ వ్యతిరేక ఉద్యమ నేత లారా లూమెర్ ధ్వజమెత్తుతున్నారు.ట్రంప్ నియమించిన వారిలో శ్రీరామ్ క్రిష్ణన్ చెన్నైకు చెందినవారు. ఇండియా ఫస్ట్ అన్న నినాదానికి ఆయన కట్టుబడి ఉన్నారని, ఇది 'అమెరికా ఫస్ట్' అన్న లక్ష్యానికి వ్యతిరేకమని లారా లూమెర్ ఆగ్రహిస్తున్నారు. అయితే హెచ్1బి వీసాల్లో 70% భారతీయు లే పొందుతున్నారని, వీరంతా భారత్ నుంచి వచ్చే మూడో ప్రపంచ ఆక్రమణదారులని లూమెర్ ఆరోపిస్తున్నారు. హెచ్1బి వీసాదారుల్ని కాంట్రాక్టుగా తీసుకోవడంలో ఎలాంటి ప్రత్యేక నైపుణ్య ప్రమాణాలు కనిపించడం లేదని వ్యాఖ్యానిస్తున్నారు. పైగా ఏటా వారికి 80 వేల డాలర్ల నుంచి 1,20,000 డాలర్ల వరకు చెల్లించుకోవలసి వస్తోందని నిలదీస్తున్నారు. ఈ వాదాన్ని వివేక్ రామస్వామి, ఎలాన్ మస్క్ తదితరులు తిప్పికొడుతున్నారు.వాస్తవానికి ఎలాన్ మస్క్ దక్షిణాఫ్రికా నుంచి అమెరికాకు హెచ్1బి వీసా పైనే వచ్చారు. విదేశీ ప్రతిభతో అమెరికా ప్రయోజనం పొందుతుంది తప్ప అమెరికా వాసుల ప్రయోజనాలకు, హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లదని మస్క్, రామస్వామి తమ వాదన వినిపిస్తున్నారు. చేతిలోపైసా లేకుండా అమెరికాకు వలస వచ్చిన గొప్ప ఇంజినీర్ నికోలా టెస్లా స్ఫూర్తితోనే తన కారుకు టెస్లా అని పేరు పెట్టినట్టు మస్క్ గొప్పగా చెప్పుకున్నారు. అమెరికాలో విద్యుత్ విప్లవానికి నికోలా టెస్లా మూలకారకుడని మస్క్ ఉదహరించారు. అమెరికాకు సమర్థత కలిగిన ప్రజలు కావాలని తానెల్లప్పుడూ భావిస్తానని, తెలివైనవారు మన దేశానికి రావాలని, ఇదివరకెన్నడూ లేని స్థాయిలో అమెరికాలో ఉద్యోగాలు రాబోతున్నాయని కొత్త సంవత్సరం సందర్భంగా ట్రంప్ మీడియాతో మాట్లాడడం ఈ సందర్భంగా గమనించాల్సిన విషయం. అమెరికా తక్కువ స్థాయిలో నైపుణ్యం గల గ్రాడ్యుయేట్‌లను తయారు చేస్తున్నందున ఇతర దేశాల నుంచి అమెరికాకు వచ్చే నైపుణ్యం గల వారిని దేశంలోకి అనుమతించడానికి హెచ్1బి వీసా ఉపయోగపడుతుందని మస్క్, వివేక్ రామస్వామి కూడా పేర్కొంటున్నారు.ప్రపంచ దేశాల్లో అమెరికా ఎప్పటికీ మొదటి స్థానంలో ఉండాలంటే ఈ ప్రోగ్రాంకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. ప్రత్యేక నిపుణులైన విదేశీయులను మరింత తేలికగా నియమించుకోడానికి అమెరికా కంపెనీలకు అవకాశం కల్పిస్తూ బైడెన్ కార్యవర్గం నిబంధనల్లో మార్పులు చేసింది. ట్రంప్ మొదటిసారి పాలనలో వీసాలపై ఉన్న అభిప్రాయాలకు ఇప్పటి వైఖరికి తేడా కనిపిస్తోంది. 2017లో బై అమెరికన్, హైర్ అమెరికన్ అన్న సిద్ధాంతానికి వత్తాసు పలికారు. ఫలితంగా 2015 నుంచి హెచ్1బి వీసాల మంజూరు మందగించింది. 2020లో అమెరికాలోని సంస్థలు విదేశాల నుంచి ఉద్యోగులు, కార్మికులను తెచ్చుకునే విధానానికి ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ నిలకడ లేని విధానాలతో మాగా (మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్) మద్దతుదారులు హెచ్1బి వీసా అసలు ప్రయోజనాలను తప్పుగా అర్థం చేసుకునే పరిస్థితి ఏర్పడుతోంది.

# బిలియనీర్ల గుప్పెట్లో ప్రజాస్వామ్యం








అదుపులేని సంపదతో ఆధిపత్యం చెలాయిస్తున్న ప్రపంచంలో ప్రజాస్వామ్య వ్యవస్థలు కొదిమంది బిలియనీర్ల ముందు సాగిలపడటం, వారి గుప్పెట్లో 'ఆర్థిక నిరంకుశత్వం' కొనసాగడం ఆందోళన కలిగిస్తున్నది. కేవలం తమ అక్రమ సంపదకు రక్షణ కవచంగా మొత్తం ప్రజాస్వామ్య వ్యవస్థను తమ గుప్పెట్లో చేకించుకుంటున్న కొద్ది మంది బిలియనీర్ల వ్యవహారశైలి నిరంకుశ వ్యవస్థల అధినేతల కన్నా ప్రమాదకరంగా మారుతున్నది. ప్రజాస్వామ్యం, సామ్రాజ్యవాదం కూడలిలో ఒక వ్యక్తి స్థిరంగా న్యాయం, సమానత్వం కోసం తన స్వరం వినిపించగలగడం ఆశ్చర్యకరమే.అమెరికా సెనేట్‌లో తన మూడవ పదవీకాలం గడుపుతూ, అమెరికన్ కాంగ్రెస్ చరిత్రలో ఎక్కువ కాలం పనిచేసిన స్వతంత్ర సెనేటర్ బెర్నీ సాండర్స్ ఆర్థిక అసమానత, రాజకీయ అవినీతికి వ్యతిరేకంగా పోరాటానికి పర్యాయపదంగా నిలుస్తున్నారు.

'చాలా తక్కువ సంఖ్యలో ధనవంతులైన బిలియనీర్లు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఎక్కువ భాగాన్ని కలిగి ఉన్నారు. దానిని నియంత్రిస్తున్నారు' అంటూ ప్రస్తుత పరిణామాలపై ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2020 నుంచి ప్రపంచవ్యాప్తంగా ఐదు బిలియన్ల మంది పేదలుగా మారగా, అదే సమయంలో ప్రపంచంలోని ఐదుగురు ధనవంతులైన బిలియనీర్లు తమ సంపదను రెట్టింపు చేసుకున్నారని ఆయన గుర్తుచేశారు. ఆయన ప్రకారం, ఈ బిలియనీర్లు ప్రతి గంటకు ఊహించలేని రేటుతో %వి%14 మిలియన్ల సంపదను సేకరిస్తున్నారు. ప్రపంచంలోని అత్యంత ధనవంతుడైన ఎలోన్ మస్క్, కొన్ని నెలల్లోనే తన సంపదకు గత అమెరికా ఎన్నికల అనంతరం %వి%120 బిలియన్లను జోడించాడు. సాండర్స్ స్పష్టమైన ఆగ్రహంతో 'ఈ సంపద దొరికిందా?' అని ప్రశ్నించారు. రెండవ ధనవంతుడైన జెఫ్ బెజోస్ కూడా వెనుకబడి లేడు. అదే కాలంలో అతని సంపద %వి%67 బిలియన్లు పెరిగింది.మరో ఆందోళనకర పరిణామం దారుణంగా జరుగుతున్న పన్నుల ఎగవేత. పలు నివేదికలను ఉటంకిస్తూ, కేమన్ దీవులు వంటి ఆఫ్‌షోర్ పన్ను స్వర్గధామాలలో %వి%32 ట్రిలియన్ల వరకు ఇటువంటి సంపన్నులు నిల్వ చేశారని, ఉద్దేశపూర్వకంగా తమ న్యాయమైన పన్నుల వాటాను చెల్లించకుండా తప్పించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. 'వేరే మాటల్లో చెప్పాలంటే, ప్రభుత్వాలకు నిధులు తక్కువగా చేస్తూ, ఈ వ్యక్తులు పన్ను స్వర్గధామాలలో ట్రిలియన్ల కొద్దీ దాచిపెట్టారు' అని సాండర్స్ స్పష్టం చేశారు. 'మా (అమెరికా) ఇటీవలి ఎన్నికలను కొనుగోలు చేయడానికి కేవలం 150 మంది బిలియనీర్ కుటుంబాలు దాదాపు %వి%2 బిలియన్లు ఖర్చు చేశాయి' అని సాండర్స్ తెలిపారు. ఈ సందర్భంగా డొనాల్డ్ ట్రంప్‌కు మద్దతుగా ఎలోన్ మస్క్ %వి%277 మిలియన్లు ఖర్చు చేసిన మొత్తాన్ని సాండర్స్ 'పెట్టుబడి' అని పిలిచారు.

ఇది మస్క్ తన ప్రయోజనాల కోసం చెల్లించిన మొత్తంగా అభివర్ణించారు. రక్షణ కాంట్రాక్టర్లు కూడా ఈ వ్యవస్థలో భాగస్వాములు అని సాండర్స్ ఆరోపించారు. ఎన్నికల చక్రంలో %వి%38 మిలియన్లు ఖర్చు చేసిన ఈ కార్పొరేషన్లు ఇప్పుడు ట్రిలియన్ డాలర్ల సైనిక బడ్జెట్ నుండి ప్రయోజనం పొందేందుకు సిద్ధంగా ఉన్నాయి. సాండర్స్ ప్రకారం, ఈ బడ్జెట్ వ్యర్థాలు, మోసాలతో నిండి ఉంది. ప్రజలకు జవాబుదారీతనం కంటే కొంతమందికి లాభాలకు ప్రాధాన్యత ఇస్తుంది.'ఇది ప్రజాస్వామ్యం కాదు అని సాండర్స్ ప్రకటించారు. ఇది ఒక వ్యక్తి, ఒక ఓటు కాదు. ఇది మనమందరం కలిసి మన భవిష్యత్తును నిర్ణయించుకోవడం కాదు. ఇది ఒక సామ్రాజ్యవాదం అని ఆయన స్పష్టం చేశారు. భారతదేశంలో సైతం పరిస్థితులు అందుకు భిన్నంగా లేవు. మన ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేశామని, మరో రెండు, మూడేళ్ళలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కాబోతుందని ప్రధాని నరేంద్ర మోడీ గర్వంగా చెప్పుకుంటున్నారు. అదే సమయం లో గత ఐదేళ్లుగా 80 కోట్ల మంది పేదలకు రేషన్ బియ్యం ఉచితంగా ఇస్తున్నామని, మరో నాలుగేళు ఇవ్వబోతున్నామని తన ఉదారతను చాటుకుంటున్నారు. అంటే సుమారు 60% మంది ప్రజలు తిండి గింజల కోసం ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడుతున్నట్లు నిస్సిగ్గుగా చెప్పుకుంటున్నారు.నూతన ఆర్థిక సంస్కరణల అనంతరం గనులు వంటి సహజ వనరులు, విమానాశ్రయాలు, ఓడరేవులు వంటి భారీ మౌలిక సదుపాయాలు అన్ని కొద్దీ మంది బిలియనీర్ల హస్తగతం అయ్యాయి. కేవలం ఐదు శాతం మంది మాత్రమే తమ సంపదను పలు రెట్లు పెంచుకోగలుగుతున్నారు. కానీ సుమారు 80% మంది ప్రజల జీవితాలు అగమ్యగోచరంగా నిలుస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో 1950 తర్వాత సుమారు 70% మంది వరకు వ్యవసాయ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై ఆధారపడుతూ మన జిడిపికి 59% వరకు సమకూరుస్తూ ఉండేవారు. అయితే నేడు వారి శాతం సుమారు 60 శాతం వరకు ఉన్నప్పటికీ వారి ఆదాయం మాత్రం జిడిపిలో 16 శాతానికి మించి లేదు. ఆ 16 శాతంలో కూడా నిఖార్సయిన వ్యవసాయం నుండి అందులో సగం 8% మాత్రమే. అంటే నేడు ప్రధాని చెబుతున్న మన ఆర్థికాభివృద్ధి అంత కొద్ది మందికి మాత్రమే పరిమితమవుతున్నది. అత్యధిక శాతం ప్రజలు దారిద్ర్యంలో మగ్గుతున్నారు.దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో మూడేళ్ళుగా రైతులు తమ డిమాండ్లపై ఆక్రందనలు చేస్తుంటే కనీసం వారితో చర్చలు జరిపేందుకు కూడా మన పాలకులకు తీరిక ఉండటం లేదు. మద్దతు ధరపై స్వయంగా ప్రధాన మంత్రి పార్లమెంట్ సాక్షిగా ఇచ్చినా హామీకి విలువలేకుండా పోయింది. రైతులను తీవ్రవాదులతో పోలుస్తూ ఆర్థిక నేరస్థులకు రాజమర్యాదలు చేస్తున్నారు. ప్రభుత్వ విధానాలను ఆర్థిక నేరస్థులే నిర్ణయించే ఓ విభ్రాంతికరమైన వ్యవస్థలు నేడు ప్రపంచంలో కొనసాగుతున్నాయి. ఇటువంటి పరిస్థితులు నేడు ప్రపంచంలో ప్రజాస్వామ్య వ్యవస్థల మనుగడను సవాల్ చేస్తున్నాయి. తాజాగా అమెరికాలో జరిగిన అధ్యక్ష ఎన్నికలను చూస్తే ప్రజాస్వామ్య వ్యవస్థపై అక్కడి యువతలో విశ్వాసం సన్నగిల్లుతున్న ఆందోళనకర పరిస్థితులు వెల్లడి అవుతున్నాయి. ప్రపంచంలో ప్రజాస్వామ్య దేశాలకు అండగా నిలబడుతూ వస్తున్న అమెరికా నేడు అన్ని దేశాలలోని 'నిషేధిత' ఉగ్రవాద, తీవ్రవాద, వేర్పాటువాద నేతలకు స్వర్గంగా మారుతుంది.అక్కడి విశ్వవిద్యాలయాలలో వారు బహిరంగంగా కార్యకలాపాలు జరుపుతున్నారు. పైగా హింసాయుత చర్యలకు దిగుతున్నారు. డెమొక్రాటిక్ అభ్యర్థి ఓటమికి ఇటువంటి పరిస్థితులే ప్రధాన కారణంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఒకప్పుడు ప్రజాస్వామ్య వ్యవస్థలకు గట్టి మద్దతుదారునిగా నిలబడిన అమెరికా ఇప్పుడు నిరంకుశ వ్యవస్థలను సహించ గలగడమో లేదా అవసరమైతే మద్దతు ఇచ్చేందుకు సిద్ధపడటంలో చేయగలుగుతుంది. దురదృష్టవశాత్తు బైడెన్ పరిపాలన యుద్ధనేరాలకు ఇజ్రాయెల్‌ను జవాబుదారీగా చేయడం లో విఫలం కావడంతోపాటు ఆర్థిక రంగంలో సాధించిన విజయాలను సగటు అమెరికా ఓటరుకు స్పష్టమైన ప్రయోజనాలుగా అనువదించడంలో స్పష్టమైన అసమర్థత కారణంగా డెమొక్రాట్ల పాలనపై భ్రమను మరింత తీవ్రతరం చేశాయి. ట్రంప్ స్పష్టంగా జాత్యహంకార, స్త్రీ ద్వేషపూరిత, 'అమెరికా ఫస్ట్' వాక్చాతుర్యంపై దృష్టి సారించారు. 2020 ఎన్నికలలో పోలింగ్ శాతం అంత ఎక్కువగా లేనప్పటికీ, 2024 పోల్స్‌లో ట్రంప్ వాషింగ్టన్ డిసితో సహా దాదాపు 50 రాష్ట్రాలలో ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌పై గణనీయమైన శాతం ఓట్లను సాధించారు. అమెరికాలో ప్రజాస్వామ్యంపై విశ్వాసం క్షీణించడం, అంతర్జాతీయ వ్యవహారాలలో ట్రంప్ నేతృత్వంలో వాషింగ్టన్ నిష్క్రమణ ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామ్య దేశాలపై పడే అవకాశం ఉంది.

'అమెరికాలో ప్రజాస్వామ్య సూత్రాలపై బలహీనమైన నమ్మకం ప్రపంచవ్యాప్తంగా నిరంకుశ పాలనలకు ధైర్యంగా మారుస్తుంది. ముఖ్యంగా ఆసియాలో ప్రజాస్వామ్య సంస్థల స్థిరత్వాన్ని సవాలు చేస్తోంది. ఆసియా దేశాలు అభివృద్ధి చెందుతున్న ప్రపంచ శక్తి గతిశీలత, చైనా ప్రభావం పెరుగుతుండడంతో, బలమైన అమెరికా నాయకత్వం అదృశ్యమయ్యే బలమైన సంభావ్యత ప్రజాస్వామ్య పథాలకు ప్రమాదకరమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది' అని ప్రముఖ మానవ హక్కుల, ప్రజా స్వామ్య ఉద్యమ నాయకురాలు సూ సన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో రక్షణ వ్యయం తగ్గించాలనే విధానాన్ని ట్రంప్ ప్రకటించడంతో తైవాన్, దక్షిణ కొరియాలతో అమెరికా సంబంధాలు ఆందోళనకరంగా మారే అవకాశాలు ఉన్నాయి. చైనా- అమెరికాల మధ్య సమన్వయ వేదికగా ఉంటూ వస్తున్న ఆసియన్ ఇప్పుడు చైనా వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. దక్షిణాసియాలో, ప్రజాస్వామ్యం, మానవ హక్కుల పట్ల ట్రంప్ ప్రదర్శించే నిర్లక్ష్యం అఫ్ఘానిస్తాన్‌లో తాలిబన్లకు ధైర్యం ఇస్తుంది. ఇటీవల దారుణమైన పాలన మార్పును సాధించిన బంగ్లాదేశ్ వంటి దేశాలకు సవాళ్లను కలిగిస్తుంది. ఆర్థికంగా, ముఖ్యంగా పాకిస్తాన్‌లో చైనా ప్రభావాన్ని నిరోధించడంపై ట్రంప్ దృష్టి భారత దేశానికి ప్రయోజనం చేకూర్చవచ్చు.

# గిగ్ వర్కర్లను పట్టించుకునేదెవరు?




గిగ్ వర్కర్లు అంటే వివిధ ప్లాట్ఫారమ్ల ద్వారా తాత్కాలిక,సౌకర్యవంతమైన ఉద్యోగాలలో పనిచేసే వ్యక్తులు. సాంప్రదాయ ఉద్యోగులుగా పరిగణించబడరు. గ్రిగ్ కార్మికులు సాంప్రదాయ యజమాని, ఉద్యోగి సంబంధాల వెలుపల పనిచేసే స్వతంత్ర కాంట్రాక్టర్లు. వారు వారి షెడ్యూల్లు మరియు ఆసక్తుల ఆధారంగా ఇతర ఉద్యోగాలు చేస్తారు.ఉదాహరణకు ఉబెర్ మరియు ఒలా కోసం రైడ్-షేరింగ్ డ్రైవర్లు, జొమాటో మరియు స్విగ్గీ కోసం ఫుడ్ డెలివరీ కార్మికులు,గ్రాఫిక్ డిజైన్ మరియు కంటెంట్ రైటింగ్ వంటి ఫ్రీలాన్స్ సేవలు అందించే వారు,భవన నిర్మాణ కార్మికులు,దినసరి కూలీలు,గృహ సహాయం చేసే కార్మికులు.ఇన్ని విధాలుగా పనిచేస్తారు.ఇది పూర్తిగా ఇంటర్నెట్ ద్వారా నిర్వహించబడుతుంది. వీరికి అస్థిరమైన ఆదాయం, ఉద్యోగ భద్రత లేకపోవడం, ఆరోగ్య బీమా లేదా చెల్లింపు సెలవులు వంటి ప్రయోజనాలకు పరిమిత యాక్సెస్ ఉంటుంది.భారతదేశంలో గిగ్ ఆర్థిక వ్యవస్థ ఉంది.అది వేగంగా విస్తరిస్తోంది.ఉపాధి విధానాల కోసం సాంకేతిక టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు.

గిగ్ కార్మికులు, సాధారణంగా ఇందులో పాల్గొంటారు. స్వల్పకాలిక, సౌకర్యవంతమైన ఉద్యోగాలు,తరచుగా లేకపోవడం,రక్షణ మరియు ప్రయోజనాలు సాంప్రదాయకంగా పూర్తి సమయంతో అనుబంధించబడింది ఉపాధి.కోవిడ్ సమయం లో ఈ మహమ్మారి అనేక సవాళ్లను తెచ్చిపెట్టింది భారతదేశంలోని గిగ్ కార్మికుల కోసం.గిగ్ వర్కర్స్,వీరు ఎక్కువగా స్వల్పకాలిక ఉద్యోగాల పైఆధారపడతారు.రైడ్-షేరింగ్ మరియు ఫుడ్ డెలివరీ వంటివి,ఈ సమయం లో ఆకస్మిక ఆదాయం మరియు ఉద్యోగ నష్టాన్ని ఎదుర్కొన్నారు.డిమాండ్ తగ్గినప్పుడు భద్రత పదునుగా, ప్రయోజనాలు లేకుండా మరియు సాధారణ ఉద్యోగులకు రక్షణ కలిగి స్వతంత్ర కాంట్రాక్టర్లను నియమించుకోవడం వల్ల ఉద్యోగి ప్రయోజన ప్యాకేజీలు, పదవీ విరమణ ప్రణాళికలు మరియు అనారోగ్య సెలవులు వంటివి వుండవు.బతకడానికి కష్టపడుతున్నారు.వీరికి లేబర్ కోడ్ ఉంటుంది.సామాజిక భద్రత, 2020 (ఇకపై 'కోడ్' గా సూచిస్తారు) కలిగి ఉండి 9 కార్మిక చట్టాలను ఒక దానితో కలిపారు.సామాజిక భద్రతను అందరికీ విస్తరించడమే లక్ష్యం.ఉద్యోగులు మరియు కార్మికులు వ్యవస్థీకృత లేదా అసంఘటిత రంగం.ముఖ్యమైన మార్పులలో ఒకటి ఈ కోడ్లో ప్రవేశపెట్టబడింది.కార్మికులను ఇందులో చేర్చారు.కోడ్ యొక్క సెక్షన్ 2(35) ప్రకారం, 'గిగ్‌పనివాడు' అంటే ఒక వ్యక్తి పని చేస్తుంది లేదా అనేది తెలుస్తుంది.పని తో పాటు సంపాదన కుడా ఉంటుంది.చాలా మందికి గిగ్ వర్కర్లు అంటే ఎవరో తెలియదు.గిగ్ వర్కర్లు అంటే బుకింప పని చేసేవారు.స్టాండప్ కమెడియన్లు, రచయితలు ఎవరైనా ఈ కేటగిరీలోకి వస్తారు.స్టాండప్ కమెడియన్లు,రచయితలు ఎవరైనా ఈ కేటగిరీలోకి రావచ్చు.

దేశంలో దాదాపు 1.5 కోట్ల మంది గిగ్ వర్కర్లు ఉన్నారు. బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ విడుదల చేసిన నివేదిక ప్రకారం, దేశంలో గిగ్ వర్కర్ల సంఖ్య షార్ట్ టర్మ్, మిడి టర్మ్లో దాదాపు 24 మిలియన్లు కాగా, లాంగ్టర్మ్లో 90 మిలియన్ గిగ్ వర్కర్లు ఆర్థిక వ్యవస్థలో భాగమవుతారు.భారతదేశంలో మొదటిసారిగా, కొత్తగా ఆమోదించబడిన లేబర్ కోడ్లు అసంఘటిత రంగంలోని కార్మికులతో పాటు గిగ్ మరియు ప్లాట్ఫారమ్ కార్మికులకు సామాజిక భద్రతను అందిస్తాయి.భారతదేశంలో నిరుద్యోగిత తీవ్రమవుతున్న సమయంలో 'గిగ్ ఎకానమీ' అనే మాట తరచూ వినిపిస్తోంది.

చదువుకున్నవారు ఉద్యోగాలు దొరక్క, సరైన ఉపాధి అవకాశాలు లేక సతమతమవుతున్నారు.ఆర్థిక అవసరాల కోసం కొన్ని రోజులు, లేదా రోజులో కొన్ని గంటల సమయం స్విగ్గీ, ర్యాపిడో, వోలా, జోమాటో, అమెజాన్ డెలివరి వరక్స్, ఫుడ్ పాండా, ఉబర్ ఈట్స్ వంటి సర్వీసుల్లో పని చేస్తున్నారు. ఇలాంటి ఉపాధిని కల్పించే ఆర్థిక వ్యవస్థను గిగ్ ఎకానమీ అంటారు. చాలామంది యువత రోజువారి ఖర్చుల కోసం బైక్ రైడర్ వంటి పనులు చేస్తూ ఇన్స్టంట్ మనీ సంపాదిస్తున్నారు.ఇంటర్,డిగ్రీ సెకండియర్ నుంచి ఇలాంటి పని (గిగ్ వర్క్) చేస్తున్నారు.తన ఫ్రీ టైమ్ లో రైడ్స్ చేస్తూ డబ్బులు సంపాదిస్తున్నారు.ఎంటర్టైన్మెంట్ రంగంలో యాక్టర్ లేదా డైరెక్టరుగా స్థిరపడాలనే ఆలోచన. దానికి తగ్గ పనులు చేస్తూనే, మిగిలిన టైమ్ లో రైడర్ గా పని చేస్తున్నారు.రోజువారి అవసరాలకు అప్పటికప్పుడు డబ్బులు కావాలంటే ఎవర్ని అడగలేక, డబ్బులు కావాలనుకున్నప్పుడు యాప్ అన్ చేసుకుని టార్గెట్ పెట్టుకుని డబ్బులు సంపాదిస్తారు.దీనిపైనే జీవితాంతం ఆధారపడాలని అనుకోవడం లేదు.పైగా కాంపిటీషన్ బాగా పెరిగిపోయి,ఆదాయం కూడా పడిపోయింది.దేశంలో గిగ్ ఎకానమీ పెరుగుతోందని నీతి ఆయోగ్ నివేదిక చెప్పింది.ఎప్పుడైనా, ఎక్కడనుంచైనా పని చేసుకునే అవకాశముండటంతో గిగ్ ఎకానమీ అన్ని రంగాల్లో పెరుగుతోందని తెలిపింది.'గిగ్ వర్కర్లు ప్రస్తుతం దేశంలోని వర్క్ ఫోర్సులో 1.5 శాతం మంది ఉన్నారు.ఇది వర్కర్లకు,సంస్థలకు,వి నియోగదారులకు అందరికి ఉపయోగకరంగా ఉంది.ఇందులో తక్కువ వేతనాలు,వర్కర్స్ కి చట్టాలు పెద్దగా లేకపోవడం వంటి సమస్యలున్నాయి. వీటిపై ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.పనిచేస్తున్న కార్మికుల జీవితాలను మెరుగుపరచడానికి ఇంకా అనేక సంస్కరణలు చేయవలసి ఉంది.ఈ సంస్కరణలతో ముందుకు సాగడానికి, కొన్ని షరతులు పాటించాలి.అయితే, మొదటగా, గిగ్ ఎకానమీ కార్మికులను ప్రభావితం చేయడానికి మెరుగైన చట్టపరమైన నిర్మాణం అవసరం.ప్రస్తుతం, భారతదేశం గిగ్ ఎకానమీ కార్మికులను గుర్తించలేదని నీతి ఆయోగ్ నివేదిక వ్యాఖ్యానించింది.నిరుద్యోగం పెరుగుతున్న వేళ, జీవనోపాధికి భరోసాను ఇస్తూ ఎంతోమంది బీద,మధ్య తరగతి కుటుంబాలకు ఉద్యోగ ఉపాధిని చూపిస్తుంది.భారతదేశం మరియు ప్రపంచంలో పెరుగుతున్న కార్మికుల వల్ల వారిని రక్షించడానికి,వారు కూడా కార్మికుల వలె మెరుగైన పరిస్థితులను పొందేలా చూసేందుకు ప్రభుత్వం చట్టపరమైన ఫ్రేమ్వర్క్ను గ్రహించి, మార్చాలి. ముఖ్యమైన మార్పులతో మాత్రమే గిగ్ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతుంది. అప్పుడే నిజమైన మార్పును సాధ్యమవుతుంది.


# ఆ లోహాల దిగుమతి సుంకాన్ని రద్దు చేయాలి..
# ప్రభుత్వాని జీటీఆర్ఐ కీలక సూచన



యూఏఈతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంలోని కొన్ని నిబంధనలను సమీక్షించాలని ప్రభుత్వం కోరుతున్న నేపథ్యంలో, ప్లాటినం, వెండి, వజ్రాలు, బంగారు ఆభరణాలపై సుంకం కోత రాయితీలను ఉపసంహరించుకోవాలని, నిబంధనల సవరించాలని థింక్ ట్యాంక్ జీటీఆర్ఐ శుక్రవారం ప్రభుత్వాన్ని కోరింది. భారతదేశం, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకన్న విషయం అందరికీ తెలిసిందే.యూఏఈతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంలోని కొన్ని నిబంధనలను సమీక్షించాలని ప్రభుత్వం కోరుతున్న నేపథ్యంలో, ప్లాటినం, వెండి, వజ్రాలు, బంగారు ఆభరణాలపై సుంకం కోత రాయితీలను ఉపసంహరించుకోవాలని, నిబంధనల సవరించాలని థింక్ ట్యాంక్ జీటీఆర్ఐ శుక్రవారం ప్రభుత్వాన్ని కోరింది. భారతదేశం, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకన్న విషయం అందరికీ తెలిసిందే. దీనిని అధికారికంగా సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (సీఈపీఏ)గా ఫిబ్రవరి 18, 2022న పిలుస్తారు మరియు మే 1, 2022న అమలు చేశారు. గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జీటీఆర్ఐ) ఇంతకుముందు ఈ ఒప్పందంలో సుంకం లేని బంగారం, వెండి, ప్లాటినంచ వజ్రాలను భారతదేశంలోకి వచ్చే కొద్ది సంవత్సరాలలో అపరిమితంగా దిగుమతి చేసుకునేందుకు నిబంధనలు ఉన్నాయని, ఈ నిర్ణయం దేశీయ పరిశ్రమను దెబ్బతీస్తుందని పేర్కొంది. ఒప్పందంలో మూలాధార నిబంధనలను దుర్వినియోగం చేసే అవకాశం ఉందని, దాని కారణంగా భారతదేశం సీఈపీఏను సమీక్షించాలని కోరింది. ఒప్పందం ప్రకారం డ్యూటీ రాయితీలను పొందడానికి ఈ నిబంధనలకు అనుగుణంగా ఉండాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో జీటీఆర్ఐ ప్రభుత్వానికి చేసిన సూచనలను తెలుసుకుందాం. భారతదేశం "ప్లాటినం, వెండి, వజ్రాలు, బంగారు ఆభరణాలపై సుంకం కోతలను ఉపసంహరించు కోవడంతో పాటు మూలాధార నిబంధనలలో విలువ జోడింపు లెక్కల నుంచి లాభాల మార్జిన్‌లను మినహాయించడానికి విలువ జోడింపు నిబంధనలను సర్దుబాటు చేయాలని కోరింది. సీఈపీఏ దుర్వినియోగం కారణంగా రష్యా నుంచి దుబాయ్ ద్వారా మంజూరైన లోహాల దిగుమతులను నిలిపివేయాలని, గిఫ్ట్ సిటీ బులియన్ ఎక్స్ఛేంజ్‌కు ప్రత్యేక అధికారాలను రద్దు చేయాలని కూడా ఇది ప్రభుత్వాన్ని కోరింది. దుబాయ్ నుంచి వచ్చే బులియన్ దిగుమతులను దుర్వినియోగం చేయకుండా నిరోధించడానికి పెద్ద బులియన్ దిగుమతులను తగ్గించడంతో పాటు మూలానికి సంబంధించిన నిబంధనలను కఠినతరం చేయాలని కోరింది. భారతదేశంలో ఆర్థిక సంవత్సరం 119.35 టన్నుల బంగారు కడ్డీలు యూఎస్‌డీ 7.62 బిలియన్ల విలువతో దిగుమతి అయ్యాయి. యూఏఈ నుంచి వెండి దిగుమతులు 5853 శాతం పెరిగాయి. ఆర్థిక సంవత్సరం 2023 29.2 మిలియన్ల డాలర్ల నుంచి నుంచి ఎఫ్‌వై 24 నాటికి 1.74 బిలియన్ల డాలర్లకు పెరిగిందని జీటీఆర్ఐ పేర్కొంది. యూఏఈ నుంచి బంగారు ఆభరణాలు 2022-23లో 347 మిలియన్ల డాలర్ల నుంచి ఎఫ్‌వై 1.35 బిలియన్ల డాలర్లకు అంటే 290 శాతం పెరిగాయి. భారతదేశం యూఏఈ సీఈపీఏ కింద తగ్గిన సుంకాలతో బంగారం, వెండి పెద్ద దిగుమతులను నియంత్రించడానికి, ప్రభుత్వం 2024 బడ్జెట్‌లో బంగారం, వెండిపై దిగుమతి సుంకాలను 15 శాతం నుండి 6 శాతానికి తగ్గించింది.


# వ్యాపారం


## అకౌంట్ లేకపోయినా
## యూపీఐ పేమెంట్స్. కొత్త ఫీచర్..




అకౌంట్ లేకపోయినా%కొ% యూపీఐ పేమెంట్స్. కొత్త ఫీచర్.. డెలిగేట్ పేమెంట్స్‌గా ఈ కొత్త ఫీచర్‌ను పేర్కొంటున్నారు. ఇంతకీ ఫీచర్ ఉపయోగం ఏంటి.? ఎవరికి లబ్ధి చేకూరుతుంది.? లాంటి పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.. కుటుంబ సభ్యుల్లో ఎవరైనా బయటకు వెళ్లినప్పుడు వారు యూపీఐ ట్రాన్సాక్షన్స్ చేసుకోవచ్చు. ప్రస్తుతం దేశంలో యూపీఐ సేవలకు భారీగా ఆదరణ పెరిగింది. డిజిటల్ చెల్లింపు వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (%ఖూ×%) తాజాగా యూజర్ల కోసం కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. బ్యాంక్ అకౌంట్ లేని వారు కూడా యూపీఐ సేవలను ఉపయోగించుకునే విధంగా ఈ కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చారు. ఒకరి యూపీఐ అకౌంట్‌ను మరొకరు వాడుకునేందుకు వీలుగా యూపీఐ సర్కిల్ పేరుతో కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చారు. డెలిగేట్ పేమెంట్స్‌గా ఈ కొత్త ఫీచర్‌ను పేర్కొంటున్నారు. ఇంతకీ ఫీచర్ ఉపయోగం ఏంటి.? ఎవరికి లబ్ధి చేకూరుతుంది.? లాంటి పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.. కుటుంబ సభ్యుల్లో ఎవరైనా బయటకు వెళ్లినప్పుడు వారు యూపీఐ ట్రాన్సాక్షన్స్ చేసుకోవచ్చు. ఈ ఫీచర్ సహాయంతో ఇంట్లో ఉన్న వారంతా ఒకే యూపీఐ ఐడీతో పేమెంట్స్ చేసుకోవచ్చు. దీంతో కుటుంబ మొత్తం ఎంత ఖర్చు చేస్తున్నారన్న విషయాన్ని కూడా ట్రాక్ చేసుకోవచ్చు. యూపీఐ యాప్స్, పేమెంట్ సర్వీసు ప్రొవైడర్లు ఈ సేవలను త్వరలోనే అందుబాటులోకి తీసుకురానున్నాయి.ఈ ఫీచర్‌ను ఎనేబుల్ చేసుకునే క్రమంలో.. ప్రైమరీ యూపీఐ హోల్డర్‌కు బ్యాంక్ ఖాతా ఉండాల్సి ఉంటుంది. ప్రైమరీ యూపీఐ హోల్డర్ ఇందుకోసం తన కాంటాక్ట్‌లోని నచ్చిన నెంబర్‌ను సెలక్ట్ చేసుకోవచ్చు. ప్రైమరీ యూజర్ గరిష్టంగా ఐదుగురిని ఎంచుకోవచ్చు. సెకండరీ యూజర్ మాత్రం ఒక ప్రైమరీ యూజర్ అకౌంట్‌ను మాత్రమే వినియోగించడానికి వీలుంటుంది. సెకండరీ యూజర్ల చెల్లింపులకు సంబంధించి పరిమితిని విధించుకునే అవకాశం ఉంటుంది. అయితే ఈ విధానంలో నెలకు గరిష్టంగా రూ. 15 వేల వరకు ఉపయోగించుకోవచ్చు. సెకండరీ యూజర్లు చేసే ట్రాన్సాక్షన్స్ ప్రైమరీ అకౌంట్ హోల్డర్ యూపీఐ యాప్, బ్యాంక్ ఖాతాలో కనిపిస్తాయి. దీంతో సెకండీ యూజర్లు దేనికి ఖర్చు చేస్తున్నారో ప్రైమరీ యూజర్ తెలుసుకోవచ్చు. చెల్లింపులకు సంబంధించి ప్రైమరీ యూజర్ సెకండరీ యూజర్లకు అనుమతులు ఇచ్చేలా సెట్టింగ్ చేసుకోవచ్చు. పూర్తిగా డిలిగేషన్ ఇస్తే.. సెకండరీ యూజర్ నుంచి వచ్చే రిక్వెస్ట్‌ను ప్రతిసారీ ప్రైమరీ యూజర్ ఆమోదించేలా సెట్టింగ్స్ మార్చుకోవచ్చు.

## టీమిండియా మాన్‌స్టర్ వీడు.. తోప్ అని చెట్టెక్కించారు..
## కట్‌చేస్తే.. డ్రగ్స్‌తో చిక్కి 6 మ్యాచ్‌లకే కెరీర్ క్లోజ్





టీమ్ ఇండియా తరపున ఆడిన ఓ క్రికెటర్ అంతర్జాతీయ కెరీర్.. కేవలం 6 మ్యాచ్‌లు ఆడిన తర్వాత ముగిసింది. ఈ ఆటగాడు ఒకప్పుడు టీమ్ ఇండియా బ్రహ్మాస్త్రంగా పేరుగాంచాడు. కానీ, ఈ దిగ్గజం క్రికెట్ కెరీర్ ఘోరంగా నాశనమైంది. ఈ క్రికెటర్ ఒకప్పుడు టీమ్ ఇండియా తదుపరి అనిల్ కుంబ్లేగా పరిగణించారు. కానీ, అతని క్రికెట్ కెరీర్ ఇంత విషాదకరమైన రీతిలో ముగుస్తుందని ఈ ఆటగాడికి కూడా తెలియదు.

భారత్ తరపున వన్డే, టీ20 మ్యాచ్‌లు ఆడిన లెగ్ స్పిన్నర్ రాహుల్ శర్మ పేరు అందరికీ గుర్తుండే ఉంటుంది. ఈ ఆటగాడు టీమ్ ఇండియాకు కొత్తగా వచ్చినప్పుడు, అతని ఎత్తు, అద్భుతమైన లెగ్ స్పిన్ బౌలింగ్ కారణంగా అతను తదుపరి అనిల్ కుంబ్లేగా పేరుగాంచాడు. రాహుల్ శర్మ ఐపీఎల్‌లో డెక్కన్ ఛార్జర్స్ హైదరాబాద్, పుణె వారియర్స్ ఇండియా, ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లలో భాగంగా ఉన్నాడు. రాహుల్ శర్మ 2010లో డెక్కన్ ఛార్జర్స్ హైదరాబాద్ తరపున ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు.

టీమ్ ఇండియా బ్రహ్మాస్త్రంగా పేరు..
రాహుల్ శర్మ 2011లో 14 మ్యాచ్‌లలో 5.46 ఎకానమీ రేటుతో 16 వికెట్లు పడగొట్టి వెలుగులోకి వచ్చాడు. రాహుల్ శర్మ అద్భుతమైన బౌలింగ్ ముందు బ్యాట్స్‌మెన్ పరుగులు చేయాలని తహతహలాడారు. రాహుల్ శర్మ తన ప్రదర్శనతో టీమ్ ఇండియాలో చోటు సంపాదించాడు. రాహుల్ శర్మ తన అంతర్జాతీయ కెరీర్‌ను 2011లో వెస్టిండీస్‌తో ఇండోర్ వన్డే ద్వారా ప్రారంభించాడు. ఆ తర్వాత, రాహుల్ శర్మ 2012లో ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా టీ20 ఇంటర్నేషనల్‌లో భారత్‌కు అరంగేట్రం చేసే అవకాశం లభించింది.

**పోలీసుల దాడిలో పట్టుబడిన క్రికెటర్..**

రాహుల్ శర్మ భారతదేశం తరపున 4 లు, 2 20 ఇంటర్నేషనల్స్ ఆడాడు. అయితే, ఆ తర్వాత అతను ఫ్లాప్ షో కారణంగా టీమ్ ఇండియా నుంచి తొలగించబడ్డాడు. రాహుల్ శర్మ 4 వన్డేల్లో 6 వికెట్లు, 2 టీ20ల్లో 3 వికెట్లు తీశాడు. రాహుల్ శర్మ తన ఐపీఎల్ కెరీర్‌లో 44 మ్యాచ్‌లు ఆడాడు. అందులో 40 వికెట్లు తీశాడు. 2012లో ఐపీఎల్ సందర్భంగా ముంబైలోని జుహులో జరిగిన రేవ్ పార్టీలో రాహుల్ శర్మ పోలీసుల దాడిలో పట్టుబడ్డాడు.

**టీమ్ ఇండియాలో మరో అవకాశం రాలేదు..**

ఐపీఎల్ 2012లో పూణే వారియర్స్ ఇండియా తరపున ఆడిన రాహుల్ శర్మ సహచరుడు వేన్ పార్నెల్, అతను డ్రగ్స్ బానిస కాదని, రాంగ్ టైమ్‌లో తప్పు ప్రదేశంలో ఉన్నట్లు చెప్పాడు. ముంబై పోలీసులు జుహు బీచ్‌కు సమీపంలో ఉన్న ఓక్‌వుడ్ ప్రీమియర్ హోటల్‌పై దాడి చేసి ఇద్దరు ఆటగాళ్లను అదుపులోకి తీసుకున్నారు. దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ వేన్ పార్నెల్‌తో కలిసి ఓ రేవ్ పార్టీలో రాహుల్ శర్మ డ్రగ్స్‌తో అరెస్టయ్యాడు. పరీక్షలు చేసిన తర్వాత ఇద్దరి నివేదికలు పాజిటివ్‌గా వచ్చాయి. ఆ తర్వాత, అతను 2013 సంవత్సరంలో ఐపీఎల్‌లో మరోసారి పునరాగమనం చేశాడు. కానీ, అతనికి మళ్లీ టీమ్ ఇండియాలో ఆడే అవకాశం రాలేదు.

# క్రీడలు

## బ్రాడ్‌మన్ రికార్డుపై కన్నేసిన విరాట్ కోహ్లీ..
## ఎలైట్ లిస్టులో చేరేందుకు రెడీ..



విరాట్ కోహ్లీ, భారత క్రికెట్ జట్టు దిగ్గజ బ్యాట్స్‌మెన్. కోహ్లీ క్లాస్ బ్యాటింగ్ ముందు స్టార్ బౌలర్లు కూడా నిస్సహాయంగా మారాల్సిందే. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇలాంటి ఎన్నో రికార్డులు నెలకొల్పాడు. సెప్టెంబరు 19 నుంచి భారత్, బంగ్లాదేశ్ మధ్య జరగనున్న టెస్టు సిరీస్‌లో దిగ్గజ ఆటగాడు డాన్ బ్రాడ్‌మన్ పేరిట ఉన్న భారీ టెస్టు రికార్డును బద్దలు కొట్టాలని కోహ్లి ఉవ్విళ్లూరుతున్నాడు. బ్రాడ్‌మన్‌ను విడిచిపెట్టేందుకు కోహ్లీ ఎంతో దూరంలో లేడు. ఈ ప్రత్యేక క్షణాన్ని ఆస్వాదించేందుకు అభిమానులు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

శ్రీలంక టూర్‌లో వన్డే సిరీస్ ఆడిన తర్వాత, విరాట్ కోహ్లీ లండన్ వెళ్లి అక్కడ తన కుటుంబంతో గడుపుతున్నాడు. వచ్చే నెలలో బంగ్లాదేశ్ జట్టు రెండు టెస్టులు, మూడు టీ20ల సిరీస్‌లు ఆడేందుకు భారత్‌లో పర్యటించనుంది. తొలి టెస్టు సెప్టెంబర్ 19 నుంచి ప్రారంభం కానుంది.

ఈ మ్యాచ్ నుంచే విరాట్ మళ్లీ క్రికెట్ మైదానంలో కనిపించనున్నాడు. ఈ మ్యాచ్‌లో కోహ్లీ బ్యాట్‌తో సెంచరీ సాధిస్తే టెస్టుల్లో అత్యధిక సెంచరీలు చేసిన బ్యాట్స్‌మెన్‌గా డాన్ బ్రాడ్‌మన్‌ను వెనక్కి నెట్టాడు.

విరాట్ కోహ్లీ ఇప్పటివరకు 29 టెస్టు సెంచరీలు చేశాడు. అతను 113 మ్యాచ్‌లు ఆడుతూ ఈ సెంచరీలు సాధించాడు. బంగ్లాదేశ్‌తో జరగబోయే తొలి టెస్టు మ్యాచ్‌లో సెంచరీ సాధించిన వెంటనే బ్రాడ్‌మన్‌ను మించిపోతాడు. బ్రాడ్‌మాన్ తన టెస్ట్ కెరీర్‌లో 29 సెంచరీలు మాత్రమే చేశాడు. ఈ సమయంలో విరాట్ తన సెంచరీలను సమం చేశాడు. 30వ సెంచరీ సాధించిన వెంటనే కోహ్లీ టెస్టుల్లో శివనారాయణ్ చంద్రపాల్, మాథ్యూ హేడెన్‌ల సెంచరీలను సమం చేస్తాడు. వీరిద్దరూ తమ టెస్టు కెరీర్‌లో తలో 30 సెంచరీలు సాధించారు. బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్టు మ్యాచ్‌లలో విరాట్ కోహ్లీ ప్రదర్శనను పరిశీలిస్తే, అతను మొత్తం 6 మ్యాచ్‌లు ఆడాడు. అందులో అతను 9 ఇన్నింగ్స్‌లలో 437 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతను 2 సెంచరీలు కూడా చేశాడు. బంగ్లాదేశ్‌తో టెస్టుల్లో విరాట్ కోహ్లీ అత్యధిక స్కోరు 204. రాబోయే సిరీస్‌లో ఒక విషయంలో రాహుల్ ద్రవిడ్‌ను కోహ్లీ వదిలిపెట్టవచ్చు. నిజానికి బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్టు మ్యాచ్‌ల్లో రాహుల్ ద్రవిడ్ 560 పరుగులు చేశాడు. రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో కోహ్లీ 124 పరుగులు చేయగలిగితే, అతను ద్రవిడ్‌ను అధిగమించే అవకాశం ఉంటుంది.

# శివ శక్తి రేఖ ఉండే శివాలయాలు ఏవి.. అవి ఎక్కడున్నాయంటే...







మన దేశంలోని అనేక శివాలయాలు జ్యోతిర్లింగాలతో సంబంధాలను కలిగి ఉన్నాయి. అందులోనూ రామేశ్వరం నుంచి కేదార్‌నాథ్ మధ్య ఏడు శివాలయాలున్నాయి. అవన్నీ ఒకే రేఖపై ఉండటం విశేషం. ఈ 7 శివాలయాలకు, జ్యోతిర్లింగాలకు ఉన్న సంబంధమేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. భారతదేశంలో పూర్వకాలం నుంచి ఎన్నో పురాతన ఆలయాలు ఉన్నాయి. వాటి నిర్మాణాలు, అందులో కొన్ని రహస్యాలు ఇప్పటికీ మిస్టరీగానే మిగిలిపోయాయి. వాటిలో అన్నింటికంటే ముఖ్యమైనవి శివాలయాలు, జ్యోతిర్లింగాలు.

ఈ దేవాలయాల్లో అనేక రహస్యాలు దాగున్నాయి. ముఖ్యంగా ఉత్తరభారతంలోని కేదార్‌నాథ్ ఆలయం నుంచి దక్షిణ భారతదేశంలోని రామేశ్వరం మధ్య లోతైన రహస్యాలున్నట్లు పెద్దలు చెబుతారు. కేదార్‌నాథ్, రామేశ్వరం రెండూ కూడా శివాలయాలే. ఈ రెండు ఆలయాల మధ్య దూరం దాదాపు 2,382 కిలోమీటర్లు. ఈ రెండు జ్యోతిర్లింగాల మధ్య ఏడు శివాలయాలున్నాయి. ఇవి కేదార్‌నాథ్, రామేశ్వరాన్ని కలుపుతాయని చాలా మంది నమ్ముతారు.

ఈ ఏడు ఆలయాలు ఒకే సరళ రేఖలో ఉండటం గమనార్హం. అంతేకాదు పంచభూతాలు(అగ్ని, నీరు, గాలి, భూమి, ఆకాశం) అని పిలిచే 5 దేవాలయాలు కూడా ఉండటం మరో విశేషం. ఈ సందర్భంగా 7 శివాలయాలు కేదార్‌నాథ్ మరియు రామేశ్వరాన్ని ఎలా కలిపాయో ఇప్పుడు తెలుసుకుందాం...

**దాదాపు 4 వేల ఏళ్ల క్రితం..**

ఈ ఏడు శివాలయాలు ఒకే సరళరేఖలో ఉండటం యాదృచ్ఛికం అయితే కాదు. ఎందుకంటే ఈ శివాలయాలు దాదాపు 4 వేల సంవత్సరాల క్రితం నిర్మించబడ్డాయి. ఈ సమయంలో ఒక ప్రదేశం అక్షాంశం, రేఖాంశాలను కొలిచేందుకు టెక్నాలజీ అందుబాటులో లేవు. అయినా కూడా ఈ ఆలయాలు స్పష్టమైన సరళ రేఖలో నిర్మించబడ్డాయి.

ఈ ఆలయాన్నీ ఒకే వరుసలో ఉన్నాయి. ఇవన్నీ వేర్వేరు సమయాల్లో స్థాపించబడినవి. అయితే ఈ ఆలయాలు ఏమైనా ప్రత్యేకమైన ఆలోచనతో నిర్మించబడ్డాయా లేదా అది కేవలం యాదృచ్ఛికంగా జరిగిందా అనేది చెప్పడం కొంత కష్టం.

అయితే ఈ ఆలయాల నిర్మాణం జరిగినప్పుడు అక్షాంశ, రేఖాంశాలను బట్టి ఏడు శివాలయాలను 'శివశక్తి రేఖ' అని పేర్లతో పిలిచారు. ఈ రేఖకు ఒక చివర ఉత్తరాన కేదార్‌నాథ్, దక్షిణాన రామేశ్వరం జ్యోతిర్లింగాలు ఉన్నాయి. ఈ శివ రేఖ ఉత్తరం నుంచి దక్షిణాన్ని కలుపుతుంది.

**కేదార్‌నాథ్ ఆలయం..**

ఉత్తరాఖండ్‌లోని రుద్ర ప్రయాగ్ జిల్లాలో కేదార్‌నాథ్ ఆలయం ఉది. ఈ ఆలయాన్ని అర్థ జ్యోతిర్లింగం అంటారు. ఈ ఆలయాన్ని జనమేజయుడు నిర్మించాడని, ఆది శంకరాచార్య పునర్నిర్మించాడని చెబుతారు. ఈ దేవాలయంలో భక్తులకు ఆరు నెలలు మాత్రమే దర్శించుకునందుకు అనుమతిస్తారు. మిగిలిన ఆరు నెలలు ఈ ఆలయ తలుపులు మూసుకునే ఉంటాయి. ఈ ఆలయం 79.0669 డిగ్రీల రేఖాంశంలో ఉంటుంది.

**కాళేశ్వరం..**

తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గోదావరి నదీ తీరాన కాళేశ్వరాలయంలో త్రిలింగదేశంగా ఈశ్వరుడు పూజలందుకుంటున్నాడు. అంటే మూడు లింగాల భూమి అని అర్థం. ఇక్కడి రెండు శివ లింగాలు శివుడు మరియు యమ చిహ్నంగా పరిగణించబడతాయి.

**శ్రీకాళహస్తీశ్వర ఆలయం..**

ఈ దేవాలయం ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాలోని శ్రీకాళహస్తిలో ఉంది. ఇది తిరుపతి పుణ్యక్షేత్రం నుంచి దాదాపు 40 కిలోమీటర్ల లోపు దూరంలో మాత్రమే ఉంది. ఈ దేవాలయం పంచ భూతాలలో వాయు మూలాకానికి ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయం 79.6983 డిగ్రీల రేఖాంశంలో ఉంది.

**ఏకాంబరేశ్వర ఆలయం..**

ఈ ఆలయంలో పరమేశ్వరుడు భూమి మూలక రూపంలో పూజ లందుకుంటారు. ఈ శివాలయాన్ని పల్లవ రాజులు నిర్మించారని చరిత్ర ద్వారా తెలుస్తోంది. ఆ తర్వాత చోళులు, విజయనగర రాజులు దీన్ని మెరుగుపరిచారు. ఈ ఆలయం 79.42'00' రేఖాంశంలో ఉంది.

**అరుణాచలేశ్వరుని ఆలయం..అరుణాచలేశ్వరుని ఆలయం..**

ఈ శివాలయాన్ని తమిళ రాజ్యానికి చెందిన చోళవంశస్తులు నిర్మించారు. ఈ ఆలయం 79.0677 డిగ్రీల రేఖాంశంలో ఉంది. ఇక్కడి శివుడిని పూజించడం వారికి అనేక శుభ ఫలితాలు కలుగుతాయని చాలా మంది నమ్ముతారు.

ఈ ఆలయం చుట్టూ గిరి ప్రదక్షిణలు చేయడం వల్ల శుభ ఫలితాలొస్తాయని పండితులు చెబుతారు. ముఖ్యంగా పౌర్ణమి తిథి వేళ ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

**నటరాజ ఆలయం..**

తమిళనాడులోని చిదంబరంలో ఉన్న ఈ శివాలయం ఖగోళ మూలాకానికి ప్రసిద్ధి చెందింది. ఇక్కడ శివుడిని నటరాజ రూపంలో కొలుస్తారు. ఈ ఆలయం 79.6935 డిగ్రీల రేఖాంశంలో ఉంది.

# మహాప్రసాదం మారింది..

తిరుమల లడ్డు మారింది. నెయ్యిలో నాణ్యత లడ్డుతో పాటు శ్రీవారి అన్న ప్రసాదాల రుచిని మార్చింది. నెయ్యి కల్తీతో లడ్డు ప్రసాదం అపవిత్రం అయిందన్న దుమారం భక్తుల్లో ఆందోళనకు గురి చేయడంతో తిరుమల తిరుపతి దేవస్థానం అలెర్ట్ అయ్యింది. శ్రీవారి మహా ప్రసాదంలో క్వాలిటీని పెంచింది. వెంకన్న ప్రసాదం మహా అద్భుతంగా ఉందన్న సంతృప్తిని కలిగించింది.తిరుమల లడ్డు.. మహా ప్రసాదంగా కోట్లాది మంది భక్తులు స్వీకరించే లడ్డూ రుచి ఎంతో మాధుర్యం. 310 ఏళ్లు నిండిన ఆ లడ్డు మాధుర్యం ఈ మధ్య కల్తీ నెయ్యితో రుచితప్పిందన్న భావన భక్తుల్లో బలంగా వినిపించింది. అమృత పదార్థంగా భక్తిరస మాధుర్యాన్ని పంచుతున్న తిరుమల వెంకన్న లడ్డూ లోని నెయ్యి కల్తీ వ్యవహారమే ఇందుకు కారణం అయ్యింది. తిరుమల శ్రీవారి భక్తులకు ఎంతో ఇష్టమైన లడ్డూ ప్రసాదంలో నాణ్యత లేకపోవడానికి నెయ్యి నే కారణమని తేలింది. దీంతో నెయ్యి నాణ్యతను పెంచడం ద్వారా మహా ప్రసాదంలో క్వాలిటీ తీసుకురావాలని టీటీడీ భావించింది. ఈ చర్యనే కాంట్రవర్సీ కారణం అయ్యింది.


వెంకన్న భక్తులకు అత్యంత ప్రీతి పాత్రమైన లడ్డు ప్రసాదం నాణ్యత పై భక్తుల నుంచి వస్తున్న విమర్శలకు చెక్ పెట్టే ప్రయత్నం చేసింది. శ్రీవారి దర్శనానికి ఎంత ప్రాధాన్యతనిస్తారో అంతే ప్రాధాన్యత ఇస్తున్న శ్రీవారి లడ్డు ప్రసాదం మహా ప్రసాదంగా భక్తులు భావించేలా చర్యలు చేపట్టింది. లడ్డు నాణ్యతపై భక్తుల నుంచి పిర్యాదులు, విమర్శలకు టీటీడీ చెక్ పెట్టే ప్రయత్నంలో సక్సెస్ అయింది. తిరుమలలో ప్రక్షాళన షురూ చేసిన సర్కార్ లడ్డు తయారీలో నాణ్యతకు పెద్ద పీట వేసింది. లడ్డు తయారీ కి వినియోగించే నెయ్యిలో నాణ్యత లేదని పోటు సిబ్బంది కూడా ఈవో దృష్టికి తీసుకుని రావడంతో నెయ్యి సరఫరా మారింది. నాణ్యత పాటించని కాంట్రాక్టర్లపై చర్యలు చేపట్టిన టీటీడీ సమూల మార్పులు చేసింది. లడ్డు తయారీకి వినియోగించే ముడి సరుకులలో నాణ్యత తోపాటు స్వచ్ఛమైన నెయ్యి ని కొనుగోలు చేస్తోంది. లడ్డు రుచి, నాణ్యత ను నందిని నెయ్యితో పెంచింది. ఇలా తిరుమల లడ్డు, శ్రీవారి అన్న ప్రసాదాలు నాణ్యత, రుచి పై టీటీడీ మరింత ఫోకస్ పెట్టింది.

కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ నెయ్యితో శ్రీవారి లడ్డు ప్రసాదాల్లో క్వాలిటీ పెంచిన టీటీడీ.. 10 లక్షల కేజీల నందిని నెయ్యి కొనుగోలుకు కేఎంఎఫ్ కు ఆర్డర్ ఇచ్చింది. షెడ్యూల్ ప్రకారం కర్ణాటక నుంచి తిరుపతికి నందిని నెయ్యి ట్యాంకర్ల ద్వారా చేరుతోంది. ఇలా భక్తకోటికి అమృత పదార్థంగా భక్తి రసం ఆధ్వర్యంలో పంచుతున్న తిరుమల వెంకన్న లడ్డు కు దాదాపు 310 ఏళ్ల చరిత్ర ఉంది. 1715 లో తిరుమలేశుడికి శ్రీవారి ప్రసాదం అందుబాటులోకి రాగా 15వ శతాబ్దం నుంచే శ్రీవారి ప్రసాదం వడ భక్తుల కడుపు నింపేది. ఇలా శ్రీహరి ప్రసాదానికి ఎంతో ప్రాధాన్యత ఉండగా భక్తకోటికి ప్రీతిపాత్రమైన లడ్డూ నైవేద్యమంటే తిరుమలేశునికీ కూడా ఎంతో ఇష్టమైనది. ఇలా శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని 1803లో అప్పటి మద్రాసు ప్రభుత్వం తొలిసారిగా ఆలయంలో బూందీ ప్రసాదాన్ని ఇవ్వడం ప్రారంభించింది. ఇదో చారిత్రక ఆధారం కాగా అప్పటి నుంచే ప్రసాదాలు కూడా విక్రయించే వారన్న ప్రచారం ఉంది. పల్లవుల కాలం నుంచే ప్రసాదాల పరంపర మొదలయ్యిందని చరిత్ర చెబుతోంది. అప్పట్లోనే శ్రీవారికి సంధి నివేదనలు గా నైవేద్య వేళలు ఖరారు కాగా ఈ సమయాల్లోనే భక్తులకు ప్రసాదాలు పంచేవారనీ తెలుస్తోంది. ఆ రోజుల్లో కొండమీద భోజన సదుపాయం లేకపోవడంతో ప్రసాదాలే భక్తుల ఆకలి తీర్చేవన్న ప్రచారం కూడా ఉండగా భక్తులకు అందజేసే ప్రసాదాన్ని తిరుప్పొంగం ఆ తర్వాత సుఖీయం మనోహరపడి ఇలా ప్రసాదాలను ప్రవేశ పెట్టారు. వీటిలో వడ తప్ప మరేవీ ఎక్కువ రోజులు నిల్వ ఉండేవి కాక పోవడంతో వడకు ఎక్కువ డిమాండ్ ఏర్పడింది.



ఇక, 1940 నుంచే భక్తుల చేతికి లడ్డూ అందింది. 1933లో తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి ఏర్పాటైన తరువాత ఆలయంలో ప్రసాదాల వితరణ, విక్రయ కార్యక్రమాలను పెంచగా 1940 నుంచి బూందీని లడ్డుగా మార్చి భక్తులకు అందజేయడం అమల్లోకి వచ్చింది. లడ్డూల తయారీకి వాడాల్సిన సరుకుల మోతాదును దిట్టం అనే పేరుతో 1950లో తొలిసారిగా టీటీడీ ధర్మకర్తల మండలి ఖరారు చేసింది. దిట్టం పరిమాణాలను ఖరారు చేసిన టిటిడి ఆలయ అవసరాలతోపాటు పెరుగుతున్న భక్తులకు అనుగుణంగా దిట్టాన్ని పెంచుతూ వస్తోంది. 2001లో సవరించిన దిట్టాన్ని అనుసరిస్తున్న టిటిడి లడ్డు ప్రసాదాన్ని తయారు చేస్తుంది. భక్తులకు మాధుర్యాన్ని అందించే లడ్డూ తయారీ కోసం చిన్న లడ్డూకు రూ. 48 వరకు ఖర్చు చేస్తున్న టీటీడీ రూ. 50 లకు విక్రయిస్తోంది. ఇక పోటులో దిట్టం ప్రకారం 5100 లడ్డూలు తయారు చేయడానికి మొత్తం 803 కేజీల ముడి సరుకును వినియోగిస్తున్న టీటీడీ ఆవు నెయ్యి 165 కేజీలు, శెనగపిండి 180 కేజీలు, చక్కెర 400 కేజీలు, ముంత మామిడిపప్పు 30 కేజీలు, ఎండుద్రాక్ష 18 కేజీలు, కలకండ 8 కేజీలు, యాలకులు 4 కిలోలు వినియోగిస్తోంది. టీటీడీ తయారు చేసే లడ్డూ మరెక్కడా తయారు చేయకుండా పేటెంట్ హక్కులు కూడా దక్కించుకుంది. భక్తులకు అందజేసే ఉచిత లడ్డు కాకుండా మూడు రకాల లడ్డూలను టిటిడి తయారు చేస్తోంది. రోజూ దాదాపు 15 మెట్రిక్ టన్నుల నెయ్యిని వినియోగిస్తూ మూడు నుంచి మూడున్నర లక్షల లడ్డూలను తయారు చేస్తున్న పోటులో 600 మందిని సిబ్బంది గుమ గుమలాడే లడ్డు ప్రసాదాన్ని తయారు చేస్తోంది. 100 మంది కాంట్రాక్ట్ సిబ్బంది మరో 500 మంది శ్రీవైష్ణవులు శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని, శ్రీవారికి నైవేద్యాలను సాంప్రదాయబద్ధంగా తయారు చేస్తున్నారు. ఇలా ఇప్పుడు లడ్డులో నాణ్యతను పెంచిన టిటిడి క్వాలిటీ నెయ్యి వాడటం లేదన్న ఆరోపణలకు చెక్ పెట్టింది.ఈ టెండరింగ్ ద్వారా స్వచ్ఛమైన నెయ్యిని ప్రొక్యూర్ చేసుకుంటున్న టీటీడీ ఏటా 5 వేలకు పైగా మెట్రిక్ టన్నుల నెయ్యిని వినియోగిస్తుంది. దీంతో లడ్డు తయారీలో నాణ్యతను పెంచిన టిటిడి ప్రతి నెల 1.10 కోట్ల లడ్డూలను భక్తులకు విక్రయిస్తోంది. ఏటా రూ 500 కోట్ల ఆదాయాన్ని గడిస్తోంది. దీంతో తిరుమల లడ్డూ ఎవర్గ్రీన్ అన్నట్లు కల్తీ వివాదానికి చెక్ పెట్టేలా నాణ్యతను పెంచడమే కాదు వెంకన్నను దర్శించుకున్న భక్తులకు అడిగినన్ని లడ్డూలను అందుబాటులోకి తెచ్చింది. స్వచ్ఛమైన నెయ్యితో తయారవుతున్న లడ్డుకు మరింత ప్రాశాస్త్యాన్ని తీసుకురా గలిగింది. లడ్డూలో కల్తీ నెయ్యి, జంతువుల కొవ్వు కలిపారనే వ్యాఖ్యలపై చెలరేగిన దుమారం భక్తులపై పడకుండా స్వచ్ఛమైన నేతి వాడకంతో శ్రీవారి మహా ప్రసాదం గుమగుమలాడేలా చేసింది. నిత్యం శ్రీవారిని సగటు రోజూ దర్శించుకునే 70 వేల మందికి పైగా భక్తుల మన్ననలు టీటీడీ పొందుతోంది. రోజువారీగా లడ్డూను కొనుగోలు చేస్తున్న భక్తకోటి నాణ్యత పెరిగిందన్న సంతృప్తిని వ్యక్తం చేస్తోంది.ఒకవైపు తిరుమల లడ్డూ పై కల్తీ వివాదం నడుస్తుండగానే లడ్డూకు డిమాండ్ మాత్రం కొనసాగుతోంది. లడ్డూలో కల్తీ నెయ్యి, జంతువుల కొవ్వు కలిపారనే వ్యాఖ్యలపై చెలరేగిన దుమారం ప్రపంచ వ్యాప్తం గా చర్చకు దారితీసినా ప్రతిరోజూ దర్శనం కోసం వచ్చే కొండకు వచ్చే భక్తులు పెరుగుతున్నట్లే లడ్డుకు డిమాండ్ పెరుగుతుంది. ఎప్పటిలాగే లడ్డూను కొనుగోలు భక్తుల రద్దీ కంటిన్యూ అవుతోంది. గత నాలుగు రోజుల్లో 14 లక్షలకు పైగా తిరుపతి లడ్డూలు భక్తులకు చేరాయి. సెప్టెంబర్ 19న 3.59 లక్షల లడ్డూలను విక్రయించినట్లు టీటీడీ అధికారులు తెలిపారు. ఇక సెప్టెంబర్ 20న 3.17 లక్షలు, 21న 3.67 లక్షలు, 22న 3.60 లక్షల లడ్డూలు అమ్మకాలు జరిగాయి. ఇలా టీటీడీ గణాంకాలు ప్రకారం రోజువారీ సగటున దాదాపు 3.50 లక్షల లడ్డూలను భక్తులకు టీటీడీ విక్రస్తోంది. కల్తీ నెయ్యి వివాదం ఉన్నా ప్రస్తుతం స్వచ్ఛమైన నెయ్యితో తయారవుతున్న లడ్డూల అమ్మకాలపై ఎలాంటి ప్రభావం చూపలేదన్న అభిప్రాయం భక్తుల కొనుగోలు స్పష్టం చేస్తోంది.

# రాశిఫలాలు




**మేషం**

శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. ధనచింత ఉండదు. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేరుతాయి. బంధు, మిత్రులతో సరదాగా గడుపుతారు. ప్రయాణాల వల్ల లాభం చేకూరుతుంది. సమాజంలో గౌరవమర్యాదలు లభిస్తాయి. అన్నివిధాలా సుఖాన్ని పొందుతారు.

**వృషభం**

కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. సహనం వహించడం అన్నివిధాలా మేలు. బంధు, మిత్రులతో విరోధం ఏర్పడకుండా జాగ్రత్త పడటం మంచిది. అనవసర ధనవ్యయంతో రుణప్రయత్నాలు చేయాల్సి వస్తుంది. అనారోగ్య బాధలకు ఔషధసేవ అవసరం.

**మిథునం**

ఆర్థిక పరిస్థితిలో మార్పులు ఉండవు. కొన్ని ముఖ్యమైన పనులు వాయిదా వేసుకుంటారు. మానసిక చంచలంలో ఇబ్బంది పడతారు. సోమరితనం ఆవహిస్తుంది.పిల్లలపట్ల మిక్కిలి జాగ్రత్త వహిస్తారు. మంచి అవకాశాలను కోల్పోతారు.

**కర్కాటకం**

ఆకస్మిక ధనలాభంతో ఆనందిస్తారు. స్థిరాస్తులకు సంబంధించిన సమస్యలు పరిష్కరింపబడుతాయి. నూతన గృహకార్యాలపై శ్రద్ధవహిస్తారు. బంధు, మిత్రులతో కలిసి విందులు, వినోదాల్లో పాల్గొంటారు. దైవదర్శనం చేసుకుంటారు. భక్తిశ్రద్ధలు అధికమవుతాయి.

**సింహం**

నూతన వ్యక్తులను నమ్మి మోసపోకూడదు. సంఘంలో అప్రతిష్ట రాకుండా జాగ్రత్త పడటం మంచిది. ప్రయత్నకార్యాలకు ఆటంకాలు ఎదురవడంతో ఇబ్బంది పడుతారు. దైవదర్శనానికి ప్రయత్నిస్తారు. రుణప్రయత్నాలు ఆలస్యంగా ఫలిస్తాయి. సోదర వైరం కలిగే అవకాశం ఉంటుంది.

**కన్య**

మనస్సు చంచలంగా ఉంటుంది. బంధు, మిత్రులతో విరోధం ఏర్పడకుండా జాగ్రత్త పడటం మంచిది. అకాల భోజనం వల్ల అనారోగ్య బాధలను అనుభవిస్తారు.

ఆకస్మిక కలహాలకు అవకాశం ఉంటుంది. చెడు సహవాసానికి దూరంగా ఉండటానికి ప్రయత్నించాలి.

**తుల**

నూతనకార్యాలకు శ్రీకారం చుడతారు. బంధు, మిత్రుల సహకారం ఆలస్యంగా లభిస్తుంది. ప్రయత్నం మేరకు స్వల్ప లాభం ఉంటుంది. వృథా ప్రయాణాలు ఎక్కువగా చేస్తారు. వ్యాపార రంగంలో లాభాలు ఉంటాయి. రుణప్రయత్నాలు చేయవలసి వస్తుంది.

**వృశ్చికం**

విదేశయాన ప్రయత్నాలకు అనుకూలంగా ఉంటుంది. ప్రయాణాలు ఎక్కువగా చేస్తారు. మెలకువగా ఉండటం అవసరం. స్థానచలనం ఏర్పడే అవకాశాలు ఉంటాయి. రుణలాభం పొందుతారు. ఎలర్జీతో బాధపడేవారు జాగ్రత్తగా ఉండాలి. ప్రయత్నకార్యాలకు ఆటంకాలుంటాయి.

**ధనుస్సు**

కుటుంబ కలహాలు దూరమవుతాయి. చెడు పనులకు దూరంగా ఉండటం మంచిది. ప్రయత్నకార్యాలకు ఆటంకాలు ఎదురవుతాయి. వృథా ప్రయాణాల వల్ల అలసట చెందుతారు. అందరితో స్నేహంగా ఉండటానికి ప్రయత్నించాలి. ఆర్థిక ఇబ్బందులు స్వల్పంగా ఉంటాయి.

**మకరం**

సహ ఉద్యోగులకు సహకరించే అవకాశం లభిస్తుంది. తలచిన కార్యాలన్నీ విజయవంతంగా పూర్తిచేసుకోగలుగుతారు. బంధు, మిత్రుల మర్యాద మన్ననలను పొందుతారు. అనారోగ్య బాధలు ఉండవు. మీ ఆలోచనలు ప్రణాళికాబద్ధంగా ఉంటాయి. అనుకూల పరిస్థితులు ఏర్పడుతాయి.

**కుంభం**

నూతన, వస్తు, వస్త్ర ఆభరణాలను పొందుతారు. మీ మంచి ప్రవర్తనను ఇతరులు ఆదర్శంగా తీసుకుంటారు. ప్రయత్నకార్యాలన్నింటిలో విజయాన్ని సాధిస్తారు. దైవదర్శనం చేసుకుంటారు. స్థిరాస్తులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించుకుంటారు. కళలందు ఆసక్తి పెరుగుతుంది.

మీనం

కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. ఆరోగ్యం గురించి శ్రద్ధ వహించాలి. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతారు. నూతనకార్యాలు ప్రారంభించకుండా ఉంటే మంచిది. ఆత్మీయుల సహాయ సహకారాలకోసం సమయం వెచ్చించాల్సి వస్తుంది.


# తలనొప్పిని తేలిగ్గా తీసుకోవద్దు!



**బ్రెయిన్ ట్యూమర్...**

తలనొప్పే కదా అనుకుంటే దాని వెనుక ప్రమాదం ఉండొచ్చు. మందులు వాడినా తలనొప్పి తగ్గదు. కాని పెరుగుతూ ఉంటుంది. రెండు వారాల వరకు అలాగే ఉందంటే మెదడులో ఏ కణితో ఉందేమో అని అనుమానించాలంటున్నారు వైద్యులు. మెదడులో ఏర్పడిన కణితివల్ల ఇంట్రా క్రేనియల్ ప్రెషర్ పెరిగి, ఆయా నరాలపై ప్రభావం పడుతుంది. అందుకే తలనొప్పితో పాటు వాంతులు, చూపు మసకబారడం, ఫిట్స్ లాంటివి వస్తాయి. వీటిని ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దు.

మెదడులో ఏర్పడే కణితులు క్యాన్సర్ వల్లనే కాదు.., క్యాన్సర్ కాని కణుతులు కూడా ఏర్పడవచ్చు. వీటిని బినైన్ ట్యూమర్లు అంటారు. మెనింజోమాస్, ష్వానోమాస్, పిట్యుటరీ ట్యూమర్లు సాధారణంగా బినైన్ కణితులే ఉంటాయి. గ్లయోమాస్, మెడ్యులో బ్లాస్టోమాస్, లింఫోమాస్ లాంటివి క్యాన్సర్ కణుతులు. ట్యూమర్ ఏర్పడిన భాగాన్ని బట్టి క్యాన్సర్ల పేర్లు ఉంటాయి. న్యూరోఎపిథీలియల్ కణజాలాల నుంచి పుట్టేవి సాధారణంగా గ్లయల్ ట్యూమర్లు అయి ఉంటాయి. వీటిలో ఆస్టియోసైటోమాస్, ఆలిగోడెంట్రో గ్లయోమాస్, ఎపెన్‌డైమోమాస్ ప్రధానమైనవి. ష్వానోమాస్, న్యూరోఫైబ్రోమాస్ కణుతులు క్రేనియల్ లేదా స్పైనల్ నరాల నుంచి పుడుతాయి. మెదడు పొరలనుంచి పుట్టేవి మెనింజోమాస్. పిట్యుటరీ గ్రంథిలో రెండు రకాల కణుతులు ఏర్పడుతాయి. కొన్ని గ్రంథి పనితీరును దెబ్బతీస్తాయి. కొన్ని నాన్ ఫంక్షనల్ భాగాల్లో ఏర్పడుతాయి. ఫంక్షనల్ ట్యూమర్లు – ప్రొలాక్టినోమాస్, గ్రోత్ హార్మోన్ సెక్రిటింగ్ ట్యూమర్లు. కాగా నాన్ ఫంక్షనల్ ట్యూమర్లను అడినోమాస్ అంటారు. ఇవి గాకుండా లింఫోమాస్, జెర్మ్ సెల్ ట్యూమర్లు, మెటాస్టాటిక్ ట్యూమర్లు కూడా మెదడులో ఏర్పడుతుంటాయి.



**లక్షణాలు...**

మెదడు పై భాగం (సుప్రా టెంటోరియల్ విభాగం – సెరిబ్రమ్)లో అంటే ఫ్రంటల్ లోబ్‌లో కణితి ఏర్పడినప్పుడు జ్ఞాపక శక్తి తగ్గిపోతుంది. ప్రవర్తనలో మార్పులు, మూత్ర విసర్జనలో సమస్యలు, కాళ్లూచేతులు బలహీనం అవుతాయి. మాటపై కూడా ప్రభావం పడుతుంది.

పెరిటల్ లోబ్‌లో కణితి ఉంటే స్పర్శ దెబ్బతింటుంది. చేతితో ఏదైనా పట్టుకున్నా స్పర్శ తెలియదు. టెంపోరల్ లోబ్‌లో కణితి ఉంటే వినికిడి, వాసనలకు సంబంధించిన సమస్యలు వస్తాయి. ఏ శబ్దమూ లేకపోయినా ఏదో వినిపిస్తుంది. ఏమీ లేకపోయినా వాసన వస్తుంది.

ఆక్సిపీటల్ లోబ్‌లో కణితి ఉంటే దృష్టి క్షేత్రంలో లోపాలు వస్తాయి. ఎదురుగా ఉన్నది మొత్తం కనిపించదు.

మెదడు కింది భాగంలో (ఇంట్రా టెంటోరియల్ విభాగం – బ్రెయిన్ స్టెమ్, సెరిబెల్లమ్, క్రేనియల్ నరాలు) కణితి ఏర్పడినప్పుడు నడకలో సమస్య అంటే సరిగ్గా నడవలేరు. తూలుతూ ఉంటారు. మింగడం, మాటలో సమస్య ఉంటుంది. కంట్రోల్ లేకుండా కళ్లు పైకీ కిందకీ, పక్కలకీ కదిలిస్తుంటారు. (నిస్టేగ్మస్).

**చికిత్స...**

ముందుగా మెదడుకు సిటి స్కాన్ చేస్తారు. ఆ తరువాత కణితి ఏ గ్రేడ్‌లో ఉందో తెలుసుకోవడానికి కాంట్రాస్ట్‌తో ఎంఆర్ఐ చేస్తారు. ఒకవేళ అది మెటాస్టాసిస్ అని బయటపడితే ఏ అవయవం దగ్గర కణితి మొదలైందో తెలుసుకోవడానికి పెట్–సిటి చేస్తారు. సాధారణంగా 3 సెంటీమీటర్ల సైజు కన్నా చిన్నగా ఉండే ట్యూమర్లకు, ష్వానోమాస్‌కి సర్జరీ అవసరం ఉండదు. రేడియోథెరపీతో చికిత్స చేస్తారు. సర్జరీని జనరల్ అనెస్తీషియాలో చేయొచ్చు. లేదా అవేక్ సర్జరీ కూడా చేయొచ్చు. దీన్ని అవేక్ క్రేనియాటమీ అంటారు. కదలికలను కంట్రోల్ చేసే మోటార్ భాగంలో అంటే ఫ్రంటల్ లోబ్‌లో కణితులు ఏర్పడినప్పుడు జనరల్ అనెస్తీషియా ఇవ్వడం కన్నా అవేక్ క్రేనియాటమీ మంచి ఫలితాన్ని ఇస్తుంది. కణితిలో కొంచెం భాగం తీసేసి పేషెంట్ మెలకువతో ఉంటాడు కాబట్టి కాళ్లూ చేతుల కదలిక ఎలా ఉందో చెక్ చేయడం దీనివల్ల సాధ్యమవుతుంది.

కొన్నిసార్లు కణితిని తీయడానికి ముట్టుకోగానే కదలిక ప్రభావితం కావొచ్చు. ఇలాంటప్పుడు దాన్ని శస్త్రచికిత్సతో తీయకుండా, కీమో లేదా రేడియేషన్ ఇస్తారు. కదలికలు దెబ్బతినకుండా సర్జరీ చేయడం ఈ విధానంలో సాధ్యపడుతుంది.

**స్టీరియోటాక్టిక్ బయాప్సీ...**

పుర్రె తెరువకుండా దాదాపు 2 మి.మీ. రంధ్రం చేసి, దాని గుండా చిన్న సూదిని పంపి చేసే బయాప్సీ ఇది. ఈ విధానంలో మొదట తలకు ఒక ఫ్రేమ్ ఫిక్స్ చేస్తారు. లోకల్ అనెస్తీషియా ఇస్తారు. తరువాత సిటి/ఎంఆర్ఐ చేస్తారు. అప్పుడు కొన్ని కొలతల ఆధారంగా సూదిని ఎక్కడి నుంచి, ఎంత పొడవు వరకు లోపలికి పంపాలనేది నిర్ణయిస్తారు. ఆ సూదితో బయాప్సీ తీస్తారు.

స్టీరియాటాక్టిక్ బయాప్సీ సాధారణంగా వృద్ధులు, జనరల్ అనెస్తీషియా ఇవ్వలేని వాళ్లకు, ఎక్కువ చోట్ల కణితులున్నవాళ్లకు, కణితి మెదడులో లోతుగా, లోపలి కణజాలాల్లో ఏర్పడినప్పుడు, మోటార్ కార్టెక్స్, థాలమస్, బ్రెయిన్ స్టెమ్ లాంటి కీలకమైన భాగాల్లో కణితులు ఏర్పడినప్పుడు ఈ రకమైన బయాప్సీ చేస్తారు. సాధారణంగా మెదడులో లోతుగా ఉన్న కణజాలాల్లో ఏర్పడే కణితులు క్యాన్సర్‌వే అయివుంటాయి. వీటికి కీమో లేదా రేడియేషన్ ఇస్తారు. ఎక్కువ చోట్ల కణితులుండడానికి కారణం టిబి అవ్వొచ్చు.

**కారణాలు...**

డిఎన్ఎలో ఉత్పరివర్తనాలు (మార్పులు) సంభవించడం ట్యూమర్ సప్రెసార్ జీన్స్ (పి53) ఇన్‌హిబిషన్ వల్ల అసాధారణ పెరుగుదల కనిపిస్తుంది.

**వంశపారంపర్య కారణాలు** – న్యూరోఫైబ్రోమాస్, వాన్ హిప్పెల్ లిండో (విహెచ్ఎల్) సిండ్రోమ్ లాంటివి తీవ్రమైన గాయాలు (ట్రామా)

**ఆధునిక సర్జరీలు**

**మైక్రోస్కోపిక్ సర్జరీ** – మెదడు లోపలి భాగాలను మాగ్నిఫై చేసి చూపిస్తుంది కాబట్టి నార్మల్‌గా ఉన్న మెదడు కణజాలానికి, ట్యూమర్ కణజాలానికి మధ్య తేడా స్పష్టంగా తెలుస్తుంది.

**ఎండోస్కోపిక్ సర్జరీలు** – పిట్యుటరీ కణితులకు ముక్కులో నుంచి వెళ్లి కణితి తీస్తారు.

**అల్ట్రాసోనిక్ యాస్పిరేటర్**


**ఇంట్రా ఆపరేటివ్ ఎంఆర్ఐ** – సర్జరీ తరువాత ఆపరేషన్ బెడ్ మీదనే ఎంఆర్ఐ చేసి ఇంకా ఎంత ట్యూమర్ తీయాలి అనేది చూసుకోవచ్చు. రికరెన్సీ తగ్గించొచ్చు.

**న్యూరో నావిగేషన్** – తలపై ప్రోబ్ పెట్టగానే ట్యూమర్ ఏ భాగంలో ఉందో చూపిస్తుంది. కాబట్టి ట్యూమర్ ఉన్న భాగంలోనే కట్ చేసి ఆపరేషన్ చేయొచ్చు. మొత్తం ఓపెన్ చేయాల్సిన అవసరం ఉండదు.

**సర్జరీ తరువాత...**

బయాప్సీలో కణితి బినైన్ దా, క్యాన్సర్‌దా అనేది తెలిసిపోతుంది. బినైన్ ట్యూమర్ అయితే 6 నెలలకు ఒకసారి ఫాలోఅప్‌కు రమ్మంటారు. క్యాన్సర్ కణితి అయితే రేడియేషన్, కీమోథెరపీ కోసం క్యాన్సర్ స్పెషలిస్టు దగ్గరికి పంపిస్తారు.

# మానసిక సమస్యల్లో మన దేశమే టాప్!...



శరీరానికి ఏ చిన్న దెబ్బ తగిలినా డాక్టర్ దగ్గరికి పరుగులు తీస్తాం. అదే.. మనసుకు గాయమైతే ఏడుస్తూ కూచుంటాం. అందుకే మనదేశంలో మానసిక సమస్యలు, డిప్రెషన్లు, ఆత్మహత్యలు, సైకోపతిక్ సమస్యలు ఎక్కువౌతున్నాయి. ప్రపంచంలోనే చైనాతో పాటుగా ఈ అంశంలో మనమే ముందున్నామని, ఇప్పటికైనా మేల్కోవాలని సూచిస్తున్నాయి ఇటీవలి అధ్యయనాలు. ప్రపంచవ్యాప్తంగా మానసిక సమస్యలున్నవాళ్లు చికిత్స తీసుకోకుండా ఉన్నవాళ్లలో మూడొంతుల మంది ఇండియా, చైనా దేశాల్లోనే ఉన్నారని ఇటీవలి అధ్యయనంలో తేలింది. లండన్ స్కూల్ ఆఫ్ హైజిన్ అండ్ ట్రాపికల్ మెడిసిన్‌కి చెందిన ప్రొఫెసర్ విక్రమ్ పటేల్ బృందం నిర్వహించిన అధ్యయనంలో ఆలోచించాల్సిన అంశం వెలుగుచూసింది. ఈ అధ్యయన ఫలితాలను ప్రముఖ అంతర్జాతీయ పత్రిక లాన్సెట్ ప్రచురించింది. ఇండియా, చైనా దేశాల్లో కలిపి 2.5 బిలియన్లకు పైగా జనాభా ఉంది. అంటే ప్రపంచ జనాభాలో ఇది 38 శాతం. మానసిక, న్యూరలాజికల్ సమస్యలతో ఉన్నవాళ్లలో మూడొంతుల మంది ఈ రెండు దేశాల్లోనే ఉన్నారు. అంటే అభివృద్ధి చెందిన దేశాల్లో కన్నా ఈ సంఖ్య ఎక్కువ. వీళ్లు చికిత్స తీసుకోకుండా ఇలాగే ఉంటే 2025 నాటికి 39.6 మిలియన్ల సంవత్సరాల ఆరోగ్యకరమైన జీవితాన్ని చైనీయులు, 38.1 మిలియన్ సంవత్సరాల ఆరోగ్యకరమైన జీవితాన్ని భారతీయులు కోల్పోతారని అధ్యయనకారులు హెచ్చరిస్తున్నారు. మానసిక వైద్యం కోసం తగినంత బడ్జెట్ లేకపోవడం, మానసిక వైద్య నిపుణులు చాలా తక్కువ సంఖ్యలో ఉండడం, గ్రామాల్లో మానసిక సేవలు లభించకపోవడం లాంటి కారణాలు ఒక ఎత్తయితే, మానసిక వైద్యం పట్ల ఉన్న అనేక రకాల అపోహలు ఈ పరిస్థితికి మరో కారణం. చైనాలో సైకోటిక్ వ్యాధులతో బాధపడుతున్నవాళ్లలో 40 శాతం మందికి చికిత్స అందడం లేదు. కాగా, మనదేశంలో ప్రతి 10 మందిలో ఒకరికి మాత్రమే సరైన మానసిక వైద్యం అందుతోంది. శరీరానికి వైద్యం ఎంత అవసరమో, మానసికమైన సమస్యలకు కూడా వైద్యసహాయం అంతే ముఖ్యమని ఇప్పటికైనా అర్థం చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

## రక్తాన్ని పెంచే ఇనుము సులభంగా శరీరానికి చేరాలంటే...




ఆడపిల్లల్లో రక్తహీనత అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఎదిగే వయసులో సరైన పోషకాలు అందకపోతే తరువాత రకరకాల సమస్యలు వస్తాయి.

ఆడపిల్లలకు రక్తవృద్ధిని పెంచే ఇనుము ఉండే ఆహారం ఎక్కువగా ఇవ్వాలి. అయితే చాలా సందర్భాల్లో ఇనుము ఎక్కువగా లభించే బీట్‌రూట్లు, చిక్కుళ్లను తరచూ తీసుకున్నా రక్తవృద్ధి కనిపించదు. ఇందుకు కారణం చిన్న పొరపాట్లే. అందుకే...

– సాధారణంగా చికుక్కళ్ల వంటి కూరగాయల కన్నా చేపలు, ఇతర మాంసాహారం ద్వారా లభించే ఇనుమును మన శరీరం చాలా త్వరగా, ఎక్కువగా గ్రహిస్తుంది. కాబట్టి కూరగాయలతో పాటు కొద్ది మాంసాహారాన్ని కూడా తీసుకుంటే ఇనుము శోషణ బాగుంటుంది.

– కూరగాయల నుంచి శరీరానికి ఇనుము సులభంగా చేరాలంటే వీటితో పాటు విటమిన్–సి లభించే నారింజ, బత్తాయి, టొమాటో వంటి సిట్రస్ పండ్లు కూడా తీసుకోవాలి. సిట్రస్ ఫలాలు ఇనుము శోషణను వేగవంతం చేస్తాయి. భోజనం కాగానే ఈ పండు తీసుకుంటే బావుంటుంది.

– గోధుమ అన్నం, వరి, జొన్నలు, సజ్జలు, చింతపండు వంటి వాటిలో ఉండే టానిన్లు ఆకుకూరల నుంచి లభించే ఇనుము శరీరానికి చేరకుండా అడ్డుకుంటాయి. కాబట్టి ఆకుకూరలను పైవాటితో కలిపి తీసుకోకూడదు.

– అల్పాహారం లేదా భోజనం చేయగానే టీ, కాఫీలు తాగడం చాలామందికి అలవాటు. కాని ఇవి ఇనుమును శరీరం గ్రహించకుండా ఆటంకపరుస్తాయి. కాబట్టి ఈ అలవాటును మానుకోవడం మంచిది.



# ఇవి తింటేే.. ఆరోగ్యం మీ వెంటే..!

పండ్లు, కాయగూరలు, గింజలు, పప్పులు, కందమూలాలు, సుగంధ ద్రవ్యాలు ప్రకృతి మనకు అందించిన ఆరోగ్యవరాలు. ఆయా సీజన్లలో పండే పండ్లను తినడం అంటే ఆరోగ్యాన్ని పెంచుకుంటున్నట్టే. అన్నంతో పాటుగా ప్రకృతిసిద్ధమైన పండ్లు, కూరగాయలు, ఇతర తృణధాన్యాలను ఆహారంగా తీసుకుంటే శరీరానికి కావలసినన్ని పోషకాలు సంపూర్ణంగా లభిసాయి. ఇదే ఉత్తమమైన, ఆరోగ్యకరమైన జీవనవిధానమని ప్రకృతి వైద్యం చెబుతుంది. కొన్ని రకాల ఆహారపదార్థాలు మిగిలిన వాటితో పోలిస్తే చాలా తేలిగ్గా మనకు కావాల్సిన పోషకాలను అందించడంలో సహాయపడతాయి. అలాంటి వాటిలో కొన్ని...

ఉసిరికాయలు : వీటిని ఆహారంలో తీసుకుంటే చెడుకొవ్వును, రక్తంలోని చక్కెరను, ట్రైగ్లిజరైడ్స్‌ను తగ్గిస్తాయి. అంతేగాక వీటిలో సి–విటమిన్ పుష్కలంగా ఉంటుంది. వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది.

ఎలా తినాలి? : ప్రతిరోజూ ఒక టేబుల్‌స్పూన్ ఉసిరి రసాన్ని తేనెతో కలిపి సలాడ్ చేసుకుని తినవచ్చు. లేదా ఉసిరిరసాన్ని నీళ్లలో కలుపుకొని ఉదయంపూట తాగవచ్చు.

చిక్కుళ్లు : బీన్స్‌లోని ప్రొటీన్లు, పీచు బరువును నియంతిచుకోవడానికి తోడ్పడతాయి. గుండెజబ్బు, క్యాన్సర్ లాంటి వ్యాధులను నివారిస్తాయి. వీటిలో యాటిఆక్సిడెంట్లు విరివిగా లభిస్తాయి.

ఎలా తినాలి? : ఉడకబెట్టిన బీన్స్‌ను స్నాక్స్‌గా తీసుకోవచ్చు. లేదా సూప్‌లు, సలాడ్‌లలో కలిపి కూడా తినవచ్చు.

బీట్‌రూట్ : బీట్‌రూట్‌లలో ఫోలేట్, మాంగనీస్, పొటాషియం తగిన మోతాదులో ఉంటాయి. శక్తివంతమైన యాంటి ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. వీటిని ఎక్కువగా తినడం వల్ల రక్తవృద్ధి కూడా ఉంటుంది.

ఎలా తినాలి? : పచ్చి బీట్‌రూట్ తురుమును సలాడ్‌లలో కలిపి, లేదా కొత్తిమీరతో తినవచ్చు.

బ్లూబెర్రీస్ : బ్లూబెర్రీలలోని పీచు, యాంటి ఆక్సిడెంట్లు వాపు, నొప్పులను తగ్గిస్తాయి. ఇది గుండెజబ్బులను నివారించడమే కాకుండా పెద్దపేగు క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది కూడా.

ఎలా తినాలి? : ఓట్స్, మొలకలు, పెరుగన్నంతో కలిపి తినవచ్చు. లేదా బేకింగ్ కోసం వాడవచ్చు.

పెరుగు : దీనిలోని మంచి బాక్టీరియా జీర్ణక్రియకు ఉపయోగపడుతుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దీనిలో ప్రొటీన్లు, కాల్షియం చాలా ఎక్కువ.

ఎలా తినాలి? : అన్నంలో కలుపుకొని తినడమే కాకుండా పండ్లముక్కలు వేసుకుని కూడా తినవచ్చు. కొత్తిమీర చల్లుకుని తిన్నా బావుంటుంది. తాజా పెరుగును అలాగే తినేయవచ్చు.

కోడిగుడ్లు : కోడిగుడ్లలో ప్రొటీన్లు, ఫ్యాటీ ఆమ్లాలు, విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి.

ఎలా తినాలి? : బాగా ఉడకబెట్టి, మెత్తగా చేసి, అందులో కొద్దిగా ఉప్పు చల్లి, ఆలివ్ నూనెతో కలిపి తింటే మంచిది.

మెంతులు : ఇవి రక్తంలో గ్లూకోజ్ నిల్వలను తగ్గిస్తాయి. వీటిలో ఉండే పీచుపదార్థాలు చెడు కొవ్వు, ట్రైగ్లిజరైడ్స్ పెరగకుండా నివారిస్తుంది.

ఎలా తినాలి? : ఒక టేబుల్ స్పూన్ మెంతిపిండిని చపాతీపిండిలో కలుపుకోవచ్చు. లేదా తగినంత పిండిని ఇతర కూరల్లో వేసుకోవచ్చు.

వెల్లుల్లి : ఒక టేబుల్ స్పూన్ పచ్చి వెల్లుల్లిని రోజూ క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా చెడుకొవ్వును, అధిక రక్తపోటును తగ్గించుకోవచ్చు.

ఎలా తినాలి? : వీటిని అతి చిన్న ముక్కలుగా తరిగి సలాడ్‌లలోను, సూప్‌లలోను, సాస్‌లోను కలుపుకోవచ్చు.

అల్లం : రక్తప్రసరణకు తోడ్పడే అల్లం కీళ్లవాతం, గుండెజబ్బులు, తలనొప్పులు, తిమ్మిరిని కూడా తగ్గిస్తుంది.

ఎలా తినాలి ?: సూప్‌లలో, సాస్‌లలో కలుపుకొని తినొచ్చు. టీలో వేసుకోవచ్చు. ప్రతిరోజూ ఒక టేబుల్ స్పూన్ అల్లం తప్పనిసరిగా తినాలి.

తేనె : మన జీర్ణకోశంలో ఉండే మంచి బాక్టీరియాను పెంచుతుంది తేనె. అంతేకాదు, శ్వాసకోశ సంబంధమైన ఇబ్బందులను తగ్గించడానికి కూడా పనికొస్తుంది.

ఎలా తినాలి? : పెరుగుతోనో, టీలోనో లేదా బ్రెడ్‌పైన రాసుకుని గాని తినవచ్చు.

పుట్టగొడుగులు : వీటిలో కేలరీలు చాలా తక్కువ. శక్తివంతమైన యాంటి ఆక్సిడెంట్లు, విటమిన్లు ప్రత్యేకించి విటమి బి, మినరల్స్ ఎక్కువగా ఉంటాయి.

ఎలా తినాలి? : ఆలివ్ నూనెలో వేయించుకుని, ఇంట్లో చేసుకున్న పిజ్జా, పాస్తాల మీద చిన్న చిన్న ముక్కలుగా చల్లుకుని తినవచ్చు.

ఓట్స్ : వీటిలో పీచు బాగా ఉంటుంది. గుండెకు ఆరోగ్యాన్నిచ్చే తృణధాన్యాలలో ఇది ఒకటి. ఎల్‌డీఎల్ కొవ్వును కరిగిస్తుంది.

ఎలా తినాలి? : పాలలో కలిపి, తేనెలో కలిపి, ఇతర ధాన్యపు మొలకలతో కలిపి రకరకాల పదార్థాలు చేసుకుని తినవచ్చు.

గుమ్మడి గింజలు : వీటిలో ప్రొటీన్లు, పీచు, మంచి కొవ్వు, స్టిరాల్స్ ఉన్నాయి. ఇవి ఎల్‌డిఎల్ కొవ్వును కరిగిస్తాయి.

ఎలా తినాలి? : సలాడ్‌లతో కలిపి లేదా వేడిగా మిగిలిన ధాన్యాలతో కలిపి తినవచ్చు.

# ముల్తానీ మట్టితో సౌందర్య పరంగా ఎన్నో ప్రయోజనాలు!



**ముల్తానీ మట్టి అనేది ప్రత్యేక సుగుణాలు గల ఓ రకమైన మట్టి పదార్థం. దీన్ని ఇంగ్లిష్ లో ఫుల్లర్స్ ఎర్త్ అని సంబోధిస్తుంటారు. ప్రపంచవ్యాప్తంగా సౌందర్యం కోసం వినియోగించే ఎన్నో ఉత్పత్తుల్లో దీని భాగస్వామ్యం ఉంది. పారిశ్రామిక, మరెన్నో అవసరాలకూ దీన్ని వినియోగిస్తారు. ఈ మట్టితో ఉన్న ప్రయోజనాలేంటన్నది తెలుసుకుందాం...**

### ఈ మట్టిలో ఏమున్నాయి...?

హైడ్రస్ అల్యూమినియం సిలికేట్స్ (మినరల్స్) ఉంటాయి. వీటిలో మోంట్ మోరిల్లోనైట్, కాలినైట్, అట్టాపుల్గైట్, కాల్సైట్, డోలమైట్, క్వార్ట్జ్, క్యాల్షియం బెంటోనైట్, మెగ్నీషియం క్లోరైడ్ మొదలైనవి కూడా ఉన్నాయి. ప్రపంచంలో అమెరికా, జపాన్, మెక్సికో దేశాల్లో దాదాపు 90 శాతం ముల్తానీ మట్టి తయారవుతోంది. చర్మ రక్షణ ఉత్పత్తిగా దీనికి పేరు. దీనిలో ఉండే మెగ్నీషియం క్లోరైడ్ తో మొటిమలు తగ్గిపోతాయి. అయితే, ప్రపంచవ్యాప్తంగా లభించే ముల్తానీ మట్టి రకాలన్నీ ఒకే కాంపౌండ్లతో ఉండవు. కొన్నింటిలో వేర్వేరు కాంపౌండ్లు ఉంటాయి. అయిన ప్పటికీ మొత్తం మీద ఈ మట్టిని సౌందర్య కోసం వినియోగించడ ం ఎక్కువగానే ఆచరణలో ఉంది. మన దేశం లో ఎక్కువ శాతం ఫేస్ ప్యాక్ ఉత్పత్తుల్లో ఇ ది తప్పకుండా ఉంటుంది. శిరోజాల సౌందర్యానికీ ఇది ఉపయోపడుతుంది. ముల్తానీ మట్టి వాడడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు వుండవు.

### ఉపయోగాలు...

సాధారణంగా ముల్తానీ మట్టిని ప్యాక్ లా వేసుకున్నప్పుడు బాగా గట్టిపడుతుంది. దీనిలో ఉన్న కాంపౌండ్లు చర్మంపైన ఉన్న మ ృత కణాలను పట్టేసుకుంటాయి. అలాగే, చర్మంలోపల ఉన్న నూనె, సెబమ్ ను సైతం తొలగిస్తాయి. ముల్తానీ మట్టిలో ఉన్న గుణాలతో చర్మం పొడిబారకుండా ఉంటుంది. చర్మం నిగారింపు, తెల్లగా మారేందుకు, బ్లాక్ హెడ్స్, వైట్ హెడ్స్ ను తొలగించేందుకు ఇది ఉపయోపడుతుంది. చర్మంపైన మలినాలను కూడా తొలగించేస్తుంది. చర్మంపై ర్యాషెస్ ను కూడా తగ్గించే గుణాలున్నాయి.

### మెడపై నల్లగా ఉంటే...?

ముల్తానీ మట్టికి చర్మాన్ని పూర్తిగా శుద్ధి చేసే శక్తి ఉంది. చర్మంపై ఉన్న మురికిని శుభ్రంగా వదిలించేస్తుంది. దీంతో ముల్తానీ మట్టిని రోజ్ వాటర్, గంధంచెక్క పొడితో కలిపి మెత్తటి పేస్ట్ లా చేసుకుని మెడపై ప్యాక్ లా వేసుకుంటే నల్లదనం తగ్గిపోతుంది. వారానికోసారి ఇలా చేస్తే చాలు.

### నల్లమచ్చలు, మచ్చలు

దీనిలో ఉన్న మినరల్స్ చర్మంపై ఉన్న నల్ల మచ్చల్ని తొలగించడంలో ఉపయోగపడతాయి. ఇందుకోసం ఇంట్లోనే ముల్తానీ మట్టితో ఫేస్ ప్యాక్ వేసుకోవాల్సి ఉంటుంది. ముల్తానీ మట్టి, పెరుగు, పొదీనా పొడి లేదా ఆకులు అవసరమవుతాయి. ముందుగా ముల్తానీ మట్టి, పెరుగు సమాన భాగాలను తీసుకుని పేస్ట్ లా కలుపుకోవాలి. 30 నిమిషాల తర్వాత పొదీనా కూడా ఒక భాగం తీసుకుని వీటితో కలిపేసుకోవాలి. దీన్ని నల్లమచ్చలున్న చోట ప్యాక్ లా వేసుకుని అరగంట తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ప్రతీ రోజూ వేసుకోతగిన ఈ ప్యాక్ తో కొన్ని రోజుల్లో మార్పు కనిపిస్తుంది. ఇంకా ముల్తానీ మట్టిని, ఆలివ్ ఆయిల్, క్యారట్ గుజ్జును సమాన భాగాలుగా తీసుకుని ముఖంపై ప్యాక్ లా వేసుకుని 15 నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి.

### మొటిమలు

చాలా మంది యువతీ, యువకుల్లో కనిపించే సమస్య ఇది. మొటిమలను ముల్తానీ మట్టి తగ్గించడంతోపాటు మళ్లీ మళ్లీ తరచుగా రాకుండా నివారించగలదు. చర్మంలోని నూనె పదార్థాలను తీసివేస్తుంది. మొటిమలను, బ్లెమిషెస్ ను నియంత్రిస్తుంది. వేపాకుల పేస్ట్ ఒక చెంచాడు, రెండు చెంచాల ముల్తానీ మట్టి, చిటికెడు కర్పూరం, రోజ్ వాటర్ ను కలిపి పేస్ట్ లా కలుపుకోవాలి. దీన్ని మొటిమలపై ప్యాక్ లా వేసుకుని 20 నిమిషాల తర్వాత కడిగేసుకోవచ్చు. వారానికోసారి వేసుకుంటే సరిపోతుంది.

### జిడ్డు చర్మం గల వారు

జిడ్డు చర్మం గల వారికి తరచుగా మొటిమలు వస్తుంటాయి. అందుకే జిడ్డు చర్మం గల వారు ముల్తానీ మట్టి రెండు చెంచాలు, ఒక చెంచాడు టమాటా జ్యూస్, పావు చెంచా నిమ్మరసం, ఒక చెంచా తేనె అన్నీ కలిపి ముఖంపై ప్యాక్ లా వేసుకుని 20 నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేసుకోవాలి.

కమలా లేదా నారింజ పండ్ల తొక్కల పొడి, ముల్తాని మట్టిని సమాన భాగాలుగా తీసుకుని రోజ్ వాటర్ కలిపి ఆ మిశ్రమాన్ని ముఖంపై అప్లయ్ చేసుకుని ఆరిపోయిన తర్వాత కడిగేసుకోవాలి. దీనివల్ల అధికంగా ఉన్న నూనె తొలగిపోయి చర్మంపై మొటిమలు రాకుండా ఉంటాయని ఢిల్లీకి చెందిన చర్మ వ్యాధుల నిపుణురాలు డాక్టర్ దీపాలి భరద్వాజ్ చెబుతున్నారు.

### పాలిపోయిన చర్మానికి

ఎండకు పాలిపోయిన చర్మాన్ని తిరిగి మామూలు స్థితికి తీసుకురావడంలో ముల్తానీ మట్టి మంచిగా పనిచేస్తుంది. రెండు మూడు చెంచాల ముల్తానీ మట్టి, చెంచాన్నర కొబ్బరి నీరు, చెంచా పావు పంచదార కలిపి ముఖం, మెడపై రాసుకుని 20 నిమిషాల తర్వాత బాగా ఎండినట్టు అనిపిస్తే తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేసుకోవాలి. ముల్తానీ మట్టిని, ఏదైనా సహజ నూనెతో కలిపి ప్యాక్ లా కూడా వేసుకోవచ్చు. ఎండలోకి వెళితే ముఖంతోపాటు పలు ఇతర భాగాల్లోనూ చర్మం పాలిపోతుంది. అందుకోసం ఇదే మిశ్రమాన్ని శరీరమంతా ప్యాక్ లా వేసుకుని అరగంట తర్వాత గోరువెచ్చటి నీటితో స్నానం చేస్తే సరిపోతుంది. వారానికోసారి ఈ విధానం కొనసాగించొచ్చు. ఎండదెబ్బ ప్రభావం బాగా ఉన్న చోట దీన్ని ప్యాక్ లా వేసుకుంటే ఉపశమనంగా ఉంటుంది. చర్మానికి కొత్త శక్తి కూడా వస్తుంది.బాగా వేడిగా ఉన్నప్పుడు ముల్తానీ మట్టిని నీటితో కిలపి శరీరమంతటికీ రాసుకుని కొం సమయం తర్వాత స్నానంచేస్తే ఉపశమనంగ్గా ఉంటందన.

### సాగిపోయే చర్మానికి

వయసు మీద పడుతున్న కొద్దీ చర్మం సాగిపోయే గుణం పెరుగుతుంది. ముడతలు పడతాయి. అటువంటి వారు ముల్తానీ మట్టి సాయం తీసుకోవచ్చు. నేటి రోజుల్లో బాగా ఒత్తిడితో కూడిన ఉద్యోగాలు, నిద్ర తక్కువ కావడం వల్ల మధ్య వయసులోనూ చ ర్మ ం సాగుదల



కనిపిస్తోంది.

ఒక టేబుల్ స్పూను ముల్తానీ మట్టి అంతే మొత్తం పెరుగుతో కలుపుకోవాలి. పెరుగు లేకపోతే నీరు వాడుకోవచ్చు. ఓ గుడ్డును తీసుకుని అందులోని ద్రవాన్ని ఈ మిశ్రమంతో కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని బాగా కలిపిన తర్వాత ముఖం, ముడతలు కనిపించే చోట ప్యాక్ లా వేసుకోవాలి. 20 నిమిషాల తర్వాత కడిగేసుకుంటే సరిపోతుంది.

### మ ృత చర్మం తొలగింపునకు

చర్మంలోని మ ృత కణాలను తొలగించడంలో ముల్తానీ మట్టికి మంచి పేరుంది. చర్మంలోని పొరల్లో ఉన్న మ ృత కణాలను ఇది తొలగిస్తుంది. దీంతో చర్మం గాలిని పీల్చుకోగలుగుతుంది. ముల్తానీ మట్టిని తేనె, బాదం లేదా జీడిపప్పు కలిపి మిక్సర్ లో పేస్ట్ లా చేసుకోవాలి. దీంతో ముఖాన్ని రుద్దుకుంటే మ ృత కణాలు, మురికి, నూనె, వైట్, బ్లాక్ హెడ్స్ అన్నీ పోతాయి.

### చర్మం ప్రకాశవంతంగా మారేందుకు

చర్మం నిగారింపునకు ముల్తానీ మట్టి మంచి పరిష్కారం. రెండు మూడు చెంచాల ముల్తానీ మట్టి, ఒక స్పూను పెరుగు, ఒక స్పూను కీరదోస, రెండు చెంచాల శనగ పిండి, పాలు అన్నీ కలిపి ఆ మిశ్రమాన్ని ముఖం, మెడపై రాసుకోవాలి. 20 నిమిషాల తర్వాత కడిగేసుకుంటే మార్పు స్పష్టంగా కనిపిస్తుంది.

### నల్లమచ్చలు

కళ్ల కింద నల్లటి వలయాలు, మెడపై, ముఖంపై నల్లమచ్చలు కొందరిలో కనిపిస్తుంటాయి. అటువంటి వారు ఒక ఆలుగడ్డ కోరులో సగం తీసుకుని దానికి తాజా నిమ్మరసం, ముల్తానిమట్టి, ఒకస్పూను తాజా వెన్న కలిపిన మిశ్రమాన్ని కళ్లు మూసుకుని చుట్టూ కళ్లపై ప్యాక్ లా వేసుకోవాలి. అరగంట తర్వాత కడిగేసుకోవాలి.

### కొత్త చర్మం

చర్మం తాజాదనంతో నిగారింపు సంతరించుకోవాలంటే అందుకు... ఆరెంజ్ తొక్కల పొడి, మంచి గంధం పొడి, ముల్తాని మట్టి, వీటికి శనగపిండి, తులసి ఆకుల పొడిని కలిపి పేస్ట్ లా చేసుకుని ముఖంపై ప్యాక్ వేసుకోవాలి. 20 నుంచి 30 నిమిషాల తర్వాత కడిగేస్తే చర్మం తాజాదనంతో మెరిసిపోతుంది.

అలాగే చర్మంలోని మ ృత కణాలు, మురికి వదిలిపోవాలంటే నిమ్మరసం, పంచదార, సగ్గుబియ్యం, ఒక టీ స్పూను ముల్తానీ మట్టిని తీసుకోవాలి. ముందు సగ్గుబియ్యాన్ని, నిమ్మరసంతో కలిపి ఓ పాత్రలో ఉంచి పొయ్యి పైన తక్కువ మంటపై ముద్ద అయ్యే వరకు ఉంచి దింపేయాలి. చల్లబడిన తర్వాత దానికి పంచదార, ముల్తాని మట్టి చేర్చి బాగా కలుపుకోవాలి. ముఖంపై కళ్ల భాగం మినహా మిగిలిన ప్రాంతంలో దీన్ని రాసుకోవాలి. పది నిమిషాల తర్వాత టవల్ ను వేడి నీటిలో ముంచి దాంతో ముఖంపై ఉన్న ప్యాక్ ను మెల్లగా తొలగించుకోవాలి. తర్వాత మామూలు నీటితో ముఖాన్ని కడిగేసుకని మాయిశ్చరైజర్ రాసుకోవాలి.

### మెరిసే జుట్టుకోసం

ముల్తానీ మట్టి శిరోజాల సౌందర్యానికీ మంచిగా ఉపయోపడుతుంది. మూడు చెంచాల ముల్తానీ మట్టిని కోడిగుగ్డు సొనతో కలిపి, దీనికి నిమ్మరసం, ఉసిరి రసం, ఒక స్పూన్ బీరు కలిపి దాన్ని శిరోజాలకు పట్టించాలి. 20 నిమిషాల తర్వాత షాంపూతో కడిగేసుకుంటే సరిపోతుంది.

### అందమైన పెదాలకు

ముల్తానీమట్టిని పెదాలకు పూతలా వేసుకోవడం వల్ల వాటికి కొత్త అందం వస్తుంది. ముల్తానీ మట్టి రక్తప్రసరణ సరిగా జరిగేందుకు తోడ్పడుతుంది. దీంతో పెదాలు ఎర్రగా, ఆకర్షణీయంగా కనిపిస్తాయి. వస్త్రాలపై మరకలు తొలగించడంలోనూ ముల్తానీ మట్టి ఉపయోపడుతుంది. కొన్ని రకాల సబ్బుల్లో దీన్ని ఒక పదార్థంగా ఉపయోగిస్తున్నారు.

## చెమటకు చెదరకుండా...

**వేసవిలో మేకప్ అంటే కాస్త అసౌకర్యంగానే అనిపిస్తుంది. కానీ ఈ కాలంలో వేడుకలు చాలానే ఉంటాయి. అందుకే సహజ అందానికి మేకప్ తోడవ్వడం తప్పనిసరే. అయితే చెమట, ఉక్కబోత వంటివాటివల్ల వేసుకున్న మేకప్ తొందరగా చెదిరిపోకూడదంటే... కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.**



క్లెన్సర్: మేకప్ వేసుకోవడానికి ముందు నాణ్యమైన క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. క్లెన్సర్ అందుబాటులో లేనప్పుడు పచ్చిపాలల్లో కాస్త సెనగపిండి కలిపి ముఖానికి రాసుకుని శుభ్రం చేసుకోవచ్చు.

జిడ్డు లేకుండా: కొందరి చర్మం బాగా జిడ్డుగారుతుంది. అలాంటివారు ముందు ఆయిల్ ఫ్రీ ప్రైమర్‌ని రాసుకోవాలి. దీనిలో ఫేస్ ప్రైమర్, ఐ ప్రైమర్ అని విడివిడిగా ఉంటాయి. దేనికి దాన్నే వాడుకోవాలి. ఎస్‌పీఎఫ్ లేని ఫౌండేషన్‌ను ఈ కాలంలో వాడుకోవడం మేలు. లేదంటే వేసవి ఉక్కబోతకు ముఖం అంతా తెల్లగా ప్యాచ్‌లుగా కనిపిస్తుంది.

ఈ కాలంలో మేకప్ ఎంత తక్కువ ఉంటే అంత మంచిదనే ప్రాథమిక నియమాన్ని తప్పకుండా పాటించాలి.కళ్లకు: దీనికి ప్రైమర్ వేశాక కాస్త జిడ్డుగా అనిపిస్తుంటే మ్యాటీ పౌడర్ అద్దాలి. ఇలా చేయడం వల్ల మేకప్ చాలా తాజాగా కనిపిస్తుంది. వాటర్‌ప్రూఫ్ ఐలైనర్, షాడో, మస్కారా, అండర్ ఐ కన్సీలర్‌లు వాడటం వల్ల ఐ మేకప్ ఎండకు కరగకుండా ఉంటుంది.

పెదాలు: ఈ కాలంలో పెదాలకు లిప్‌స్టిక్ వేసుకోకపోవడమే మంచిది. ఒకవేళ తప్పదనుకుంటే ముందుగా పెదాలకు స్క్రబ్ చేసుకోవాలి. తరువాత లిప్‌బామ్ రాసుకోవాలి. అదయ్యాక పెన్సిల్‌తో లిప్‌లైన్ గీసుకుని లిప్‌గ్లాస్ వాడటం మేలు. తప్పదనుకుంటే గులాబీ, పీచ్, కోరల్ రంగులు ఎంచుకోవచ్చు. సన్‌స్క్రీన్‌లోషన్: మేకప్ వేసుకునే ముందు... అంటే కనీసం గంట ముందు సన్‌స్క్రీన్‌లోషన్ వాడాలి. సన్‌స్క్రీన్ వాడాలనకునేవారు ఫౌండేషన్ క్రీమ్‌తో కలిపి రాసుకోవాలి. జిడ్డు చర్మం కలవారు మేకప్ వేసుకునేందుకు కొన్ని నిమిషాల ముందు... కాస్త సన్‌స్క్రీన్ పట్టించుకుంటే చాలు.



## వ్యాయామం తరువాత... చేయాలిలా!

**కొందరు వ్యాయామం పూర్తవడం ఆలస్యం... హడావుడిగా ఇతర పనుల్లో నిమగ్నమవుతారు. అలా చేయడం సరికాదంటారు ఫిట్‌నెస్ నిపుణులు.**



వ్యాయామం చేసే సమయంలో శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. చెమట రూపంలో ఎక్కువ మొత్తంలో నీరు బయటకు వెళ్తుంది. శరీరం మళ్లీ మామూలు స్థితికి రావాలంటే... వ్యాయామం తరువాత దాహం తీరేలా నీళ్లు తాగాలి. అప్పుడే డీహైడ్రేషన్ సమస్య ఎదురుకాదు.

తీవ్రంగా కసరత్తు చేయడం వల్ల గుండె కొట్టుకునే వేగం, జీవక్రియల రేటు పెరుగుతాయి. శరీరంపై ఒత్తిడి సైతం అధికమవుతుంది. వీటన్నింటినీ అదుపులో ఉంచాలంటే... వ్యాయామం తరువాత కొన్ని నిమిషాలు విశ్రాంతి తీసుకోవాలి. కాసేపటి తరువాత చురుగ్గా మారిపోతారు.

వ్యాయామం చేసిన వెంటనే స్నానం చేయడం మంచిది. స్వేద రంధ్రాలు మామూలు స్థితికి చేరుకుంటాయి. రోజంతా తాజాగా, ఉత్సాహంగా ఉంటారు. చెమట పట్టిన దుస్తులు ఎక్కువ సేపు ధరించడం వల్ల చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని మరవకండి.

ఓ గంట, గంటన్నరసేపు వ్యాయామాలు చేశాక... ఇంటికి వచ్చేయడం కాదు. శరీరాన్ని పూర్తిగా స్ట్రెచ్ చేయాలి. ఒక్కో శరీర భాగాన్ని ముప్పై సెకన్ల పాటు స్ట్రెచ్ చేయడం వల్ల కండరాలు సాధారణ స్థితికి చేరుకుంటాయి.

అలసిన శరీరానికి శక్తి కావాలంటే... ఏదో ఒకటి తప్పకుండా తినాలి. దీన్ని పోస్ట్ వర్కవుట్ మీల్ అంటారు. గుడ్డు తెల్లసొన, రెండు ఇడ్లీ... ఇలా ఏవో ఒకటి తీసుకోవడం అవసరం. ముఖంపై చెమట ప్రభావం పడకుండా ఉండాలంటే... చర్మానికి కొద్దిగా గులాబీనీరు రాసుకోవాలి. అవసరం అనుకుంటే... తలస్నానం చేయడం మంచిది.

## చేద్దాం సహజ సీరమ్

**జుట్టు ఆరోగ్యంగా, చిక్కుల్లేకుండా ఉండాలంటే... నిపుణులు సీరమ్ సూచిస్తారు. కానీ అలాంటి సీరమ్‌ను ఇంట్లో సహజ పదార్థాలతో తయారు చేసుకోవచ్చు. ఎలాగంటే...**





కాఫీ తేనెతో: నాలుగు పెద్ద చెంచాల కాఫీపొడిని ఓ గిన్నెలోకి తీసుకోవాలి. అందులో రెండు పెద్ద చెంచాల తేనె, నాలుగు పెద్ద చెంచాల వేడినీరు పోసి బాగా కలపాలి. జుట్టును తడిచేసుకుని ఈ మిశ్రమాన్ని పట్టించాలి. ఇరవై నిమిషాల తరువాత షాంపూతో కడిగేయాలి. కాఫీ జుట్టును ద ృఢంగా మారుస్తుంది. రంగు కూడా ఇస్తుంది. తేనె మెరిసేలా చేసి, జుట్టును తేమగా ఉంచుతుంది.

కలబంద, కొబ్బరినూనెతో: అరకప్పు కొబ్బరినూనెలో గుప్పెడు గోరింటాకు వేసి పొయ్యిమీద పెట్టాలి. నూనె మరిగి, రంగు మారాక తీసేయాలి. తరువాత వడకట్టి, చల్లారనివ్వాలి. అందులో నాలుగు పెద్ద చెంచాల కలబంద గుజ్జు, మూడు పెద్ద చెంచాల జోజోబా నూనె, నాలుగైదు చుక్కల చొప్పున విటమిన్ ఈ నూనె, లావెండర్ నూనె కలపాలి. సీరమ్ సిద్ధమైనట్లే. దీన్ని సీసాలోకి తీసుకుని భద్రపరచుకోవాలి. తలస్నానం చేశాక దీన్ని చాలా కొద్దిగా రాసుకుంటే చాలు.

సోయానూనెతో: రెండు పెద్ద చెంచాల చొప్పున సోయా నూనె, కొబ్బరినూనె, ఆలివ్‌నూనె, జోజోబానూనె తీసుకోవాలి. అన్నింటినీ కలిపి సీసాలోకి తీసుకోవాలి. గోరువెచ్చగా చేసుకుని తలకు రాసి, మర్దన చేయాలి. ఇరవైనిమిషాలయ్యాక కడిగేయాలి. జుట్టు పట్టులా మెరుస్తుంది.

